## సత్యమైన స్నేహి అయ్యి బరువులన్నింటినీ బాబాకి ఇచ్చేసి ఆనందాన్ని అనుభవం చేసుకోండి, శ్రమముక్తులు అవ్వండి .... 18-1-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న నిశ్చింతాచక్రవర్తుల సంఘటనను చూస్తున్నారు. ఇంత పెద్ద చక్రవర్తుల సభ మొత్తం కల్పంలో ఈ సంగమ యుగంలోనే ఉంటుంది. స్వర్గంలో కూడా ఇంత పెద్ద చక్రవర్తుల సభ ఉండదు. ఇప్పుడు బాప్‌దాదా చక్రవర్తుల యొక్క సభను చూసి సంతోషిస్తున్నారు. దూరంగా ఉన్నవారు కూడా మనస్సుకి సమీపంగా కనిపిస్తున్నారు. మీరందరు నయనాలలో ఇమిడి ఉన్నారు మరియు దూరంగా ఉన్నవారు మనస్సులో ఇమిడి ఉన్నారు. ఇది ఎంత సుందరమైన సభ! ఈ విశేష రోజున అందరి ముఖాలలో అవ్యక్తస్థితి యొక్క స్మృతి యొక్క మెరుపు కనిపిస్తుంది. అందరి మనస్సులో బ్రహ్మాబాబా యొక్క స్మృతి ఇమిడి ఉంది. ఆదిదేవ్ బ్రహ్మాబాబా మరియు శివబాబా ఇద్దరూ పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు.

ఈరోజైతే ఉదయం రెండు గంటల నుండి మొదలుకుని బాప్‌దాదా మెడలో రకరకాలైన మాలలు చేసారు. ఈ పూలమాలలు అయితే సాధారణమే, వజ్రాల మాలలు వేయటం కూడా గొప్పవిషయమేమీ కాదు కానీ స్నేహం యొక్క అమూల్య ముత్యాలమాల చాలా శ్రేష్ఠమైనది. ప్రతి ఒక బిడ్డ యొక్క మనస్సులో ఈరోజు విశేషంగా స్నేహం నిండి ఉంది. బాప్‌దాదా దగ్గర నాలుగు రకాలైన భిన్న భిన్న మాలలు ప్రత్యక్షం అయ్యాయి. మొదటి నెంబర్ - శ్రేష్టపిల్లల యొక్క మాల అంటే బాబా సమానంగా అయ్యే శ్రేష్టపురుషార్థి పిల్లలు మాల రూపంలో బాబా మెడలో ఉన్నారు. మొదటి మాల అన్నింటికంటే చిన్నది. రెండవమాల-మనస్సు యొక్క స్నేహంతో సమీపంగా, సమానంగా అయ్యే పురుషార్థం చేసే పిల్లల యొక్క మాల. మూడవమాల - ఇది పెద్దదే, వీరు స్నేహిగా కూడా ఉంటారు, బాబా సేవలో సహయోగిగా కూడా ఉంటారు కానీ అప్పుడప్పుడు తీవ్రపురుషార్థిగా ఉంటారు మరియు అప్పుడప్పుడు ఎక్కువగా తుఫానులను ఎదుర్కొనేవారిగా ఉంటారు. కానీ సంపన్నంగా అవ్వాలనే కోరిక కలిగి ఉంటారు. నాల్గవమాల - నిందించేవారి మాల. ఇలా రకరకాలైన పిల్లల మాలలు అవ్యక్తఫరిస్తా ముఖం రూపంలో ఉన్నాయి. బాప్‌దాదా కూడా ఇలా రకరకాలైన మాలలను చూసి సంతోషిస్తున్నారు మరియు వెనువెంట స్నేహం మరియు శక్తిని ఇస్తున్నారు. ఇప్పుడు మీకు మీరు నేనెవరు? అనేది ఆలోచించుకోండి కానీ నలువైపుల ఉన్న పిల్లలందరిలో వర్తమాన సమయంలో ఇప్పుడు ఏదో చేయాల్సిందే అనే విశేషసంకల్పం ఉంది. ఈ ఉత్సాహ, ఉల్లాసాలు ఎక్కువమందిలో సంకల్ప రూపంలో ఉన్నాయి. స్వరూపంలోకి తీసుకురావటంలో నెంబర్‌వారీగా ఉన్నారు కానీ సంకల్పమైతే అందరికీ ఉంది.

బాప్‌దాదా పిల్లలందరికీ ఈ స్నేహ, స్మృతి మరియు సమర్థరోజు యొక్క విశేష మనస్పూర్వక ఆశీర్వాదాలు మరియు మనస్పూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. 1. ఈరోజు విశేషంగా స్నేహం యొక్క రోజు కనుక ఎక్కువమంది స్నేహంలో లీనమై ఉన్నారు. ఇదేవిధంగా సదా పురుషార్థంలో మరియు స్నేహంలో లీనమై ఉండండి, లవలీనంగా ఉండండి, సహజ సాధనం -స్నేహం, హృదయపూర్వక స్నేహం, బాబా పరిచయం యొక్క స్మృతి సహిత స్నేహం, బాబా ఇచ్చే ప్రాప్తుల యొక్క స్నేహ సంపన్న స్నేహం. స్నేహం చాలా సహజ సాధనం ఎందుకంటే స్నేహి ఆత్మ శ్రమ నుండి రక్షించబడుతుంది. స్నేహంలో లీనమైన కారణంగా, స్నేహంలో మునిగిపోయిన కారణంగా

Created by Universal Document Converter

ఏ రకమైన శ్రమ అయినా కానీ మనోరంజనంగా అనుభవం అవుతుంది. స్నేహి ఆత్మయే దేహం యొక్క అభిమానము, దేహసంబంధీకుల ధ్యాస, దేహప్రపంచం యొక్క ధ్యాసకు అతీతంగా స్వతహాగా స్నేహంలో లీనమై ఉంటుంది. హృదయపూర్వకమైన స్నేహం బాబా యొక్క సమీపతను, తోడును, సమానతను అనుభవం చేయిస్తుంది. స్నేహి ఆత్మ సదా స్వయాన్ని బాబా యొక్క ఆశీర్వాదాలకు పాత్రునిగా భావిస్తుంది. స్నేహం అసంభవాన్ని కూడా సహజ సంభవం చేస్తుంది. సదా తమ మస్తకంపై, తలపై బాబా సహయోగం యొక్క, స్నేహం యొక్క చేయి ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. నిశ్చయబుద్ధితో నిశ్చింతగా ఉంటారు. ఆది స్థాపనలో ఉన్న పిల్లలకు ఆది సమయం యొక్క అనుభవం ఉంది, ఇప్పుడు కూడా ఆదిలో సేవకు నిమిత్తమైన పిల్లలకు అనుభవం ఉంది, ఆదిలో పిల్లలందరికీ బాబా లభించారు అనే స్మృతితో ఎంతగా స్నేహం యొక్క నషా ఉండేది! జ్ఞానం తర్వాత అర్థం అవుతుంది కానీ మొదట స్నేహంలో లీనమైపోయే నషా ఉంటుంది. బాబా స్నేహసాగరుడు కనుక ఎక్కువమంది పిల్లలు ఆది నుండి స్నేహసాగరంలో లీనమై ఉన్నారు. పురుషార్థంలో కూడా చాలా మంచి వేగంతో నడిచారు కానీ కొంతమంది పిల్లలు స్నేహసాగరంలో మునిగిపోతున్నారు మరియు కొంతమంది కేవలం మునకలు వేసి బయటికి వచ్చేస్తున్నారు. అందువలనే లీనమైపోయిన పిల్లలకు శ్రమ తక్కువ అనిపిస్తుంది, కేవలం మునకలు వేసేవారికి అలా ఉండదు. అప్పుడప్పుడు శ్రమ, అప్పుడప్పుడు ప్రేమ రెండింటిలో ఉంటారు. కానీ ఎవరైతే స్నేహంలో లవలీనం అయ్యి ఉంటారో వారు సదా స్వయాన్ని బాబా యొక్క ఛత్రఛాయలో ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. హృదయపూర్వక స్నేహి పిల్లలు శ్రమని కూడా ప్రేమలోకి పరివర్తన చేసుకుంటారు. వారి ముందు పర్వతంలాంటి సమస్య కూడా పర్వతంగా అనిపించదు, దూది వలె అనుభవం అవుతుంది. రాయి కూడా నీరు వలె అనుభవం అవుతుంది. ఈరోజు విశేషంగా స్నేహం యొక్క వాయుమండలంలో ఉన్నారు కదా శ్రమ అనిపించిందా లేక మనోరంజనంగా అనిపించిందా!

ఈరోజైతే అందరికీ స్నేహం అనుభవం అయ్యింది కదా! స్నేహంలో లీనమై ఉన్నారా? అందరూ లీనమై ఉన్నారు! ఈరోజు శ్రమ అనుభవం అయ్యిందా? ఏ విషయంలోనైనా శ్రమ అనిపించిందా? ఏమిటి, ఎందుకు, ఎలా అనే సంకల్పాలు వచ్చాయా? స్నేహం అన్నింటినీ మరిపింపచేస్తుంది. కనుక 2. బాప్‌దాదా కూడా చెప్తున్నారు, అందరూ బాప్‌దాదా యొక్క స్నేహాన్ని మాత్రం మర్చిపోకండి. స్నేహ సాగరుడు లభించారు, ఆ సాగరంలో బాగా ఈదండి. ఎప్పుడైనా ఏదైనా శ్రమ అనుభవం అయితే, ఎందుకంటే మధ్యమధ్యలో మాయ పరీక్ష తీసుకుంటుంది కానీ ఆ సమయంలో స్నేహం యొక్క అనుభవాన్ని జ్ఞాపకం చేసుకోండి. అప్పుడు శ్రమ అనేది ప్రేమలోకి మారిపోతుంది. అనుభవం చేసుకుని చూడండి. కానీ ఏమి పొరపాటు జరుగుతుందంటే ఆ సమయంలో ఎందుకు, ఏమిటి ..... అనేవాటిలోకి వెళ్ళిపోతున్నారు. ఏదైతే వచ్చిందో అది వెళ్ళిపోతుంది కూడా, కానీ ఎలా వెళ్తుంది? స్నేహాన్ని జ్ఞాపకం చేసుకోవటం ద్వారా శ్రమ వెళ్ళిపోతుంది ఎందుకంటే అందరికీ రకరకాల సమయాలలో బాప్ - దాదా ఇద్దరి స్నేహం యొక్క అనుభవం ఉంటుంది. అనుభవం ఉంది కదా! ఎప్పుడో అప్పుడు చేసుకున్నారు కదా, సదా కాకపోయినా కానీ ఎప్పుడో అప్పుడు అయ్యింది కదా! కనుక ఆ సమయాన్ని గుర్తు చేస్కోండి - బాబా యొక్క స్నేహం ఎలా ఉంటుంది? బాబాపై స్నేహంతో ఏమేమి అనుభవం

Created by Universal Document Converter

చేసుకున్నారో గుర్తు చేస్కోండి. ఇలా స్నేహం యొక్క స్మృతి ద్వారా శ్రమ మారిపోతుంది ఎందుకంటే బాప్‌దాదాకి ఏ పిల్లల శ్రమ యొక్క స్థితి మంచిగా అనిపించటంలేదు. నా పిల్లలకు శ్రమ ఏమిటి అనుకుంటారు. శ్రమ నుండి ముక్తులుగా ఎప్పుడు అవుతారు? ఈ సంగమయుగంలోనే శ్రమముక్తులుగా అయ్యి ఆనందంలో ఉండగలరు. ఆనందం లేదు అంటే బుద్ధిలో ఏదోక బరువు ఉన్నట్లే. కనుకనే మీ బరువంతా నాకు ఇచ్చేయండి అని బాబా చెప్పారు. నేను అనేది మర్చిపోయి నిమిత్తంగా అయిపోండి, బాధ్యత బాబాకి ఇచ్చేయండి మరియు స్వయం సత్యమైన మనస్సు కలిగిన పిల్లలుగా అయ్యి తినండి, ఆడుకోండి మరియు మజాగా ఉండండి ఎందుకంటే ఈ సంగమయుగం అన్ని యుగాల కంటే ఆనందకర యుగం. ఈ ఆనందకరయుగంలో కూడా ఆనందంగా ఉండకపోతే ఇక ఎప్పుడు ఉంటారు? పిల్లలు బరువు ఎత్తుకుని చాలా శ్రమ చేయటం బాప్‌దాదా చూస్తున్నారు. బాబాకి ఇవ్వటంలేదు, స్వయమే మోస్తున్నారు కనుక బాబాకి దయ, జాలి అనిపిస్తుంది. ఆనందంగా ఉండే సమయంలో శ్రమ చేయటమేమిటి! అని. స్నేహంలో లీనమైపోండి, స్నేహ సమయాన్ని జ్ఞాపకం చేసుకోండి. ప్రతి ఒక్కరికీ ఏదోక సమయంలో విశేషంగా స్నేహం యొక్క అనుభూతి తప్పకుండా అవుతుంది, అయ్యింది కూడా! బాబాకి తెలుసు, అనుభవం అయితే అయ్యింది కానీ దానిని జ్ఞాపకం చేసుకోవటంలేదు. శ్రమనే చేస్తూ ఉంటున్నారు, అలజడి అవుతూ ఉన్నారు. ఈరోజు కూడా అమృతవేళ నుండి ఇప్పటివరకు మనస్సులో బాప్‌దాదా ఇద్దరి యొక్క స్నేహాన్ని, శక్తిని అనుభవం చేసుకున్నారు కనుక ఈరోజుని జ్ఞాపకం చేసుకున్నా కూడా ఈ స్నేహం ముందు శ్రమ సమాప్తి అయిపోతుంది.

ఇప్పుడు బాప్‌దాదా ఈ సంవత్సరంలో ప్రతి బిడ్డను స్నేహయుక్తంగా, శ్రమముక్తులుగా చూడాలనుకుంటున్నారు. శ్రమ యొక్క నామరూపాలు మనస్సులో ఉండకూడదు, జీవితంలో కూడా ఉండకూడదు. ఇలా కాగలరా? అవ్వగలరా? ఎవరైతే చేసే వదలాలి అని ధైర్యంతో ఉన్నారో వారు చేతులెత్తండి! ఈరోజు విశేషంగా ఆవిధమైన ప్రతి బిడ్డకు బాబా ఇచ్చే విశేష వరదానం ఏమిటంటే శ్రమ నుండి ముక్తులు అవ్వండి. స్వీకరించారా? స్వీకరించారా? మరలా ఏదైనా జరిగితే ఏం చేస్తారు! ఎందుకు, ఏమిటి అని అనరు కదా? ప్రేమ యొక్క సమయాన్ని జ్ఞాపకం చేసుకోవాలి. అనుభవాన్ని జ్ఞాపకం చేసుకోవాలి మరియు అనుభవంలో లీనమైపోవాలి. మీ అందరి ప్రతిజ్ఞ ఉంది. బాబా పిల్లలను ప్రశిస్తున్నారు,ఈరోజు మీ అందరి ప్రతిజ్ఞ ఏమిటంటే, మేము బాబా ద్వారా 21 జన్మల కొరకు జీవన్ముక్తిస్థితి యొక్క పదవిని పొందుతాము, పొందాము అని మరి జీవన్ముక్తిలో శ్రమ ఉంటుందా? 21 జన్మలలో ఒక జన్మ సంగమయుగం యొక్క జన్మ. మీ ప్రతిజ్ఞ 21 జన్మలకు, 20 జన్మలకు కాదు. కనుక ఇప్పటి నుండి శ్రమ నుండి ముక్తులుగా అంటే జీవన్ముక్తులుగా, నిశ్చింతా చక్రవర్తులుగా ఉండాలి. ఇప్పటి సంస్కారమే ఆత్మలో 21 జన్మలకు నిండుతుంది. కనుక 21 జన్మలకు వారసత్వం తీసుకున్నారు కదా! లేదా ఇప్పుడు తీసుకోవాలా? కనుక 3. దయచేసి ధ్యాస పెట్టుకోండి, శ్రమ నుండి ముక్తులు అవ్వాలి, సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం చేయాలి. కేవలం సంతుష్టంగా ఉండటమే కాదు, సంతుష్టం చేయాలి కూడా అప్పుడే శ్రమ నుండి ముక్తులు అవుతారు. లేకపోతే రోజూ ఏవోక బరువు యొక్క విషయాలు, శ్రమ యొక్క విషయాలు మరియు ఎందుకు, ఏమిటి అనే భాషలోకి వచ్చేస్తారు. ఇప్పుడు సమయం యొక్క సమీపతను చూస్తున్నారు. సమయం ఎలా అయితే సమీపంగా వస్తుందో అలాగే మీ

Created by Universal Document Converter

అందరికీ కూడా బాబా యొక్క తోడు మరియు సమీపత యొక్క అనుభవం పెరగాలి కదా! బాబాతో మీ యొక్క సమీపస్థితియే సమయం యొక్క సమాప్తిని సమీపంగా తీసుకువస్తుంది. పిల్లలైన మీ అందరికీ ఆత్మల దు:ఖం, అశాంతి యొక్క ధ్వని చెవులకు వినిపించటం లేదా! మీరే పూర్వీకులు మరియు పూజ్యులు కూడా! ఓ పూర్వీకులూ! ఓ పూజ్యులూ! విశ్వ కళ్యాణ కార్యాన్ని ఎప్పుడు సంపన్నం చేస్తారు?

బాప్‌దాదా సమాచారాలలో చూసారు, ప్రతి వర్గం వారు తమ, తమ మీటింగ్‌లు చేస్తున్నారు, విశ్వకళ్యాణం యొక్క వేగం ఎలా తీవ్రం చేయాలి? అని ప్లాన్ తయారుచేస్తున్నారు. ప్లాన్ చాలా బాగా తయారుచేస్తున్నారు కానీ సమాప్తి ఎప్పుడు అవుతుంది? అని బాప్‌దాదా అడుగుతున్నారు. దీని జవాబు దాదీలు చెప్తారా? ఆఖరుకి ఎంత వరకు? పాండవులు చెప్తారా? ఎంత వరకు? ప్రతి వర్గం వారు తయారుచేసే ప్లాన్‌లో బాబా ప్రత్యక్షం అవ్వాలి అనే లక్ష్యం పెట్టుకుంటున్నారు. కానీ ప్రత్యక్షత జరిగేది ధృఢప్రతిజ్ఞ ద్వారా ప్రతిజ్ఞలో ధృఢత ఉండాలి. అప్పుడప్పుడు ఏదోక కారణంతో లేదా విషయాలతో ధృఢత తక్కువ అయిపోతుంది. ప్రతిజ్ఞ చాలా బాగా చేస్తున్నారు, అమృతవేళ మీరు వినిపిస్తున్నారు కదా, బాబా వింటూ ఉంటారు. అందరి మనస్సుల ధ్వని వినగలిగే సాధనం మీ విజ్ఞానం ఇవ్వలేదు. బాప్‌దాదా అయితే వింటూ ఉంటారు, ప్రతిజ్ఞల మాలలు, సంకల్పం చేసే విషయాలు ఎంత మంచిగా ఉంటాయంటే మనస్సుని సంతోషపరిచేలా ఉంటాయి కనుక బాప్‌దాదా కూడా ఓహో పిల్లలూ! ఓహో!! అంటున్నారు. ఏమేమి చేస్తున్నారో చెప్పమంటారా! మురళీ వరకు కూడా 75% మంచిగా ఉంటున్నారు కానీ కర్మయోగంలోకి వచ్చినప్పుడు తేడా వచ్చేస్తుంది. కొన్ని స్వభావాలు, కొన్ని సంస్కారాలు ఎదుర్కోవలసి వచ్చినప్పుడు ప్రతిజ్ఞ ధృఢంగా ఉండడానికి బదులు సాధారణం అయిపోతుంది. ధృఢత యొక్క శాతం తక్కువ అయిపోతుంది.

బాప్‌దాదా పిల్లల ఒక ఆట చూసి నవ్వుతున్నారు. ఏ ఆట ఆడుతున్నారో చెప్పమంటారా? చెప్పిన తర్వాత ఆ ఆటను సమాప్తి చేయాలి. చేస్తారా, చేస్తారా? ఈరోజు స్నేహం యొక్క శక్తి ఉంది కదా! చేస్తారా? చేతులెత్తండి! కేవలం చేతులెత్తటం కాదు, మనస్సుతో ఎత్తాలి మరియు చేయవలసి ఉంటుంది. మరలా బాప్‌దాదాకి కొంచెం ... కొంచెం ... అని ఇలా చెప్తారా? పాండవులు చెప్పండి, చెప్పమంటారా? మొదటి వరసలో కూర్చున్నవారు చెప్పండి. చెప్పమంటారా? చెప్పండి, చేయాల్సివస్తుంది. చెప్పమంటారా? సరే అయితే మొదటి వరసలోని వారు చేతులెత్తండి! రెండవ వరసలోని వారు చేతులెత్తండి! మధువనం వారు కూడా చేతులెత్తండి! మనస్సు యొక్క చేయి కదా! మంచిది, బాప్‌దాదాకి అయితే ఆటని చూడటంలో దయ వస్తుంది కానీ మజా రావటంలేదు. ఎందుకంటే బాప్‌దాదా చూస్తున్నారు, పిల్లల తమ విషయాన్ని ఇతరులపై పెట్టటంలో చాలా తెలివైనవారు ఏమి ఆట ఆడుతున్నారు? విషయాలను తయారుచేస్తున్నారు. ఎవరు చూస్తున్నారు అని అనుకుంటున్నారు. ఇది నాకు మరియు నా మనస్సుకే తెలుసు అనుకుంటున్నారు. బాబా అయితే పరంధామంలో, సూక్ష్మవతనంలో ఉన్నారు అనుకుంటున్నారు. ఒకవేళ ఎవరికైనా, ఇది చేయకూడదు అని చెప్తే ఏమి ఆట ఆడుతున్నారో తెలుసా? అవును, అలా జరిగింది కానీ .... ఇలా కానీ అనేది తప్పక చెప్తారు. కానీ అని ఏమి చెప్తారు? వారు ఇలా ఉన్నారు కదా, ఇలా చేసారు కదా, ఇలా జరిగింది అందుకే ఇది జరిగింది, నేనైతే చేయలేదు, అప్పుడు ఇలా జరిగింది

Created by Universal Document Converter

అని అంటారు. వీరు చేసారు కనుక నేను చేసాను లేకపోతే నేను చేయకపోదును అంటే ఇది ఏమయ్యింది? మీకు అనుభూతిశక్తి, పరివర్తనా శక్తి తక్కువ. ఒకవేళ వారు అలా చేసారు కనుక మీరు కూడా చేసారు, చాలా మంచిది. అంటే మొదటి నెంబర్ వారు అయ్యారు, మీరు రెండవ నెంబర్ అయ్యారు సరేనా. అంటే మీరు మొదటి నెంబర్‌కాదు, రెండవనెంబర్ అని బాప్‌దాదా కూడా అంగీకరిస్తున్నారు. మొదటి నెంబర్ వారు పరివర్తన చేసుకుంటే నేను సర్గిగా ఉంటాను అని మీరు ఆ సమయంలో అనుకుంటున్నారు కదా? బాప్‌దాదా మొదటి నెంబర్‌వారికి చెప్తున్నారు – పొరపాటు మీది కనుక మీరు పరివర్తన అవ్వాలి అని. దీని ఆధారంగా మొదటి నెంబరువారు పరివర్తన చేసుకున్నారనుకోండి అప్పుడు మొదటి నెంబరు ఎవరికి లభిస్తుంది? మీకు అయితే మొదటి నెంబరు లభించదు కదా! మీరు మొదటి నెంబరుని వారికి ఇచ్చారు అంటే మీ నెంబరు ఏది? రెండవ నెంబరు అయ్యింది కదా? మీది రెండవ నెంబరు అని అంటే మీకు అంగీకారమేనా? అంగీకరిస్తారా? అలా కాదు, ఇలా, అలా, ఇది ఎలా .... ఇలాంటి భాషతో చాలా ఆట ఆడతారు. ఇప్పుడు ఇలా, అలా, ఎలా అనే ఈ ఆటని సమాప్తి చేసి నేను పరివర్తన అవ్వాలి, నేను పరివర్తన అయ్యి ఇతరులను పరివర్తన చేస్తాను అనుకోవాలి. ఒకవేళ ఇతరులను పరివర్తన చేయలేక పోయినా కానీ శుభభావన, శుభకామన అయితే పెట్టుకోగలరు కదా! అద్దైతే మీ వస్తువే కదా! నేను అర్జునిగా అవ్వాలి అనుకోవాలి. మొదటి విశ్వ రాజ్యాధికారులైన లక్ష్మీనారాయణులకు సమీపంగా మీరు రావాలా లేదా రెండవనెంబర్ వారు వస్తారా? 4. బాప్‌దాదాకి ఈ సంవత్సరం యొక్క ఆశ ఏమిటంటే బ్రాహ్మణాత్మలందరు, బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులుగా మరియు ఇక్కడ కూడా బ్యాడ్జి పెట్టుకుంటున్నారు కదా, అందరు పెట్టుకుంటు న్నారు కదా! ఇక్కడికి వచ్చినప్పుడు కూడా మీకు బ్యాడ్జి ఇస్తారు కదా, కాగితం యొక్క (కార్డు) బ్యాడ్జి అయినా, బంగారు బ్యాడ్జి అయినా, వెండి బ్యాడ్జి అయినా కానీ బ్యాడ్జి పెట్టుకుంటున్నారు కదా! ఇక్కడ ఎలా అయితే బ్యాడ్జి పెట్టుకుంటున్నారో అలాగే మనస్సులో నేను పరివర్తన అవ్వాలి అనే బ్యాడ్జి పెట్టుకోండి. నేను నిమిత్తంగా అవ్వాలి, పరివర్తనా కార్యంలో బ్రహ్మాబాబా సమానంగా మొదట నేను ఉండాలి. ఇతర విషయాలలో వెనుక ఉండండి అంటే వ్యర్ధ విషయాలలో వెనుక ఉండండి కానీ పరివర్తనలో మొదట నేను అనుకోండి. సరేనా? అంగీకారామేనా? రేపు అమృతవేళ నుండి బాప్‌దాదా చూస్తారు, బాప్‌దాదాకి ఆలశ్యం అవ్వదు, స్విచ్ ఆన్ చేయగానే విశ్వమంతా కనిపిస్తుంది. రేపు అమృతవేళ అందరు బాబాని కలుసుకుంటారు కదా, కలయిక జరుపుకుంటూ ఈ బ్యాడ్జి పెట్టుకోవాలి. ప్రత్యక్షంలో ఎవరు ఈ బ్యాడ్జి పెట్టుకుంటారో చూస్తాను. కేవలం షోగా పెట్టుకోవటం కాదు, పరివర్తన అవ్వవలసిందే. ధృఢత ఉంది కదా! ధృడమైనవారే కదా! అందరు చేతులు ఎత్తుతున్నారు కదా! చేస్తారో, లేదో అని బాప్‌దాదాకి అనిపిస్తుంది కానీ ఇక్కడ చేయి ఎత్తారు అంటే ఆ ఒక్క సెకను అయినా మంచి సంకల్పం చేసారు కదా కానీ చేసే వదిలిపెట్టాలి. నేను మారాలి, మారి మార్చాలి అనుకోవాలి. ఇది మారాలి, ఈ విషయం మారాలి, ఈ వ్యక్తి మారాలి, ఈ పరిస్థితి మారాలి అని అనుకోకూడదు. నేను మారాలి అనుకోవాలి. విషయాలైతే వస్తాయి ఎందుకంటే మీరు ఉన్నతంగా వెళ్తున్నారు, ఉన్నత స్థానంలో సమస్యలు కూడా ఉన్నతంగానే వస్తాయి కదా! కానీ ఎలా అయితే ఈరోజు నెంబర్‌వారీగా శక్తిననుసరించి స్నేహం యొక్క స్మృతి యొక్క వాయుమండలం ఉందో అలాగే మీ మనస్సులో సదా స్నేహంలో లవలీనమై ఉండే వాయు

Created by Universal Document Converter

మండలాన్ని సదా ప్రత్యక్షం చేయండి. బాప్‌దాదా దగ్గరికి చాలా మంచి మంచి సమాచారాలు వస్తున్నాయి. సంకల్పం వరకు చాలా మంచిగా ఉన్నారు. స్వరూపంలోకి రావటంలో శక్తిననుసరించి అయిపోతున్నారు. ఇప్పుడు రెండు నిమిషాలు అందరూ పరమాత్మ స్నేహం, సంగమయుగీ ఆత్మిక మజా యొక్క స్థితిలో స్థితులవ్వండి.

మంచిది, ఇదే అనుభవాన్ని మాటిమాటికి ప్రతి రోజు సమయాను సారం అనుభవం చేసుకుంటూ ఉండాలి. స్నేహాన్ని వదలకూడదు. స్నేహంలో లీనమైపోవటం నేర్చుకోండి. మంచిది.

**నలువైపుల యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా, రాజయుక్తంగా, స్వయం రహస్యాన్ని తెలుసుకుని సదా రాజీ చేసేవారికి, మరియు రాజీగా ఉండేవారికి, కేవలం స్వయం రాజీగా ఉండటమే కాదు, రాజీ చేయాలి కూడా, ఇలా స్నేహసాగరంలో లవలీనం అయి ఉండే పిల్లలకు, సదా బాబా సమానంగా అయ్యే తీవ్రపురుషార్థం చేసే పిల్లలకు, సదా అసంభవాన్ని కూడా సహజంగా సంభవం చేసే శ్రేష్ఠాత్మలకు, సదా బాబా వెంట ఉండేవారికి మరియు బాబా సేవలో సహయోగిగా ఉండేవారికి ఈ విధంగా చాలా, చాలా అదృష్టమైన మరియు ప్రియమైన పిల్లలకు ఈ అవ్యక్త దినోత్సవం యొక్క అవ్యక్త ఫరిస్తా స్వరూపం యొక్క ప్రియస్మృతులు మరియు హృదయపూర్వక ఆశీర్వాదాలు. మంచిది.**

ప్రశ్నలు

1. బాబా స్నేహం యొక్క గొప్పతనం ఏమిటి? స్నేహంలో లీనమైన ఆత్మల గుర్తులు ఏవి?
2. శ్రమ ప్రేమలోకి ఎప్పుడు మారిపోతుంది?
3. శ్రమ నుండి ఎప్పుడు ముక్తులు కాగలరు?
4. శరీరానికి స్థూల బ్యాడ్జితో పాటు మనస్సులో ఏ బ్యాడ్జి పెట్టుకోవాలి?

## సంపూర్ణ పవిత్రత ద్వారా ఆత్మిక రీవి మరియు వ్యక్తిత్వాన్ని అనుభవం చేసుకుంటూ మీ మాస్టర్ జ్ఞానసూర్య స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి .... 2-2-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న రీవి మరియు వ్యక్తిత్వం కలిగిన తన యొక్క పరివారాన్ని చూస్తున్నారు. ఈ రీవి మరియు ఆత్మిక వ్యక్తిత్వానికి పునాది - సంపూర్ణ పవిత్రత. పవిత్రతకు గుర్తు - అందరి మస్తకంలో, అందరి తలపై లైట్ కిరీటం (ప్రకాశకిరీటం) మెరుస్తుంది. ఇలా మెరిసే కిరీటధారులు, ఆత్మిక రీవి, ఆత్మిక వ్యక్తిత్వం కలవారు బ్రాహ్మణపరివారం అయిన మీరే ఎందుకంటే పవిత్రతను ధారణ చేసారు కనుక బ్రాహ్మణాత్మలైన మీ యొక్క పవిత్రత యొక్క ప్రభావం ఆదికాలం నుండి ప్రసిద్ధమైనది. మీ అనాది మరియు ఆదికాలం గుర్తు వస్తుందా? గుర్తు చేసుకోండి - అనాది కాలంలో కూడా మీరు పవిత్ర ఆత్మలు. ఆత్మ రూపంలో కూడా విశేషంగా మెరిసే నక్షత్రాలు. ఇతరాత్మలు కూడా మెరుస్తూ ఉంటాయి కానీ మీ నక్షత్రాల యొక్క మెరుపు అందరికంటే విశేషంగా ఉంటుంది. ఆకాశంలో నక్షత్రాలు అనేకం ఉంటాయి కానీ

Created by Universal Document Converter

మండలాన్ని సదా ప్రత్యక్షం చేయండి. బాప్‌దాదా దగ్గరికి చాలా మంచి మంచి సమాచారాలు వస్తున్నాయి. సంకల్పం వరకు చాలా మంచిగా ఉన్నారు. స్వరూపంలోకి రావటంలో శక్తిననుసరించి అయిపోతున్నారు. ఇప్పుడు రెండు నిమిషాలు అందరూ పరమాత్మ స్నేహం, సంగమయుగీ ఆత్మిక మజా యొక్క స్థితిలో స్థితులవ్వండి.

మంచిది, ఇదే అనుభవాన్ని మాటిమాటికి ప్రతి రోజు సమయాను సారం అనుభవం చేసుకుంటూ ఉండాలి. స్నేహాన్ని వదలకూడదు. స్నేహంలో లీనమైపోవటం నేర్చుకోండి. మంచిది.

**నలువైపుల యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా, రాజయుక్తంగా, స్వయం రహస్యాన్ని తెలుసుకుని సదా రాజీ చేసేవారికి, మరియు రాజీగా ఉండేవారికి, కేవలం స్వయం రాజీగా ఉండటమే కాదు, రాజీ చేయాలి కూడా, ఇలా స్నేహసాగరంలో లవలీనం అయి ఉండే పిల్లలకు, సదా బాబా సమానంగా అయ్యే తీవ్రపురుషార్థం చేసే పిల్లలకు, సదా అసంభవాన్ని కూడా సహజంగా సంభవం చేసే శ్రేష్ఠాత్మలకు, సదా బాబా వెంట ఉండేవారికి మరియు బాబా సేవలో సహయోగిగా ఉండేవారికి ఈ విధంగా చాలా, చాలా అదృష్టమైన మరియు ప్రియమైన పిల్లలకు ఈ అవ్యక్త దినోత్సవం యొక్క అవ్యక్త ఫరిస్తా స్వరూపం యొక్క ప్రియస్మృతులు మరియు హృదయపూర్వక ఆశీర్వాదాలు. మంచిది.**

ప్రశ్నలు

1. బాబా స్నేహం యొక్క గొప్పతనం ఏమిటి? స్నేహంలో లీనమైన ఆత్మల గుర్తులు ఏవి?
2. శ్రమ ప్రేమలోకి ఎప్పుడు మారిపోతుంది?
3. శ్రమ నుండి ఎప్పుడు ముక్తులు కాగలరు?
4. శరీరానికి స్థూల బ్యాడ్జితో పాటు మనస్సులో ఏ బ్యాడ్జి పెట్టుకోవాలి?

## సంపూర్ణ పవిత్రత ద్వారా ఆత్మిక రీవి మరియు వ్యక్తిత్వాన్ని అనుభవం చేసుకుంటూ మీ మాస్టర్ జ్ఞానసూర్య స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి .... 2-2-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న రీవి మరియు వ్యక్తిత్వం కలిగిన తన యొక్క పరివారాన్ని చూస్తున్నారు. ఈ రీవి మరియు ఆత్మిక వ్యక్తిత్వానికి పునాది - సంపూర్ణ పవిత్రత. పవిత్రతకు గుర్తు - అందరి మస్తకంలో, అందరి తలపై లైట్ కిరీటం (ప్రకాశకిరీటం) మెరుస్తుంది. ఇలా మెరిసే కిరీటధారులు, ఆత్మిక రీవి, ఆత్మిక వ్యక్తిత్వం కలవారు బ్రాహ్మణపరివారం అయిన మీరే ఎందుకంటే పవిత్రతను ధారణ చేసారు కనుక బ్రాహ్మణాత్మలైన మీ యొక్క పవిత్రత యొక్క ప్రభావం ఆదికాలం నుండి ప్రసిద్ధమైనది. మీ అనాది మరియు ఆదికాలం గుర్తు వస్తుందా? గుర్తు చేసుకోండి - అనాది కాలంలో కూడా మీరు పవిత్ర ఆత్మలు. ఆత్మ రూపంలో కూడా విశేషంగా మెరిసే నక్షత్రాలు. ఇతరాత్మలు కూడా మెరుస్తూ ఉంటాయి కానీ మీ నక్షత్రాల యొక్క మెరుపు అందరికంటే విశేషంగా ఉంటుంది. ఆకాశంలో నక్షత్రాలు అనేకం ఉంటాయి కానీ

Created by Universal Document Converter

కొన్ని, కొన్ని నక్షత్రాలు విశేషంగా మెరుస్తూ ఉంటాయి. అందరూ స్వయాన్ని చూసుకుంటున్నారు కదా? తర్వాత ఆదికాలంలో కూడా మీ పవిత్రత యొక్క రీవి మరియు వ్యక్తిత్వం ఎంత గొప్పగా ఉంది! అందరూ ఆదికాలంలోకి చేరుకున్నారా? చేరుకోండి. నా మెరుపు రేఖ ఎంత శాతంలో ఉంది అని పరిశీలించుకోండి. ఆదికాలం నుండి అంతిమకాలం వరకు మీ పవిత్రత యొక్క రీవి మరియు వ్యక్తిత్వం సదా ఉంటాయి. అనాది కాలంలో మెరిసే సితారగా, మెరుస్తూ బాబాతో పాటు నివసించేవారు. ఇప్పుడిప్పుడే మీ విశేషతను అనుభవం చేసుకోండి. అందరూ అనాదికాలంలోకి వచ్చేసారా? తర్వాత, కల్పమంతటిలో పవిత్రాత్మలైన మీ యొక్క రీవి భిన్న, భిన్న రూపాలలో ఉంటుంది ఎందుకంటే ఆత్మలైన మీ వంటి సంపూర్ణపవిత్రులుగా ఎవరూ తయారుకాలేదు. పవిత్రత యొక్క జన్మసిద్ధఅధికారం విశేషాత్మలైన మీకు బాబా ద్వారా ప్రాప్తించింది. ఇప్పుడు ఆదికాలంలోకి వచ్చేయండి. అనాది కాలాన్ని చూసారు, ఇప్పుడు ఆదికాలంలో మీ పవిత్రత యొక్క రీవి యొక్క స్వరూపం ఎంత గొప్పది! అందరూ సత్యయుగంలోకి వచ్చేసారా? వచ్చేసారు. వచ్చేసారా? ఆ దేవతారూపంలో ఎంత ప్రియమైన స్వరూపం! దేవతల వంటి రీవి, వ్యక్తిత్వం కల్పమంతటిలో ఎవరికీ ఉండదు. దేవతారూపం యొక్క మెరుపు అనుభవం చేసుకుంటూ ఉన్నారు కదా! ఈ ఆత్మిక వ్యక్తిత్వాలన్నీ పవిత్రత ద్వారా ప్రాప్తించాయి. ఇప్పుడు దేవతారూపాన్ని అనుభవం చేసుకుంటూ మధ్యకాలంలోకి వచ్చేయండి. వచ్చేసారా? వచ్చినట్లుగా అనుభవం చేసుకోవటం సహజం కదా? మధ్యకాలంలో కూడా చూడండి, మీ భక్తులు పూజ్యాత్మలైన మిమ్మల్ని పూజిస్తున్నారు, చిత్రాలు తయారు చేస్తున్నారు. ఎంత రీవిగా చిత్రాలను తయారుచేస్తారో మరియు ఎంత రీవిగా పూజ చేస్తారో కదా! మీ పూజ్యచిత్రం ఎదురుగా వచ్చేసింది కదా? చిత్రాలైతే ధర్మాత్మలకి కూడా తయారుచేస్తారు, ధర్మపితలకు కూడా తయారుచేస్తారు, నాయకులకు కూడా తయారుచేస్తారు కానీ మీ చిత్రంలో ఉండే ఆత్మీయత మరియు మీకు జరిగే విధిపూర్వక పూజలో తేడా ఉంటుంది. మీ పూజ్య స్వరూపం ఎదురుగా వచ్చేసింది. ఇప్పుడు అంత్యకాలానికి సంగమయుగానికి వచ్చేయండి, ఈ ఆత్మిక వ్యాయామం చేస్తున్నారు కదా? అంతా తిరిగి రండి. మీ పవిత్రతను, మీ విశేషప్రాప్తిని అనుభవం చేసుకోండి. అంత్యకాలం అనగా సంగమయుగంలో కోట్లలో కొద్దిమంది బ్రాహ్మణాత్మలైన మీకే పరమాత్మ పాలన, పరమాత్మ ప్రేమ, పరమాత్మ చదువు యొక్క భాగ్యం లభిస్తుంది. స్వయంగా పరమాత్ముని యొక్కమొదటి రచన పవిత్రాత్మలైన మీరే. బ్రాహ్మణులైన మీరే విశ్వాత్మలకి కూడా ముక్తి యొక్క వారసత్వాన్ని బాబా ద్వారా ఇప్పిస్తున్నారు. అనాదికాలము, అదికాలము, మధ్యకాలము మరియు అంత్యకాలము అంటే చక్రమంతటిలో ఇంత శ్రేష్ట ప్రాప్తికి ఆధారం - పవిత్రత. అంతా తిరిగి వచ్చారు కదా! ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి, మిమ్మల్ని చూసుకోండి. చూసుకునే అద్దం ఉంది కదా! మిమ్మల్ని చూసుకునే అద్దం ఉంది కదా? ఉన్నవారు చేతులెత్తండి? అద్దం ఉంది, స్పష్టంగా ఉందా? అయితే ఆ అద్దంలో నాలో పవిత్రత ఎంత శాతం ఉంది అని చూసుకోండి. పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యమే కాదు, పవిత్రత అంటే బ్రహ్మ - చారి (బ్రహ్మను అనుసరించేవారు). మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కాలు అన్నింటిలో పవిత్రత ఉందా? ఎంత శాతంలో ఉంది? శాతం తీయటం వస్తుంది కదా? టీచర్స్‌కి వచ్చా? పాండవులకు వచ్చా? మంచిది, తెలివైనవారు. మాతలకు వచ్చా? వచ్చా మాతలకు? మంచిది. పవిత్రతకు పరిశీలన - స్మృతి, దృష్టి మరియు కృతి మూడింటిలో

Created by Universal Document Converter

పరిశీలించుకోండి, సంపూర్ణ పవిత్రత యొక్క వృత్తి ఎలా ఉంటుందో బుద్ధిలోకి వచ్చింది కదా? ఆలోచించండి, 1. సంపూర్ణపవిత్రత యొక్క వృత్తి అంటే ప్రతి ఆత్మ పట్ల శుభ భావన మరియు శుభకామన. అనుభవీలు కదా? మరియు దృష్టి ఏవిధంగా ఉంటుంది? ప్రతి ఆత్మని ఆత్మ రూపంలో చూడాలి. ఆత్మికస్మృతిలో మాట్లాడాలి, నడవాలి. క్లుప్తంగా చెప్తున్నాను. వివరాలైతే మీరే ఉపన్యసించగలరు. కృతి అంటే కర్మలో సుఖం ఇవ్వాలి, సుఖం తీసుకోవాలి. నా వృత్తి, దృష్టి, కృతి ఈవిధంగా ఉన్నాయా అని పరిశీలించుకోండి. సుఖం తీసుకోవాలి, దు:ఖం తీసుకోకూడదు అప్పుడప్పుడు దు:ఖం తీసుకోవటం లేదు కదా, పరిశీలించుకోండి. అప్పుడప్పుడు కొద్దికొద్దిగా తీసుకుంటున్నారా? దు:ఖం ఇచ్చేవారు కూడా ఉంటారు కదా? వారు దు:ఖం ఇచ్చారనుకోండి, మీరు వారిని అనుసరించాలా? అనుసరించాలా, అనుసరించకూడదా? ఎవరిని అనుసరించాలి? దు:ఖం ఇచ్చేవారినా లేదా బాబానా? నిరాకారి బాబా విషయం సరే, బ్రహ్మాబాబా కూడా ఏ బిడ్డకైనా దు:ఖం ఇచ్చారా? సుఖం ఇచ్చారు మరియు సుఖం తీసుకున్నారు. అయితే తండ్రిని అనుసరిస్తున్నారా లేదా అప్పుడప్పుడు తీసుకోవలసే వస్తుందా? దాని పేరే దు:ఖం, ఎవరైనా మీకు దు:ఖం ఇచ్చినప్పుడు, నిందించినప్పుడు అవి చెడు విషయాలు అని మీకు తెలుసు కదా, మిమ్మల్ని ఎవరైనా నిందిస్తే దానిని మీరు మంచిది అని భావిస్తారా? చెడు అని భావిస్తారు కదా? వారు మీకు దు:ఖం ఇస్తున్నారు లేదా నిందిస్తున్నారనుకోండి, చెడు వస్తువు మీకు ఎవరైనా ఇస్తుంటే మీరు తీసేసుకుంటారా? తీసేసుకుంటారా? ఎక్కువ సమయం కాదు కానీ కొంచెం సమయం తీసుకుంటారా? 2. చెడు వస్తువు తీసుకోవచ్చా? మరి దు:ఖం, నిందను ఎందుకు తీసుకుంటున్నారు? అంటే మనస్సులో ఫీలింగ్ రూపంలో ఎందుకు పెట్టుకుంటున్నారు? కనుక మిమ్మల్ని మీరు అగడండి – మేము దు:ఖం తీసుకోవటం సరైనదా? ఒప్పా? మధువనం వారు చెప్పండి, సరైనదా? కొద్దికొద్దిగా తీసుకోవాలా? మొదటి వరసలో వారు చెప్పండి, దు:ఖం తీసుకోవాలి కదా! తీసుకోకూడదు కానీ తీసేసుకుంటున్నారు. పొరపాటున తీసేసుకుంటున్నారు. ఈ దు:ఖం యొక్క ఫీలింగ్‌లోకి ఎవరు వస్తారు, అలజడిలోకి ఎవరు వస్తారు? మనస్సులో మురికి ఉంచుకుంటే ఎవరు అలజడి అవుతారు? ఎక్కడ మురికి ఉంటుందో అక్కడే అలజడి ఉంటుంది కదా! ఆ సమయంలో మీ ఛవి మరియు వ్యక్తిత్వాన్ని ఎదురుగా తెచ్చుకోండి. మరియు మిమ్మల్ని మీరు ఏ స్వరూపంలో చూసుకోవాలి? మీ బిరుదు ఏమిటో తెలుసా? మీ యొక్క బిరుదు – సహన శీలతాదేవి లేదా సహనశీలతాదేవ్. మీరెవరు? సహనశీలదేవీలా లేదా సహనశీలదేవ్‌లా? కాదా? అప్పుడప్పుడు అవుతున్నారు. మీ పదవిని జ్ఞాపకం చేసుకోండి, మీ స్వమానాన్ని జ్ఞాపకం చేసుకోండి. నేనెవరు? అనేది స్మృతిలోకి తీసుకురండి. కల్పమంతటి విశేష స్వరూపాలను స్మృతిలోకి తీసుకురండి, స్మృతి వస్తుంది కదా!

బాప్‌దాదా చూసారు – నాది అనే మాటను సహజ స్మృతిలోకి పరివర్తన చేసుకున్నారు. నాది అనే విస్తారాన్ని మలచుకునేటందుకు ఏమంటున్నారు? నా బాబా అంటున్నారు. నాది, నాది అనేది ఎప్పుడు వచ్చినా దానిని నా బాబా అనే దానిలోకి మలుచుకుంటున్నారు. మరియు మాటిమాటికి నా బాబా అనటం ద్వారా స్మృతి కూడా సహజం అవుతుంది మరియు ప్రాప్తి కూడా ఎక్కువ ఉంటుంది. అలాగే రోజంతటిలో ఏదైనా సమస్య లేదా కారణం వస్తుంది అంటే దానికి విశేషంగా నేను, నాది అనే రెండు మాటలే కారణం. బాబా అనే మాటకి ముందు నా

Created by Universal Document Converter

బాబా అనే మాట పక్కా స్మృతి అయిపోయింది, అయిపోయింది కదా? ఇప్పుడందరూ బాబా, బాబా అనరు, నా బాబా అంటారు. అలాగే నేను అనే మాటను కూడా పరివర్తన చేసుకునేటందుకు 3. నేను అనే మాట మాట్లాడినప్పుడు నేనెవరు? అని మీ స్వమానాల జాబితాను ఎదురుగా తెచ్చుకోండి. ఎందుకంటే నేను అనే మాట పడవేయడానికి కూడా నిమిత్తం అవుతుంది మరియు స్వమానాన్ని స్మృతి ఇప్పించి పైకి లేవదీస్తుంది. ఎలా అయితే నా బాబా అనే అభ్యాసం అయిపోయిందో అలాగే నేను అనే మాటను దేహాభిమానం యొక్క స్మృతితో అనడానికి బదులు మీ శ్రేష్ఠ స్వమానాన్ని ఎదురుగా తెచ్చుకోండి. నేను శ్రేష్ఠాత్మను, సింహాసనాధికారి ఆత్మను, విశ్వకళ్యాణి ఆత్మను... ఇలా ఏదో ఒక స్వమానాన్ని నేను అనే పదంతో జోడించండి. అప్పుడు నేను అనే మాట ఉన్నతికి సాధనం అయిపోతుంది. ఇప్పుడు నాది అనే మాట చాలా మందికి బాబా యొక్క స్మృతిని ఇప్పిస్తుంది ఎందుకంటే సమయం ప్రకృతి ద్వారా శపథం చేస్తుంది.

4. సమయం యొక్క సమీపతను సాధారణ విషయంగా భావించండి, అకస్మాత్తు మరియు ఎవరెడీ అనే మాటలను మీ కర్మయోగి జీవితంలో ప్రతి సమయం స్మృతిలో ఉంచుకోండి. శాంతిశక్తిని స్వయం పట్ల కూడా భిన్న భిన్న రూపాలలో ప్రయోగించండి. విజ్ఞానం క్రొత్త క్రొత్త ప్రయోగాలు చేస్తుంది. అలాగే ఎంతగా మీరు స్వయం పట్ల ప్రయోగించే అభ్యాసం చేస్తూ ఉంటారో అంతగా ఇతరుల పట్ల కూడా శాంతిశక్తి ప్రయోగం అవుతూ ఉంటుంది, ఇప్పుడు విశేషంగా మీ శక్తుల ప్రకాశాన్ని నలువైపుల వ్యాపింపచేయండి. ప్రాకృతిక సూర్యుని శక్తి అంటే సూర్య కిరణాలు తమ కార్యాన్ని ఎన్ని రూపాలుగా చేస్తున్నాయి! నీటిని కురిపిస్తాయి మరియు నీటిని ఆవిరి కూడా చేస్తాయి! రాత్రిని పగలు, పగలుని రాత్రిగా చేసి చూపిస్తాయి మరి మీరు మీ శక్తుల ప్రకాశాన్ని వాయుమండలంలో వ్యాపింపచేయలేరా? మీ శక్తుల ప్రకాశం ద్వారా ఆత్మలను దు:ఖం, అశాంతి నుండి విడిపించలేరా! జ్ఞానసూర్య స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి. కిరణాలను వ్యాపింపచేయండి, ప్రకాశాన్ని వ్యాపింపచేయండి, స్థాపన యొక్క ఆది సమయంలో అనేకాత్మలకు బాప్‌దాదా నుండి సుఖం, శాంతి యొక్క ప్రకాశం ఇంట్లో ఉండగానే అనుభవం అయ్యింది. వెళ్ళండి అనే సంకల్పం అందేది, అలాగే ఇప్పుడు మాస్టర్ జ్ఞానసూర్య పిల్లలైన మీ ద్వారా సుఖం, శాంతి యొక్క అల వ్యాపించే అనుభూతి అవ్వాలి. కానీ అది ఎప్పుడు అవుతుంది, దీనికి సాధనం – మనస్సు యొక్క ఏకాగ్రత. స్మృతి యొక్క ఏకాగ్రత. స్వయంలో ఏకాగ్రతాశక్తిని పెంచుకోండి. ఎప్పుడు కావాలంటే, ఎలా కావాలంటే, ఎప్పటి వరకు కావాలంటే అప్పటి వరకు మనస్సుని ఏకాగ్రం చేయగలగాలి. ఇప్పుడు మాస్టర్ జ్ఞానసూర్యుని స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి మరియు శక్తుల యొక్క కిరణాలను మరియు ప్రకాశాన్ని వ్యాపింపచేయండి.

బాప్‌దాదా విన్నారు మరియు సంతోషిస్తున్నారు – పిల్లలు సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో ప్రతి స్థానంలో సేవ బాగా చేస్తున్నారు. అన్ని వైపుల నుండి సేవా సమాచారం బాప్‌దాదా దగ్గరికి చాలా మంచిగా చేరుకుంది. ప్రదర్శినీలు పెడుతున్నారు, వార్తాపత్రికల ద్వారా సందేశాన్ని అందిస్తున్నారు, టి.వి ద్వారా సందేశాన్నిచ్చే కార్యాన్ని పెంచుతున్నారు. సందేశం కూడా చేరుతుంది. సందేశాన్ని బాగా అందిస్తున్నారు. గ్రామాలలో కూడా మిగిలి పోయిన స్థానాలకు సందేశాన్నిచ్చి ప్రతి జోన్ వారు తమతమ స్థానాలను పెంచుతున్నారు. వార్తాపత్రికల ద్వారా, టి.వి. ద్వారా, రకరకాల సాధనాల ద్వారా ఉత్సాహ, ఉల్లాసాలతో సేవ చేస్తున్నారు. అలా చేసి పిల్లలందరికీ

Created by Universal Document Converter

బాప్‌దాదా చాలా స్నేహయుక్త ఆశీర్వాదాలతో నిండిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. 5. సందేశం ఇవ్వటంలో మంచి ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి, నలువైపుల బ్రహ్మాకుమారీలంటే ఏమిటి, చాలా మంచి శక్తిశాలి కార్యం చేస్తున్నారు అనే ధ్వని బాగా వ్యాపిస్తుంది. కానీ ఏమిటో చెప్పనా? చెప్పనా? బ్రహ్మాకుమారీల బాబా ఎంతో మంచివాడు ఈ ధ్వని ఇప్పుడు వ్యాపించాలి. బ్రహ్మాకుమారీలు మంచి పని చేస్తున్నారు కానీ చేయించేవారు ఎవరు ఇప్పుడు ఈ ప్రత్యక్షత రావాలి. బాబా వచ్చారు అనే సందేశం మనస్సు వరకు చేరుకోవాలి. దీనికి ప్లాన్ తయారుచేయండి.

వారసులు లేదా మైక్ అని ఎవరిని అంటారు? అని బాప్‌దాదాని పిల్లలు ప్రశ్నించారు. మైక్ వచ్చారు కూడా కానీ ఇప్పటి సమయాన్ని అనుసరించి బాప్‌దాదా ఎటువంటి మైక్ కావాలను కుంటున్నారంటే మరియు ఎటువంటి మైక్ అవసరం అంటే వారి మాటకు గొప్పతనం ఉండాలి. బాబా అనే మాటని సాధారణంగా అనటం, మంచిగా చేస్తున్నారు అనేటంత వరకు తీసుకువచ్చారు దానికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ ఇప్పుడు ఎలాంటి మైక్ కావాలంటే ప్రజలలో వారి మాటకు విలువ ఉండాలి. అటువంటి ప్రసిద్ధులు కావాలి. ప్రసిద్ధులు అంటే శ్రేష్టపదవి కలిగినవారు అని అర్థం కాదు, కానీ వారి మాట విని వీరు ఏదైతే చెప్తున్నారో వీరి మాటలలో చాలా విలువ ఉంది అని అందరూ అనుకోవాలి. అనుభవంతో చెప్తే దానికి విలువ ఉంటుంది. మామూలు మైక్ అయినవారు చాలా మంది ఉంటారు కానీ ఇంత శక్తిశాలి మైక్ అయినవారు ఎంతమంది ఉంటారు! కొద్దిమందే ఉంటారు. అటువంటి మైక్‌ని వెతకండి. వారి మాటలో శక్తి ఉండాలి. వర్తమాన సమయంలో ప్రతి జోన్‌లో, ప్రతి వర్గంలో మైక్ అయినవారు వచ్చారు. సేవకి ప్రత్యక్షఫలం రాలేదు అని బాప్‌దాదా అనటంలేదు కానీ ఇప్పుడు సమయం తక్కువగా ఉంది కనుక సేవలో గొప్ప ఆత్మలను నిమిత్తం చేయాల్సి ఉంది వారి మాటకు విలువ ఉండాలి. ఎలాంటి మైక్ కావాలో అర్థమైందా! ఇక వారసులు ఎవరో తెలుసు కదా! వారి యొక్క ప్రతి శ్వాసలో, ప్రతి అడుగులో బాబా మరియు బాబా యొక్క కర్తవ్యం మరియు వెనువెంట మనసా, వాచా, కర్మణా, తనువు, మనస్సు, ధనం అన్నింటిలో బాబా మరియు బాబా యొక్కయజ్ఞము నిండి ఉంటుంది, బేహద్‌సేవ ఇమిడి ఉంటుంది. శక్తినిచ్చే సమర్థులుగా ఉంటారు.

ఇప్పుడు ఒక సెకనులో, ఒక సెకను అయిపోయింది, ఒక సెకనులో సభ అంతటిలో ఎవరు, ఎక్కడున్నా కానీ అక్కడే ఉండి మనస్సుని ఒకే సంకల్పంలో స్థితులు చేయండి, నేను అనాది జ్యోతిర్బిందు స్వరూపాన్ని ఈ స్థితిలో పరంధామంలో బాబాతో పాటు కూర్చోండి, మంచిది. ఇప్పుడు సాకారంలోకి వచ్చేయండి. ఇప్పుడు వర్తమాన సమయం యొక్క లెక్క ప్రకారంగా మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేసే అవసరం. ఏ కార్యం చేస్తున్నారో అదే కార్యంలో ఏకాగ్రం చేయండి, కంట్రోలింగ్ పవర్‌ని బాగా పెంచుకోండి. మనస్సు, బుద్ధి, సంస్కారాలు మూడింటిపై కంట్రోలింగ్ పవర్ ఉండాలి, రాబోయే సమయంలో ఈ అభ్యాసం చాలా సహయోగం ఇస్తుంది. వాయుమండలం అనుసారంగా ఒక సెకనులో కంట్రోల్ చేయాల్సి ఉంటుంది, ఏది కావాలనుకుంటే ఆ స్థితిలోనే ఉండాలి. ఈ అభ్యాసం చాలా అవసరం. దీనిని తేలికగా తీసుకోకండి. మంచిది.

**నలువైపుల ఉన్న డబల్‌సింహాసనాధికారులకు, బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారులకు మరియు విశ్వరాజ్య సింహాసనాధికారులకు, సదా తమ యొక్క అనాది స్వరూపం, ఆది స్వరూపం, అంతిమ స్వరూపంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు స్థితులయ్యే**

Created by Universal Document Converter

వారికి, సదా సర్వ ఖజానాలను స్వయం కార్యంలో ఉపయోగించేవారికి మరియు ఇతరులను కూడా సర్వఖజానాలతో సంపన్నంగా తయారుచేసేవారికి, సర్వాత్మలకు బాబా నుండి ముక్తి యొక్క వారసత్వాన్ని ఇప్పించేవారికి, ఈ విధమైన పరమాత్మ ప్రేమకు పాత్రులైన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్ఫూర్వక ఆశీర్వాదాలు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. వృత్తి, దృష్టి, కృతిలో సంపూర్ణ పవిత్రత అంటే ఏమిటి?
2. దు:ఖం తీసుకుని ఫీల్ అయ్యే సమయంలో ఏ టైటిల్ గుర్తు ఉంచుకోవాలి?
3. నేను అనే మాట రాకూడదని బాబా అంటారు కానీ ఆ మాటే ఉన్నతికి సాధనం; ఎలా?
4. శాంతిశక్తి ద్వారా సేవ చేయడానికి ఏ సాధనం అవసరం?
5. బాబా సందేశం ఇచ్చే సమయంలో ఏ మాటను ప్రఖ్యాతి చేయాలి?
6. మైక్ అంటే ఎవరు? వారసులు అంటే ఎవరు?

## విశ్వ పరివర్తన కొరకు శాంతిశక్తిని ప్రయోగించండి .... 18-2-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న విశ్వపరివర్తకులు, తన యొక్క ఆశాదీపాలైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలకు బాప్‌దాదాపై చాలా చాలా చాలా ప్రేమ ఉంది అని బాప్‌దాదాకి తెలుసు మరియు బాప్‌దాదాకి కూడా ప్రతి బిడ్డపై కోటిరెట్లు కంటే ఎక్కువ ప్రేమ ఉంది; ఈ ప్రేమ సదా ఈ సంగమయుగంలో లభించవలసిందే. సమయం ఎలాగైతే సమీపంగా వస్తూ ఉందో దాని అనుసారంగా ఇక ఇప్పుడు ఏదోకటి చేయాల్సిందే అనే సంకల్పం, ఉత్సాహ, ఉల్లాసాలు ప్రతి ఒక్కరి హృదయంలో ఉన్నాయి. ఎందుకంటే 1. ఈనాడు మూడు శక్తులు అలజడిలో ఉన్నాయి. ధర్మశక్తి అయినా కానీ, రాజ్యశక్తి అయినా కానీ, విజ్ఞాన శక్తి అయినా కానీ ఆ విజ్ఞానం కూడా ఇప్పుడు ప్రకృతిని యదార్ధ రూపంలో నడిపించలేకపోతుంది. ఇదంతా జరగవలసి ఉంది అని అంటున్నారు. ఎందుకంటే విజ్ఞానశక్తి ప్రకృతి ద్వారా పని చేస్తుంది. కనుక విజ్ఞాన సాధనాలు ఉన్నా కానీ, ప్రయత్నిస్తున్నా కానీ ఇప్పుడు ప్రకృతి అదుపులో ఉండటంలేదు. ప్రకృతి ఆడే ఈ ఆటలన్నీ ఇక ముందు ఇంకా పెరిగిపోతాయి. ఎందుకంటే ప్రకృతికి కూడా ఆదిలో ఉన్నంత శక్తి ఇప్పుడు లేదు. ఇప్పుడు ఆలోచించండి! తొలగించేవారు ఎవరు? తెలుసు కదా! పరమాత్మ పాలనకు అధికారి అయిన ఆత్మలు తప్ప మరెవ్వరు చేయలేరు. బ్రాహ్మణాత్మలైన మేమందరం బాబాతో పాటు పరివర్తనా కార్యంలో బాబాకి సహయోగులం అనే ఉత్సాహ, ఉల్లాసాలు మీ అందరికీ ఉన్నాయి కదా!

బాప్‌దాదా ఇద్దరూ అమృతవేళ కలిసి వెళ్తూ చూసినది ఏమిటంటే ప్రపంచంలో మూడు శక్తులు ఎంత అలజడిగా ఉన్నాయో అంతగా శాంతిదేవ, శాంతిదేవీలైన మీలో శాంతిశక్తి యొక్క ప్రయోగం శక్తిశాలిగా లేదు. బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరికీ ఉల్లాసాన్ని ఇప్పిస్తున్నారు - సేవాక్షేత్రంలో ధ్వనిని బాగా వ్యాపిస్తున్నారు, అలజడి సృష్టిస్తున్నారు కానీ శాంతిశక్తి (మాటిమాటికి

Created by Universal Document Converter

వారికి, సదా సర్వ ఖజానాలను స్వయం కార్యంలో ఉపయోగించేవారికి మరియు ఇతరులను కూడా సర్వఖజానాలతో సంపన్నంగా తయారుచేసేవారికి, సర్వాత్మలకు బాబా నుండి ముక్తి యొక్క వారసత్వాన్ని ఇప్పించేవారికి, ఈ విధమైన పరమాత్మ ప్రేమకు పాత్రులైన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్పూర్వక ఆశీర్వాదాలు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. వృత్తి, దృష్టి, కృతిలో సంపూర్ణ పవిత్రత అంటే ఏమిటి?
2. దు:ఖం తీసుకుని ఫీల్ అయ్యే సమయంలో ఏ టైటిల్ గుర్తు ఉంచుకోవాలి?
3. నేను అనే మాట రాకూడదని బాబా అంటారు కానీ ఆ మాటే ఉన్నతికి సాధనం; ఎలా?
4. శాంతిశక్తి ద్వారా సేవ చేయడానికి ఏ సాధనం అవసరం?
5. బాబా సందేశం ఇచ్చే సమయంలో ఏ మాటను ప్రఖ్యాతి చేయాలి?
6. మైక్ అంటే ఎవరు? వారసులు అంటే ఎవరు?

## విశ్వ పరివర్తన కొరకు శాంతిశక్తిని ప్రయోగించండి .... 18-2-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న విశ్వపరివర్తకులు, తన యొక్క ఆశాదీపాలైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలకు బాప్‌దాదాపై చాలా చాలా చాలా ప్రేమ ఉంది అని బాప్‌దాదాకి తెలుసు మరియు బాప్‌దాదాకి కూడా ప్రతి బిడ్డపై కోటిరెట్లు కంటే ఎక్కువ ప్రేమ ఉంది; ఈ ప్రేమ సదా ఈ సంగమయుగంలో లభించవలసిందే. సమయం ఎలాగైతే సమీపంగా వస్తూ ఉందో దాని అనుసారంగా ఇక ఇప్పుడు ఏదోకటి చేయాల్సిందే అనే సంకల్పం, ఉత్సాహ, ఉల్లాసాలు ప్రతి ఒక్కరి హృదయంలో ఉన్నాయి. ఎందుకంటే 1. ఈనాడు మూడు శక్తులు అలజడిలో ఉన్నాయి. ధర్మశక్తి అయినా కానీ, రాజ్యశక్తి అయినా కానీ, విజ్ఞాన శక్తి అయినా కానీ ఆ విజ్ఞానం కూడా ఇప్పుడు ప్రకృతిని యదార్ధ రూపంలో నడిపించలేకపోతుంది. ఇదంతా జరగవలసి ఉంది అని అంటున్నారు. ఎందుకంటే విజ్ఞానశక్తి ప్రకృతి ద్వారా పని చేస్తుంది. కనుక విజ్ఞాన సాధనాలు ఉన్నా కానీ, ప్రయత్నిస్తున్నా కానీ ఇప్పుడు ప్రకృతి అదుపులో ఉండటంలేదు. ప్రకృతి ఆడే ఈ ఆటలన్నీ ఇక ముందు ఇంకా పెరిగిపోతాయి. ఎందుకంటే ప్రకృతికి కూడా ఆదిలో ఉన్నంత శక్తి ఇప్పుడు లేదు. ఇప్పుడు ఆలోచించండి! తొలగించేవారు ఎవరు? తెలుసు కదా! పరమాత్మ పాలనకు అధికారి అయిన ఆత్మలు తప్ప మరెవ్వరు చేయలేరు. బ్రాహ్మణాత్మలైన మేమందరం బాబాతో పాటు పరివర్తనా కార్యంలో బాబాకి సహయోగులం అనే ఉత్సాహ, ఉల్లాసాలు మీ అందరికీ ఉన్నాయి కదా!

బాప్‌దాదా ఇద్దరూ అమృతవేళ కలిసి వెళ్తూ చూసినది ఏమిటంటే ప్రపంచంలో మూడు శక్తులు ఎంత అలజడిగా ఉన్నాయో అంతగా శాంతిదేవ, శాంతిదేవీలైన మీలో శాంతిశక్తి యొక్క ప్రయోగం శక్తిశాలిగా లేదు. బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరికీ ఉల్లాసాన్ని ఇప్పిస్తున్నారు - సేవాక్షేత్రంలో ధ్వనిని బాగా వ్యాపిస్తున్నారు, అలజడి సృష్టిస్తున్నారు కానీ శాంతిశక్తి (మీడియాకి

Created by Universal Document Converter

దగ్గ వస్తుంది) బాజా (రథం) సరిగ్గా పనిచేయటం లేదు అయినా కానీ బాప్‌దాదా పిల్లలను కలుసుకోకుండా ఉండలేరు మరియు పిల్లలు కూడా ఉండలేరు. అయితే బాప్‌దాదా ఇచ్చే విశేష సైగ ఏమిటంటే ఇప్పుడు శాంతిశక్తి యొక్క తరంగాలను నలువైపుల వ్యాపింపజేయండి.

విశేషంగా బ్రహ్మాబాబా మరియు జగదంబను చూశారు కదా - వారు స్వయం ఆదిదేవ్‌గా శాంతిశక్తి యొక్క ఎంత గుప్త పురుషార్థం చేశారో! మీ దాదీ (ప్రకాశమణి) కర్మాతీతంగా అయ్యేటందుకు ఈ విషయాన్ని ఎంత పక్కాగా చేసుకున్నారు! బాధ్యతను సంభాళిస్తూ, సేవకి ప్లాన్స్ తయారు చేస్తూ (బాగా దగ్గ వస్తుంది) బాజా అస్సలు బాగోకపోయినా కానీ బాప్‌దాదాకి పిల్లలంటే ప్రేమ. సేవాభాద్యత ఎంత పెద్దది అయినా కానీ శాంతి శక్తి లేకుండా సేవా సఫలత యొక్క ప్రత్యక్షఫలం ఎంతగా కావాలనుకుంటే అంతగా రాదు. ఎందుకంటే 2. మీ కొరకు కూడా కల్పమంతటి ప్రాలబ్దాన్ని అప్పుడే తయారు చేసుకోగలరు. ప్రతి ఒక్కరు స్వయానికి కల్పమంతటి ప్రాలబ్దాన్ని అనగా రాజ్యపదవి మరియు పూజ్య పదవి పొందేటందుకు సమయం ఇదే. ఎందుకంటే ప్రమాదకర సమయం రానున్నది. ఇటువంటి సమయంలో శాంతిశక్తి ద్వారా ప్రేరణాశక్తి (టచ్చింగ్ పవర్) మరియు గ్రహణ శక్తి (క్యాచింగ్ పవర్) చాలా అవసరం. ఈ సాధనాలు ఏమీ చేయలేవు అటువంటి సమయం రానున్నది, కేవలం ఆధ్యాత్మిక శక్తి, బాప్‌దాదా ఆజ్ఞ యొక్క ప్రేరణ కార్యం చేయించగలదు అంతే. కనుక స్వయంలో పరిశీలించుకోండి - అటువంటి సమయంలో నా మనస్సు మరియు బుద్ధిలో బాప్‌దాదా యొక్క ప్రేరణ రాగలదా? దీని కొరకు చాలాకాలం యొక్క అభ్యాసం కావాలి. దీనికి సాధనం - మనస్సు మరియు బుద్ధి సదా స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉండాలి, సదా ఉండాలి, అప్పుడప్పుడు కాదు. ఇప్పుడు అసలు ఆటకి ముందు జరిగే ఆటలు ఇవన్నీ (రిహార్సల్స్), కానీ సెకండులో ఇవే నిజం (రియల్) అయిపోతాయి. మనస్సులో కానీ, బుద్ధిలో కానీ ఏ ఆత్మ గురించి అయినా, ఏ కార్యం గురించి అయినా, మీతో పాటు ఉన్నవారి గురించి లేదా సహయోగి గురించి అయినా కానీ కొంచెం అయినా అశుభం ఉంటే దానిని స్వచ్ఛత మరియు శుభ్రత అని అనరు. అందువలన బాప్‌దాదా దీని గురించి ధ్యాస ఇప్పిస్తున్నారు. రోజంతటిలో పరిశీలించుకోండి - శాంతిశక్తిని ఎంత జమ చేసుకున్నాను? సేవ చేస్తూ కూడా మాటలో శాంతిశక్తి లేకపోతే ఎంతగా సఫలత యొక్క ప్రత్యక్షఫలాన్ని కోరుకున్నారో అంతగా రాదు. శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ ఉంటుంది. సేవ చేయండి కానీ శాంతిశక్తి సంపన్న సేవ చేయండి. దీని ద్వారా మీరు కోరుకున్న దానికంటే ఎక్కువ ఫలితం వస్తుంది. మాటిమాటికి పరిశీలించుకోండి. రోజురోజుకీ ఎవరు ఎక్కడ సేవ చేస్తున్నా కానీ మంచిగా చేస్తున్నారు కానీ స్వయంలో శాంతిశక్తిని జమ చేసుకునే మరియు పరివర్తన చేసుకునే విషయంపై మరింత ధ్యాస పెట్టండి. విశ్వపరివర్తకులుగా ఆఖరుకి ఎవరు నిమిత్తమవుతారు? అని ప్రపంచమంతా ఎదురుచూస్తుంది. ఎందుకంటే రోజురోజుకీ దు:ఖం మరియు అశాంతి పెరిగిపోతున్నాయి మరియు పెరగవలసిందే. భక్తులు తమ ఇష్టదేవతను జ్ఞాపకం చేస్తున్నారు, కొందరు అతిలోకి వెళ్ళిపోయి అలజడితో బ్రతుకుతున్నారు. ధర్మ గురువుల వైపు దృష్టి వెళ్తుంది. మరియు వైజ్ఞానికులు కూడా ఎలా చేయాలి ?ఇలా ఎంత వరకు జరుగుతుంది అని ఆలోచిస్తున్నారు. వీరందరికీ జవాబుని ఇచ్చేవారు ఎవరు? అందరి హృదయాలలో పిలుపు ఏమిటంటే స్వర్ణిమ ఉదయం ఆఖరుకి ఎప్పుడు రానున్నది? మీరందరు తీసుకువచ్చేవారే కదా? అవునా? మేము నిమిత్తం అని భావించేవారు

Created by Universal Document Converter

చేతులెత్తండి! మీరందరు నిమిత్తులా ! మంచిది! ఇంతమంది నిమిత్తులు అయితే ఎంత సమయంలో జరిగిపోవాలి? మీరందరు కూడా సంతోషిస్తున్నారు మరియు బాబా కూడా సంతోషిస్తున్నారు. అందరికీ ఈ స్వర్ణిమ అవకాశం స్వర్ణిమంగా ప్రాప్తిస్తుంది.

సేవ కొరకు లేదా సమస్యలను పరిష్కరించుకునేటందుకు పరస్పరం మీటింగ్‌లు ఎలా అయితే పెట్టుకుంటున్నారో అదేవిధంగా దీని గురించి కూడా మీటింగ్ పెట్టుకోండి, ప్లాన్ తయారు చేయండి. స్మృతి మరియు సేవ. స్మృతి అంటే శాంతి శక్తి; అది ఎప్పుడు మీకు ప్రాప్తిసుంది అంటే మీరు ఉన్నత (టాప్) స్థితిలో ఉన్నప్పుడు. ఏదైనా ఉన్నత స్థానంలో నిల్చుంటే అన్నీ ఎంత స్పష్టంగా కనిపిస్తాయి! అదేవిధంగా మీ స్థితి కూడా ఉన్నతంగా ఉండాలి. అన్నింటికంటే ఉన్నతమైన స్థానం ఏది? పరంధామం, అందువలన బాప్‌దాదా చెప్తున్నారు – సేవ చేశారు, తిరిగి మరలా ఉన్నత స్థితిలో బాబాతో పాటు కూర్చోండి. అలసిపోయినప్పుడు 5 నిమిషాలు ఎక్కడైనా శాంతిగా కూర్చుంటే తేడా కనిపిస్తుంది కదా! అదేవిధంగా మధ్యమధ్యలో వచ్చేసి బాబాతో పాటు కూర్చోండి. రెండవ ఉన్నత స్థానం ఏమిటంటే సృష్టిచక్రాన్ని చూడండి; సృష్టిచక్రంలో అన్నింటికంటే ఉన్నత స్థానం ఏది? సంగమయుగంలో ముల్లు పైకి ఉన్నట్లు చూపిస్తారు కదా! క్రిందకి వచ్చారు, సేవ చేశారు తిరిగి ఉన్నత స్థానానికి వెళ్ళిపోండి. ఏమి చేయాలో, అర్థమైందా! సమయం మిమ్మల్ని పిలుస్తుందా లేదా మీరు సమయాన్ని సమీపంగా తీసుకువస్తున్నారా? రచయిత ఎవరు? కనుక పరస్పరం ఇటువంటి ప్లాన్ తయారు చేయండి. మంచిది.

బాబా! నీవు రావలసిందే అని పిల్లలు అన్నారు, అలాగే! అని బాబా అన్నారు. అదేవిధంగా ఒకరికొకరు విషయాలను, స్వభావాన్ని, వృత్తిని అర్థం చేసుకుంటూ, అలాగే, సరే అనటం ద్వారా సంఘటనా శక్తి మరియు శాంతి జ్వాల ప్రజ్వరిల్లుతుంది. జ్వాలాముఖిని చూశారు కదా! ఈ సంఘటనాశక్తి శాంతి జ్వాలను ప్రజ్వలింపచేస్తుంది. మంచిది.

**నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారి మరియు విశ్వ రాజ్య సింహాసనాధికారులకి, సదా స్వయం యొక్క శాంతిశక్తిని పెంపొందించుకుంటూ ఇతరులకు కూడా ముందుకి వెళ్ళే ఉత్సాహ, ఉల్లాసాలను ఇచ్చేవారికి, సదా సంతోషంగా ఉండేవారికి మరియు సంతోషాన్ని బహుమతిగా ఇచ్చేవారికి నలువైపుల ఉన్న అదృష్ట మరియు ప్రియమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, ఆశీర్వాదాలు మరియు నమస్తే.**

## ప్రశ్నలు

1. వర్తమాన సమయంలో ఏ శక్తి విశ్వ పరివర్తన చేయగలదు?
2. ప్రమాదకర సమయంలో బాబా యొక్క ప్రేరణ లభించాలంటే ఏ సాధనం అవసరం?
3. శాంతిశక్తి ఏ అభ్యాసం ద్వారా ప్రాప్తిస్తుంది?

Created by Universal Document Converter

# సంగమయుగం యొక్క బ్యాంక్‌లో శాంతిశక్తి మరియు శ్రేష్ఠకర్మను జమ చేసుకోండి, శివమంత్రం ద్వారా నాది అనే దానిని పరివర్తన చేసుకోండి .... 5-3-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల స్నేహాన్ని చూస్తున్నారు. మీరందరు స్నేహమనే విమానంలో ఇక్కడకు చేరుకున్నారు. ఈ స్నేహమనే విమానం చాలా సహజంగా స్నేహి దగ్గరకు చేరుస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు - ఈరోజు విశేషంగా లవలీన ఆత్మలందరు పరమాత్మ ప్రేమ అనే ఊయలలో ఊగుతున్నారు. బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న పిల్లల స్నేహంలో ఇమిడి ఉన్నారు. ఈ పరమాత్మ స్నేహం బాబా సమానంగా అశరీరీగా సహజంగా తయారు చేస్తుంది. వ్యక్తభావానికి అతీతంగా అవ్యక్తస్థితిలో, అవ్యక్త స్వరూపంలో సహజంగా స్థితులు చేస్తుంది. బాప్‌దాదా కూడా ప్రతి బిడ్డను సమాన స్థితిలో చూసి హర్షిస్తున్నారు.

ఈరోజు పిల్లలందరు శివరాత్రి, శివజయంతి అంటే బాబా మరియు తమ పుట్టినరోజుని జరుపుకునేటందుకు వచ్చారు. బాప్‌దాదాలు ఇద్దరు కూడా తమ,తమ వతనాల నుండి పిల్లల పుట్టినరోజు జరిపేటందుకు వచ్చారు. మొత్తం కల్పంలో బాబా మరియు మీ యొక్క ఈ పుట్టినరోజు అతీతమైనది మరియు చాలా ప్రియమైనది. మొత్తం కల్పంలో పరమాత్మ ఎవరి పుట్టినరోజు జరపరు, ఆత్మలు ఆత్మల పుట్టినరోజు జరుపుతారు కానీ ఈ అలౌకిక పుట్టినరోజు ఆత్మలైన మీకు స్వయం పరమాత్మ జరుపుతున్నారు మరియు ఈ జన్మ యొక్క విశేషత కూడా అలౌకికమైనది. ఇది మొత్తం కల్పంలో ఉండదు. తండ్రి మరియు పిల్లలకు ఒకే రోజు పుట్టినరోజు జరుగుతుంది అని ఎప్పుడు వినలేదు. తండ్రి మరియు పిల్లల పుట్టినరోజు ఒకటే అవ్వటం ఇదే ఈ జన్మదినం యొక్క గొప్పతనం. మీరందరు బాబాతో పాటు జరుపుకుంటున్నారు. ఈ జన్మదినాన్ని శివజయంతి అని కూడా అంటారు మరియు శివరాత్రి అని కూడా అంటారు. జన్మతో పాటు కర్తవ్యానికి కూడా స్మృతిచిహ్నం ఉంది. అంధకారం తొలగించి, ప్రకాశాన్ని ఇస్తున్న దానికి స్మృతిచిహ్నం తయారయ్యింది. ఇలా బాబాతో పాటు అలౌకిక జన్మదినం జరుపుకునే భాగ్యవాన్ ఆత్మలు కనుక బాబా పిల్లలకు ఈ దివ్యజన్మ యొక్క కోటానుకోట్ల శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు, ఆశీర్వాదాలు కూడా ఇస్తున్నారు మరియు మనస్ఫూర్వక ప్రియస్మృతులు కూడా ఇస్తున్నారు. శుభాకాంక్షలు, కోటానుకోట్ల శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

భక్తులు కూడా ఈ ఉత్సవాన్ని చాలా భావనతో మరియు ప్రేమతో జరుపుకుంటారు. మీరు ఈ శ్రేష్ఠజన్మలో శ్రేష్ఠ అలౌకిక కర్మ చేసారు మరియు ఇప్పుడు కూడా చేస్తున్నారు దానిని వారు స్మృతిచిహ్నా రూపంలో అల్పకాలికంగా అల్పసమయం జరుపుకుంటున్నారు కానీ భక్తులది కూడా అద్భుతమే. స్మృతిచిహ్నం జరుపుకునేవారిని,స్మృతిచిహ్నం తయారుచేసేవారిని కూడా చూడండి ఎంత అద్భుతమో! కాపీ చేయుటంలో కూడా తెలివైనవారు ఎందు కంటే మీ భక్తులే కదా! మీ శ్రేష్ఠతకు ఫలం ఆ స్మృతిచిహ్నం తయారు చేసేవారికి కూడా వరదాన రూపంలో లభించింది. మీరు ఒక జన్మ కొరకు ఒకేసారి సంపూర్ణపవిత్రత యొక్క వ్రతం తీసుకుంటున్నారు. అది వారు కాపీ చేసి ఒక రోజు కొరకు పవిత్రత యొక్క వ్రతం పెట్టుకుంటున్నారు. మీరు జన్మంతా పవిత్ర ఆహారం యొక్క వ్రతం పెట్టుకుంటున్నారు మరియు వారు ఒక రోజు పెట్టుకుంటున్నారు. ఈరోజు

Created by Universal Document Converter

బాప్‌దాదా అమృతవేళ చూసారు, మీ భక్తులు కూడా తక్కువేమీ కాదు. వారి విశేషత కూడా బావుంది. మీరు మొత్తం జన్మంతా పక్కా వ్రతం తీసుకున్నారు, ఆహారవ్యవహారాల వ్రతం, మనస్సులో సంకల్పాల వ్రతం, మాట, కర్మ, సంబంధ, సంపర్కాలలోకి వస్తూ కర్మలో మొత్తం జన్మంతా పవిత్రంగా ఉండేలా పక్కా వ్రతం తీసుకున్నారా? లేదా కొద్దికొద్దిగా తీసుకున్నారా? పవిత్రత అనేది బ్రాహ్మణ జీవితానికి ఆధారం. పూజ్యులుగా అయ్యేటందుకు ఆధారం. శ్రేష్టప్రాప్తికి ఆధారం. భాగ్యవాన్ ఆత్మలు ఎవరైతే ఇక్కడకు వచ్చారో వారందరు పరిశీలించుకోండి - పవిత్రంగా అయ్యే ఈ జన్మ యొక్క ఉత్సవంలో నాలుగు వైపుల నుండి అంటే పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యవ్రతమే కాదు కానీ మనసా- వాచా- కర్మణా- సంబంధ, సంపర్కంలో కూడా పవిత్రత ఉండాలి. ఈ వ్రతం పక్కాగా తీసుకున్నారా? తీసుకున్నారా? ఎవరైతే పక్కాగా, కచ్చాగా కాదు అటువంటి వారు చేతులెత్తండి! పక్కాయేనా, పక్కాయేనా? పక్కాయేనా? ఎంత పక్కాగా ఉన్నారు? ఎవరైనా కదిలిస్తే కదిలిపోతారా? కదిలిపోతారా? కదలరా? అప్పుడప్పుడు మాయ వస్తుంది కదా లేదా మాయకు వీడ్కోలు ఇచ్చేసారా? లేదా అప్పుడప్పుడు రావటానికి అవకాశం ఇస్తున్నారా! పక్కావ్రతం తీసుకున్నారా? అనేది పరిశీలించుకోండి. సదాకాలికంగా వ్రతం తీసుకున్నారా? లేదా అప్పుడప్పుడు ఉండేవిధంగా వ్రతం తీసుకున్నారా? అప్పుడప్పుడు కొద్దిగా, అప్పుడప్పుడు చాలా, అప్పుడప్పుడు పక్కాగా, అప్పుడప్పుడు కచ్చాగా ఇలా లేరు కదా! ఎందుకంటే బాప్‌దాదాపై ప్రేమలో అయితే అందరు 100 శాతం కంటే ఎక్కువ ఉన్నట్లు అంగీకరిస్తున్నారు. ఒకవేళ బాప్‌దాదా బాబాపై ఎంత ప్రేమ ఉంది? అని అడిగితే అందరు చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో చేతులు ఎత్తుతున్నారు. ప్రేమలో శాతం చాలా మందిలో తక్కువ మందికే ఉంటుంది. ఎలా అయితే ప్రేమలో పాస్ అయ్యారో, చాలా మంది ప్రేమలో పాస్ అయ్యారు అని బాప్‌దాదా కూడా అంగీకరిస్తున్నారు కానీ పవిత్రత వ్రతంలో నాలుగు రూపాలలో మనసా- వాచా- కర్మణా, సంబంధ, సంపర్కంలో సంపూర్ణపవిత్రత వ్రతం నిలుపుకోవటంలో శాతం వచ్చేస్తుంది. ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు, సమానంగా అయ్యే ప్రతిజ్ఞ చేసారు కదా దానిలో ప్రతి పిల్లవాని ముఖంలో బాబా యొక్క మూర్తి కనిపించాలి. ప్రతి ఒకరి మాట బాబా సమానంగా ఉండాలి, బాప్‌దాదా యొక్క మాట వరదానరూపంగా అవుతుంది కనుక మీరందరు ఇది పరిశీలన చేసుకోండి, మా ముఖంలో బాప్‌దాదా యొక్క మూర్తి కనిపిస్తుందా? బాబా యొక్క మూర్తి ఎలా ఉంటుంది? అన్ని విషయాలలో సంపన్నంగా ఉంటారు. ఇలా ప్రతి బిడ్డ యొక్క నయనాలు మరియు ప్రతి బిడ్డ యొక్క ముఖం బాబా సమానంగా ఉందా? 1. సదా నవ్వుతూ ఉండే ముఖం ఉందా? అప్పుడప్పుడు ఆలోచనలో మునిగి ఉండేవారిగా, అప్పుడప్పుడు వ్యర్థసంకల్పాల ఛాయలో ఉండేవారిగా, అప్పుడప్పుడు ఉదాశీనంగా, అప్పుడప్పుడు శ్రమించేవారిగా ఇలాంటి ముఖం లేదు కదా? సదా గులాబీలా ఉండాలి. అప్పుడప్పుడు వికసించి ఉన్న గులాబీగా ఉన్న ముఖం, అప్పుడప్పుడు వేరేవిధంగా అయిపోకూడదు. ఎందుకంటే బాప్‌దాదా జన్మ తీసుకోగానే చెప్పారు, మాయ మీ శ్రేష్టజీవితాన్ని ఎదుర్కొంటూ ఉంటుంది అని. కానీ మాయ పని రావటం, సదా పవిత్రత యొక్క వ్రతం తీసుకున్న ఆత్మల పని మాయను దూరం నుండే పారద్రోలడం. 2. బాప్‌దాదా చూసారు, కొంతమంది పిల్లలు మాయను దూరం నుండే పారద్రోలటం లేదు, మాయ వస్తుంది, మాయను రానిస్తున్నారు అంటే మాయా ప్రభావంలోకి వచ్చేస్తున్నారు. ఒకవేళ

Created by Universal Document Converter

దూరం నుండే దానిని పారద్రోలకపోతే దానికి వచ్చే అలవాటు అయిపోతుంది ఎందుకంటే అది నన్ను ఇక్కడ కూర్చోనిస్తారు అని తెలుసుకుంటుంది. మాయను కూర్చోపెట్టిన దానికి గుర్తు, మాయ వస్తుంది, మాయ వచ్చింది అని ఆలోచిస్తున్నారు కానీ మరలా ఏమి ఆలోచిస్తున్నారు? ఇప్పుడు కొద్దిమందే సంపూర్ణంగా అయ్యారు, ఎవరూ సంపూర్ణంగా కాలేదు, ఇప్పుడు తయారవుతున్నాము, తయారైపోతాము ఇలా అంటూ ఉంటే మాయకు కూర్చునే అలవాటు అయిపోతుంది. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్నారు, బాబా కూడా ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ బాబా ప్రతి బిడ్డను, చివరి నెంబర్ బిడ్డను కూడా ఎలా చూడాలనుకుంటున్నారు? చివరి నెంబర్ అయినా కానీ బాబాకి ప్రియమైనవారు కదా! బాబా చివరి నెంబర్ బిడ్డను కూడా సదా గులాబీగా, వికసించిన గులాబీగా చూడాలనుకుంటున్నారు. వాడిపోయేవారిగా కాదు. వాడిపోవడానికి కారణం, కొద్దిగా సోమరితనం. అయిపోతుంది, చూస్తాము, చేసేస్తాము, చేరుకుంటాము .... ఈ భాష క్రిందికి తీసుకు వచ్చేస్తుంది. కనుక పరిశీలించుకోండి - ఎంత సమయం గడిచిపోయింది, ఇప్పుడు సమయం యొక్క సమీపత మరియు అకస్మాత్తుగా జరిగే వాటి గురించి బాప్‌దాదా సైగ చేసేసారు, చేయటం కాదు, చేసేసారు. అటువంటి సమయానికి ఎవరెడీగా (తయారుగా) మరియు అలర్ట్‌గా (సంసిద్ధంగా) ఉండాలి. అలర్ట్‌గా ఉండేటందుకు పరిశీలించుకోండి - మా మనస్సు మరియు బుద్ధి సదా స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉన్నాయా? స్వచ్ఛంగా కూడా ఉండాలి మరియు స్పష్టంగా కూడా ఉండాలి. సమయంపై విజయం పొందేటందుకు మనస్సులో, బుద్ధిలో గ్రహణశక్తి మరియు ప్రేరణ పొందే శక్తి రెండు చాలా అవసరం. 3. ఎటువంటి పరిస్థితులు వచ్చినా ఎక్కడో దూరంగా ఉన్నా కానీ స్వచ్ఛమైన మరియు స్పష్టమైన బుద్ధి ఉంటే బాబా యొక్క సైగ, సలహా, శ్రీమతం గ్రహించగలరు. ఇది చేయాలి, ఇది చేయకూడదు అని ప్రేరణ వస్తుంది. అందువలనే బాప్‌దాదా మొదటే చెప్పారు, వర్తమాన సమయంలో మీ వద్ద శాంతిశక్తిని ఎంతగా కావాలంటే అంతగా జమ చేసుకోండి. ఎప్పుడు కావాలంటే, ఎలా కావాలంటే అలా మీ మనస్సు, బుద్ధిని అదుపులో ఉంచుకోండి. స్వప్నంలో కూడా వ్యర్థసంకల్పాలు రాకూడదు, ఇలా మనస్సుని అదుపు చేసుకోండి. అందువలనే మనస్సుని జయించినవారే విశ్వాన్ని జయించగలరు అని అంటారు. ఎలా అయితే స్థూల కర్మేంద్రియం అయిన చేతిని ఎక్కడ కావాలంటే అక్కడ, ఎంత వరకు కావాలంటే అంతవరకు ఆజ్ఞతో నడిపించ గలుగుతున్నారు కదా అలాగే మనస్సు మరియు బుద్ధిని అదుపులో ఉంచుకునే శక్తి ఆత్మలో ప్రతి సమయం ప్రత్యక్షంగా ఉండాలి. యోగం సమయంలో మంచిగా అనుభవం అవ్వటం మరలా కర్మ చేసే సమయంలో, వ్యవహారం చేసే సమయంలో, సంబంధంలోకి వచ్చిన సమయంలో అనుభవం తక్కువ అవ్వకూడదు. పరీక్ష అనేది అకస్మాత్తుగా వస్తుంది ఎందుకంటే అంతిమ ఫలితానికి ముందు కూడా మధ్యమధ్యలో పరీక్షలు వస్తాయి.

ఈ పుట్టినరోజున విశేషంగా ఏమి చేస్తారు? 4. శాంతిశక్తిని ఎంతగా కావాలంటే అంతగా అంటే ఒక సెకనులో మధురమైన శాంతి యొక్క అనుభూతిలో నిమగ్నమవ్వండి ఎందుకంటే విజ్ఞానశక్తి మరియు శాంతిశక్తి. విజ్ఞానశక్తి కూడా అతిలోకి వెళ్ళిపోతుంది. విజ్ఞానంపై శాంతిశక్తి విజయం పొందుతుంది. శాంతిశక్తి ద్వారా దూరంగా కూర్చున్న ఏ ఆత్మకైనా సహయోగం ఇస్తున్నారు, శక్తిని కూడా ఇస్తున్నారు మరియు భ్రమించే మనస్సుని శాంతి చేస్తున్నారు. బ్రహ్మాబాబాను చూసారు

Created by Universal Document Converter

కదా, ఎవరైనా అనన్యమైన పిల్లలు కొద్దిగా అలజడిగా ఉన్నా లేదా శారీరక కర్మలఖాతాతో ఉన్నా ఉదయమే లేచి ఆ పిల్లలకు శక్తినిచ్చేవారు మరియు వారు అనుభవం చేసుకునేవారు. అలాగే అంతిమంలో ఈ శాంతిసేవ యొక్క సహయోగం చేయవలసి ఉంటుంది. పరిస్థితులనుసారంగా ఇది చాలా ధ్యాసలో ఉంచుకోండి. శాంతిశక్తి మరియు మీ శ్రేష్ఠకర్మల యొక్క శక్తి జమ చేసుకునే బ్యాంక్ ఇప్పుడే తెరవబడుతుంది, ఇక ఏ జన్మలో జమ చేసుకునే బ్యాంక్ ఉండదు. ఒకవేళ ఇప్పుడు  జమ చేసుకోకపోతే ఇక జమ చేసుకునే బ్యాంకే లేకపోతే దేనిలో జమ చేసుకుంటారు! అందువలనే జమాశక్తిని ఎంతగా సంపాదించుకోవాలనుకుంటున్నారో అంతగా సంపాదించుకోండి. ప్రజలు కూడా ఏది చేయాలనుకుంటున్నారో అది ఇప్పుడే చేయండి అంటున్నారు. ఏది ఆలోచించాలనుకుంటున్నారో అది ఇప్పుడే ఆలోచించండి. ఇప్పుడు ఏదైతే ఆలోచిస్తున్నారో ఆ ఆలోచన ఆలోచన రూపంలోనే ఉండిపోతుంది కానీ ఎప్పుడైతే సమయం యొక్క సమీపత దగ్గరగా వస్తుందో అప్పుడు ఈ ఆలోచన పశ్చాత్తాప  రూపంలో  మారిపోతుంది. ఇది చేస్తున్నాను, ఇది చేయాలి...... అనే ఈ ఆలోచన ఉండదు, అది పశ్చాత్తాప రూపంలోకి మారిపోతుంది. అందువలన బాప్‌దాదా ముందే సైగ చేస్తున్నారు. ఏది జరిగినా కానీ ఒక సెకనులో శాంతిలోకి వెళ్ళిపోండి. ఈ పురుషార్థం చేయటం లేదా! ఇప్పుడు జమ చేసుకునే పురుషార్థం చేస్తున్నారా!

బాప్‌దాదాకి పిల్లలపై స్నేహం ఉంది కనుక బాప్‌దాదా ప్రతి బిడ్డను వెంట తీసుకువెళ్ళాలి అనుకుంటున్నారు. వెంట ఉంటాను, వెంట నడుస్తాను ...... ఈ ప్రతిజ్ఞ నిలుపుకునేటందుకు, సమానంగా అయినవారే వెంట వెళ్తారు. చెప్పాను కదా – డబల్‌విదేశీయులకు చేతిలో చేయి వేసి నడవటం ఇష్టం కనుక శ్రీమతమనే చేతిలో చేయి ఉండాలి, బాబా యొక్క శ్రీమతమే మీ మతం; చేతిలో చేయి వేయటం అంటే ఇదే. మంచిది, ఈరోజు పుట్టినరోజు పండుగ జరుపుకునేటందుకు వచ్చారు నా పిల్లలు! అని బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంది, బాబాకి గర్వంగా కూడా ఉంది, నా పిల్లలు  బుద్ధి సదా ఉత్సాహంలో ఉంటూ ఉత్సవాన్ని జరుపుకుంటూ ఉంటారు అని. ప్రతి రోజు ఉత్సవం జరుపుకుంటున్నారా లేదా విశేషమైన రోజుల్లోనే జరుపు కుంటున్నారా? సంగమయుగమే ఉత్సవం యొక్క యుగం. సంగమయుగంలా ఇక ఏ యుగాలు ఉండవు. మేము సమానంగా అవ్వవలసిందే అని అందరికీ ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి కదా! ఉన్నాయా? తయారవ్వవలసిందే అంటారా లేదా చూస్తాము, తయారవుతాము, చేస్తాము అని అంటారా? ఎవరైతే తయారవ్వవలసిందే అనుకుంటున్నారో వారు చేతులెత్తండి! తయారవ్వవలసిందే, త్యాగం చేయవలసి ఉంటుంది, తపస్సు చేయవలసి ఉంటుంది. ఏది త్యాగం చేయవలసి వచ్చినా తయారేనా? అన్నింటికంటే ఉన్నతమైన త్యాగం ఏమిటి? త్యాగం చేయటంలో అన్నింటికంటే ముఖ్యంగా ఒక మాట విఘ్నం వేస్తుంది. త్యాగము, తపస్సు, వైరాగ్యము అంటే అనంతమైన వైరాగ్యం ఉండాలి. దీనిలో ఒకే మాట విఘ్నం వేస్తుంది, అది తెలుసు. ఆ ఒక మాట ఏమిటి? నేను, దేహాభిమానంతో కూడిన నేను అనే మాట. అందువలన బాప్‌దాదా చెప్పారు, ఎప్పుడైనా నాది అనే మాట వస్తే ఏమి జ్ఞాపకం వస్తుంది? నా బాబా, నా బాబా అని వస్తుంది కదా! భలే మనవారు ఎవరైనా చేసినా  కానీ మొదట నాది అనే మాట రాగానే బాబా అనే మాట రావటం అలవాటు అయిపోయింది కదా! ఎలా అయితే నా బాబా అనే మాట మర్చిపోవటం లేదో, ఎప్పుడైనా ఎవరైనా నావారు అని వచ్చినా బాబా అనే మాటే వస్తుంది. అలాగే నేను అనే మాట

Created by Universal Document Converter

వచ్చినప్పుడు మొదట ఆత్మ జ్ఞాపకం రావాలి. నేనెవరు, ఆత్మ కదా! నేను మరియు నాది, ఈ మాటలు హద్దు నుండి బేహద్‌గా అయిపోవాలి. అవుతాయా? అవుతాయా? భుజాలు కదపండి. నేను అనే మాట రాగానే వెంటనే ఆత్మ అని రావాలి ఇది అలవాటు చేసుకోండి. మరియు ఎప్పుడైతే నాది అనేది వస్తుందో అప్పుడు ఒక మాట జ్ఞాపకం రావాలి – చేయించేవారు ఎవరు? చేసచేయించే బాబా చేయిస్తున్నారు.చేసే సమయంలో చేయించే బాబా స్మృతి సదా ఉండాలి. అప్పుడిక నాది అనేది రాదు. నా ఆలోచన, నా కర్తవ్యం, ఇలా కర్తవ్యం యొక్క నషా కూడా ఉంటుంది కదా! మీ కర్తవ్యమే... కానీ ఆ డ్యూటీ ఇచ్చిన దాత ఎవరు? ఈ బాధ్యతలు ప్రభువు ఇచ్చిన ప్రసాదం. ప్రభు ప్రసాదాన్ని నాది అనుకోవటం బావుంటుందా ఆలోచించండి?

ఇప్పుడిక బాప్‌దాదా రావటానికి చివరిగా రెండు మిలనాలు ఉన్నాయి. ఇక ఒక నెల సీజన్ ఉందనుకోండి, ఈ సంవత్సరం యొక్క సీజన్ యొక్క అంతిమంలో బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో తెలుసా? ఎవరెడిగా ఉన్నారా లేదా ఆలోచించాల్సి ఉంటుందా? మధువనానికి వచ్చినా లేదా రాకపోయినా కానీ ప్రతి స్థానం నుండి బాప్‌దాదా ఫలితం రావాలని కోరుకుంటున్నారు. ఈ ఒక నెల స్వతహా సంస్కారంగా చేసుకోండి, ఎందుకంటే స్వతహాగా తయారైన సంస్కారం త్వరగా మారదు. స్వతహా సంస్కారం ఏమిటో చెప్పాను కదా – 5. సదా మీ ముఖం ద్వారా బాబా యొక్క గుణాలు కనిపించాలి, నడవడికలో బాబా యొక్క శ్రీమతం కనిపించాలి, సదా నవ్వుతూ ఉండే ముఖం ఉండాలి, సదా సంతుష్టంగా ఉంటూ మరియు ఇతరులను సంతుష్టం చేసే వ్యవహారం ఉండాలి, ప్రతి కర్మలో, కర్మ మరియు యోగం యొక్క సమానత ఉండాలి. కొంతమంది పిల్లలు బాప్‌దాదాకి చాలా మంచి, మంచి విషయాలు చెప్తున్నారు, ఏమి చెప్తున్నారో చెప్పమంటారా? బాబా అర్ధం చేసుకోండి, నా సంస్కారమే ఇది, ఇంకేమీ లేదు, నా సంస్కారమే అంత అంటున్నారు. ఇప్పుడిక బాప్‌దాదా ఏమంటారు? అది మీ సంస్కారమా? నా మాటే అంత, కొంతమంది అంటున్నారు – నాకు క్రోధం లేదు, నా మాటే కొంచెం పెద్దగా ఉంటుంది, కొంచెం గట్టిగా మాట్లాడతాను అంతే, కోపం లేదు కానీ గట్టిగా మాట్లాడాను అంతే అంటున్నారు ఇలా చాలా మధురాతి,మధుర విషయాలు చెప్తున్నారు. బాప్‌దాదా చెప్తున్నారు, మీరు దేనినైతే నా సంస్కారం అంటున్నారో దానిని నాది అనటమే తప్పు. అది రావణుని సంస్కారమా లేదా మీ సంస్కారమా? మీ సంస్కారం అనేది అనాది, ఆది, పూజ్యకాలంలో ఉండే స్వతహా సంస్కారం. రావణుని వస్తువుని నాది, నాది అంటున్నారు కదా అందువలనే అది వెళ్ళటంలేదు. పరాయి వస్తువుని మీదిగా చేసుకుని ఉంచుకున్నారు కదా, ఎవరైనా పరాయి వస్తువుని తమ దగ్గర జాగ్రత్త చేయటం, దాచి ఉంచటం చేస్తే బావుంటుందా? మరి రావణుని సంస్కారాన్ని, పరాయి సంస్కారాన్ని నాది అని ఎందుకు అంటున్నారు? చాలా నషాతో నా దోషమేమీ లేదు, నా సంస్కారమే అంత అని చెప్తున్నారు.బాప్‌దాదాని కూడా సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు ఈ సమాప్తి సమారోహం చేస్తారా? _చేస్తారా? చేస్తారా? చూసుకోండి, హృదయపూర్వకంగా చెప్పండి, మనస్సుతో చేయండి, ఎక్కడ మనస్సు ఉంటుందో అక్కడ అన్నీ జరుగుతాయి. ఇది నా సంస్కారం కాదు అని మనస్సుతో అంగీకరించండి. అది ఇతరుల వస్తువు, అది ఉంచుకోకూడదు. మీరు మరజీవ అయిపోయారు కదా? మీది బ్రాహ్మణ సంస్కారమా లేదా పాత సంస్కారమా? బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అర్ధమైందా? భలే మనోరంజనంగా చేసుకోండి, నాట్యం చేయండి,

Created by Universal Document Converter

ఆడుకోండి.....కానీ. అన్నీ చేస్తూ కూడా బాబా సమానంగా అవ్వవలసిందే. సమానంగా అవ్వకుండా బాబా వెంట ఎలా వెళ్తారు! కస్టమ్‌లో, ధర్మరాజుపురిలో ఆగవలసి ఉంటుంది, వెంట వెళ్ళలేరు. దాదీలు చెప్పండి, ఒక నెల ఫలితం చూస్తారా! చూస్తారా? చూస్తారా చెప్పండి? చూస్తారా? ఒక నెల ధ్యాస పెట్టుకుంటారు. ఒక నెల ధ్యాస పెట్టుకుంటే అది స్వతహా సంస్కారం అయిపోతుంది. నెలలో ఒక రోజు కూడా వదలకూడదు. దాదీలు మంచి బాధ్యత తీసుకుంటున్నారు. అందరు కలిసి ఒకరి పట్ల ఒకరు శుభభావన, శుభకామన యొక్క చేతిని ఇవ్వండి. ఎవరైనా పడిపోతే వారికి చేయి అందించి ప్రేమతో పైకి లేవదీస్తారు కదా అలాగే శుభభావన మరియు శుభకామన అనే చేతిని ఒకరికొకరు సహయోగంగా ఇచ్చుకుని ముందుకు వెళ్తూ ఉండండి. బావుందా? మీరు తక్కువగా పరిశీలన చేసుకుంటున్నారు, అయిపోయిన తర్వాత పరిశీలన చేసుకుంటున్నారు. అంటే అది అయిపోయింది కదా! మొదట ఆలోచించండి, తర్వాత చేయండి. మొదట చేసి తర్వాత ఆలోచించడం కాదు. చేయాల్సిందే.

డబల్ విదేశీయులు ఏమనుకుంటున్నారు? చేస్తారా? చేస్తారా? డబల్ విదేశీయులు చేస్తారా? చాలా మంచిది. డబల్ విదేశీయులు కనుక ఉదా హరణగా అయితే బాప్‌దాదా చాలా-చాలా ఆశీర్వాదాల వర్షం కురిపిస్తారు. డబల్ విదేశీయులు ఏమి ఆలోచించారు? ఉదాహరణగా అవుతారా? అవుతాము అంటే రెండు చేతులు ఎత్తండి! అద్భుతం, బాప్‌దాదా డబల్ విదేశీయులకు ఇప్పటినుండే ఉత్సాహ, ఉల్లాసాల యొక్క ఆశీర్వాదాలు ఇస్తున్నారు. భారతవాసీయులు కూడా తక్కువ కాదు. వారు కూడా లోలోపల ఆలోచించు కుంటున్నారు. చేసే చూపిస్తాము అని ఆలోచించు కుంటున్నారు. భారతవాసీ యులు బావున్నారు కదా! చూడండి, భారతవాసీయులు ఏది చేయలేరు? భారతవాసీయులే బాబాను పై నుండి క్రిందికి తీసుకువచ్చారు. భారత వాసీయులు అద్భుతం చేసారు కదా! దాని ముందు ఇక గొప్ప విషయం ఏముంది! మంచిది, ఎవరైతే బాబాతో మరియు దాదీతో చాలా,చాలా ప్రేమ ఉంది అంటారో వారు చేతులెత్తండి? ప్రేమ ఉంది, మంచిది. ఎంత ప్రేమ ఉంది. ఇప్పుడు మీ అందరి మనస్సు ఏమి పాట పాడుతుంది? ఇంత ప్రేమ ఇచ్చేవారు ఎవరు? అని. ఎంతగా పిల్లలు బాబాని ప్రేమిస్తారో అంతగా బాబా పిల్లలను ప్రేమిస్తారు. ఇంత ప్రేమ ఎవరైనా ఇస్తారా! ప్రేమ ముందు ఈ వదలడం కూడా ఏమీ ఉండదు, ఇది పొందడం అంతేకానీ వదలడం కాదు.

బాప్‌దాదా శివమంత్రాన్ని ఉపయోగించి అందరినీ సంపన్నరూపంలో చూడాలను కుంటున్నారు. మీ దగ్గర కూడా శివమంత్రం ఉంది కదా? ఛూ మంత్రం కాదు, శివమంత్రం. శివమంత్రాన్ని ఉపయోగించండి. మరలా ఒకసారి ఆలోచించి, అర్థం చేసుకుని మీ ప్లాన్ మీరే తయారుచేసుకోండి. తయారుచేసి ఇస్తే, ఇలా అయ్యింది, ఇలా అయ్యింది...... అని సాకులు చెప్తున్నారు కనుక మీ ప్లాన్ మీరే తయారుచేసుకోండి. ఈరోజు బాబా యొక్క పుట్టినరోజు జరుపుకుంటున్నారు కదా, పుట్టినరోజున ఏమి చేస్తారు? ఏదోక బహుమతి ఇస్తారు. ఇస్తారు కదా? బాబాకి ఏ బహుమతి ఇస్తారు? బాబా ఏది చెప్పారో అది చేసి చూపించడమే బాబాకి బహుమతి ఇవ్వటం. మరియు బాప్‌దాదా కూడా మీ అందరికీ బహుమతి ఇస్తున్నారు. మీది కూడా పుట్టినరోజే కదా కనుక బాబా ఏమి బహుమతి ఇస్తున్నారు? ఏది కావాలంటే అది తీసుకుంటున్నారు ఇది పక్కాయే. విశేషంగా వరదానం తీసుకుంటున్నారు, కానీ ఆ వరదానం

Created by Universal Document Converter

ఎప్పుడు ఉపయోగపడుతుంది అంటే ఆ వరదానాన్ని రోజూ అమృతవేళ రివైజ్ చేసుకోవాలి. బహుమతిని రివైజ్ చేసుకుంటారు కదా! 6. బాప్‌దాదా ఇదే బహుమతి ఇస్తున్నారు – ధైర్యమనే ఒక అడుగు ఎప్పుడు వదలకండి, బాబా వేల అడుగుల సహాయం ఇస్తారు. బాబా సహాయం చేస్తారా, లేదా చూస్తాము అని బాబాకి పరీక్ష పెట్టకండి. బాబా బంధించబడి ఉన్నారు. మీరు కూడా బంధించబడి ఉన్నారు, బాబా కూడా బంధించబడి ఉన్నారు. కనుక ఈ బహుమతిని రోజూ మాటిమాటికి చూసుకుంటూ ఉండాలి. ఎవరైనా గొప్ప బహుమతి ఇస్తే చాలా బావుంది, చాలా బావుంది అని దానిని మాటిమాటికి చూసుకుంటారు కదా! అలాగే రోజూ అమృతవేళ బాబా ఇచ్చిన బహుమతిని చూసుకోవాలి మరియు కర్మ చేస్తూ కర్మయోగి జీవితంలో కూడా మధ్యమధ్యలో రివైజ్ చేసుకోవాలి. మంచిది, బహుమతి తీసుకున్నారు, బహుమతి ఇచ్చారు. మంచిది.

బాప్‌దాదా నలువైపుల పిల్లలను చూస్తున్నారు, అందరు తమ, తమ చిన్న గుడిసెలలో, స్క్రీన్‌లో చూస్తున్నారు, ఎదురుగా కనిపిస్తుంది. ఎవరైతే రాలేదో వారందరికీ బాప్‌దాదా ఈ బహుమతి ఇస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు, అందరు పగలు అయినా, రాత్రి అయినా సమయం తేడా ఉంటుంది కానీ ప్రేమ అనేది అందరిచే జాగరణ చేయిస్తుంది. కార్డు పంపించినా, పంపించక పోయినా, ఈ మెయిల్ పంపించినా, పంపించక పోయినా కానీ అందరి మనస్సు యొక్క సంకల్పం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంది. ఉత్సాహంలో నాట్యం చేయటం కూడా బాప్‌దాదా చూస్తున్నారు. ఎవరు, ఎక్కడ ఉన్నా మీ ప్రియస్మృతులు చేరకపోవటం అనేది లేదు. అందరి ప్రియస్మృతులు అందాయి మరియు తిరిగి బాప్‌దాదా బదులుగా సదా ఉత్సాహ, ఉల్లాసాలతో ఉత్సవం జరుపుకుంటూ ఉండండి అని చెప్తున్నారు. ఇప్పుడు బాప్‌దాదా ఏ వ్యాయామం చేయించాలను కుంటున్నారు? ఒక సెకనులో శాంతిశక్తి యొక్క స్వరూపంగా అయిపోండి. ఏకాగ్రబుద్ధి, ఏకాగ్ర మనస్సు ఉండాలి. మొత్తం రోజుంతటిలో మధ్యమధ్యలో సమయం తీసి ఈ అభ్యాసం చేయండి. శాంతి యొక్క సంకల్పం చేయగానే స్వరూపంగా అయిపోవాలి. దీని కొరకు సమయం అవసరం లేదు. ఒక సెకను శాంతి యొక్క అభ్యాసం చేయండి. మంచిది.

**నలువైపుల ఉన్న జన్మదిన ఉత్సవాన్ని జరుపుకునే భాగ్యవాన్ ఆత్మలకు, సదా ఉత్సాహంలో ఉంటూ సంగమయుగం యొక్క ఉత్సవాన్ని జరుపుకునే వారికి, ఇలా ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలతో ఎగిరే పిల్లలకు, సదా మనస్సు, బుద్ధిని ఏకాగ్రంగా అనుభవం చేసుకునే మహావీర్ పిల్లలకు, సదా సమానంగా అయ్యే ఉత్సాహాన్ని సాకారంలోకి తీసుకువచ్చి తండ్రిని అనుసరించే పిల్లలకు, సదా ఒకరికొకరు, స్నేహం, సహయోగం, ధైర్యం ఇచ్చుకుని, బాబా ద్వారా సహాయం యొక్క వరదానం ఇప్పించే వరదాని పిల్లలకు, మహాదాని పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు పదమ, పదమ, పదమ, పదమ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.**

ప్రశ్నలు

**1.** మన ముఖం సదా ఏవిధంగా ఉండాలి?

**2.** పిల్లలు మాయను ఏవిధంగా మర్యాద చేస్తున్నారు?

**3.** బాబా సైగ, సలహా లేదా శ్రీమతం గ్రహించాలంటే ఏమి అవసరం?

**4.** ఏ అయిదు విషయాలను నెలరోజులు అభ్యాసం చేయమని చెప్పారు?

**5.** జన్మదినకానుకగా బాబా మనకి ఇచ్చిన బహుమతి ఏమిటి?

Created by Universal Document Converter

బాప్‌దాదా తన చేతులతో జెండా ఎగురవేసారు మరియు పిల్లలందరికీ
శివజయంతి యొక్క శుభాకాంక్షలు ఇచ్చారు -

ఈరోజు ఈ హాల్‌లో ఈ జెండా ఎగురవేసారు కానీ ఇప్పుడు ఆ రోజు కూడా రానున్నది, రావల్సిందే, మొత్తం విశ్వంలో ప్రతి స్థానంలో ఈ జెండా ఎగురవేసే పండుగ జరుగుతుంది మరియు అందరి ఆత్మల హృదయం నుండి ఈ పాట స్వతహాగా వస్తుంది - మా బాబా వచ్చేసారు! మా యొక్క ముక్తిదాత, వరదాత బాబా వచ్చేసారు! మొత్తం ప్రపంచంలో అందరి హృదయాల నుండి స్వతహాగా ఈ పాట రావటం ప్రారంభం అవుతుంది. మీ హృదయంలో ఈ పాట ఉంది కదా! వచ్చేసారు, లభించింది, వరదానం లభించింది, ఆశీర్వాదాలు లభించాయి, ఎలా అయితే ఈ జెండా మీ అందరి హృదయాలలో ఎగురుతుందో అలాగే విశ్వాత్మల హృదయంలో కూడా ఎగరవలసిందే. వారసత్వం యొక్క ప్రాప్తినైతే పొందలేరు కానీ ఓహో ప్రభు! ఆహా ప్రభు! మీరు వచ్చేసారు అనే ఈ పాట పాడవలసిందే. చాలా బావుంది, మీ అందరికీ భాగ్యం, బాబాతో కలిసి జెండా ఎగురవేస్తున్నారు మరియు అన్ని స్థానాల వారు చూస్తున్నారు. మీరు ఎలా అయితే చూస్తున్నారో అలాగే అక్కడ బాప్‌దాదా కూడా చూస్తున్నారు. ప్రతి స్థానంలో జెండా చూస్తున్నారు. మీ సోదరి, సోదరులు ఇలా తలలు ఊపుతున్నారు.

## కారణం అనే మాటను నివారణగా పరివర్తన చేసుకుని మాస్టర్ ముక్తిదాత అవ్వండి; అందరికీ బాబా సాంగత్యం అనే రంగుని అంటించి సమానంగా అయ్యే హోలీ జరుపుకోండి .... 18-3-08

ఈరోజు సర్వ ఖజానాలకు యజమాని అయిన బాప్‌దాదా నలువైపుల ఉన్న ఖజానాలతో సంపన్నులైన తన యొక్క పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ యొక్క ఖజానాలో ఎన్ని ఖజానాలు జమ అయ్యాయి అనేది చూసి హర్షిస్తున్నారు. ఖజానాలు అయితే అందరికీ ఒకే సమయంలో ఒకని ద్వారా ఒకేవిధంగా లభించాయి అయినా కానీ పిల్లలందరి జమా ఖాతా వేర్వేరుగా ఉంది. ఎందుకంటే సమయప్రమాణంగా బాప్‌దాదా పిల్లందరినీ సర్వ ఖజానాలతో సంపన్నులుగా చూడాలని అనుకుంటున్నారు. ఎందుకంటే ఈ ఖజానాలు ఇప్పటి ఈ ఒక్క జన్మ కొరకే కాదు, ఈ అవినాశి ఖజానాలు అనేక జన్మలు వెంట వచ్చేవి. ఈ సమయంలోని ఖజానాల గురించి పిల్లలందరికీ తెలిసే ఉంటుంది. ఇలా చెప్పటంతో బాప్‌దాదా ఏమేమి ఖజానాలు ఇచ్చారో అవన్నీ ఎదురుగా వచ్చేసాయి. అందరి ఎదురుగా ఖజానాల జాబితా ప్రత్యక్షమైపోయింది కదా! ఎందుకంటే బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - ఖజానాలు అయితే లభించాయి, కానీ వాటిని జమ చేసుకునే విధి ఏమిటి? ఎవరు ఎంత నిమిత్తం మరియు నిర్మానంగా అవుతారో అంతగానే ఖజానాలు జమ అవుతాయి. కనుక పరిశీలించుకోండి - నిమిత్తం మరియు నిర్మాణంగా అయ్యే విధి ద్వారా మా ఖాతాలో ఎన్ని ఖజానాలు జమ అయ్యాయి? ఖజానాలు ఎంత జమ అవుతాయో, ఎంత నిండుగా ఉంటారో అంతగా వారి యొక్క నడవడిక మరియు ముఖం ద్వారా సంపన్న ఆత్మ అనే ఆత్మిక నషా స్వతహాగానే కనిపిస్తుంది. వారి ముఖంలో సదా ఆత్మిక నషా మరియు గర్వం

Created by Universal Document Converter

బాప్‌దాదా తన చేతులతో జెండా ఎగురవేసారు మరియు పిల్లలందరికీ
శివజయంతి యొక్క శుభాకాంక్షలు ఇచ్చారు -

ఈరోజు ఈ హాల్‌లో ఈ జెండా ఎగురవేసారు కానీ ఇప్పుడు ఆ రోజు కూడా రానున్నది, రావల్సిందే, మొత్తం విశ్వంలో ప్రతి స్థానంలో ఈ జెండా ఎగురవేసే పండుగ జరుగుతుంది మరియు అందరి ఆత్మల హృదయం నుండి ఈ పాట స్వతహాగా వస్తుంది - మా బాబా వచ్చేసారు! మా యొక్క ముక్తిదాత, వరదాత బాబా వచ్చేసారు! మొత్తం ప్రపంచంలో అందరి హృదయాల నుండి స్వతహాగా ఈ పాట రావటం ప్రారంభం అవుతుంది. మీ హృదయంలో ఈ పాట ఉంది కదా! వచ్చేసారు, లభించింది, వరదానం లభించింది, ఆశీర్వాదాలు లభించాయి, ఎలా అయితే ఈ జెండా మీ అందరి హృదయాలలో ఎగురుతుందో అలాగే విశ్వాత్మల హృదయంలో కూడా ఎగరవలసిందే. వారసత్వం యొక్క ప్రాప్తినైతే పొందలేరు కానీ ఓహో ప్రభు! ఆహా ప్రభు! మీరు వచ్చేసారు అనే ఈ పాట పాడవలసిందే. చాలా బావుంది, మీ అందరికీ భాగ్యం, బాబాతో కలిసి జెండా ఎగురవేస్తున్నారు మరియు అన్ని స్థానాల వారు చూస్తున్నారు. మీరు ఎలా అయితే చూస్తున్నారో అలాగే అక్కడ బాప్‌దాదా కూడా చూస్తున్నారు. ప్రతి స్థానంలో జెండా చూస్తున్నారు. మీ సోదరి, సోదరులు ఇలా తలలు ఊపుతున్నారు.

## కారణం అనే మాటను నివారణగా పరివర్తన చేసుకుని మాస్టర్ ముక్తిదాత అవ్వండి; అందరికీ బాబా సాంగత్యం అనే రంగుని అంటించి సమానంగా అయ్యే హోలీ జరుపుకోండి .... 18-3-08

ఈరోజు సర్వ ఖజానాలకు యజమాని అయిన బాప్‌దాదా నలువైపుల ఉన్న ఖజానాలతో సంపన్నులైన తన యొక్క పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ యొక్క ఖజానాలో ఎన్ని ఖజానాలు జమ అయ్యాయి అనేది చూసి హర్షిస్తున్నారు. ఖజానాలు అయితే అందరికీ ఒకే సమయంలో ఒకని ద్వారా ఒకేవిధంగా లభించాయి అయినా కానీ పిల్లలందరి జమా ఖాతా వేర్వేరుగా ఉంది. ఎందుకంటే సమయప్రమాణంగా బాప్‌దాదా పిల్లందరినీ సర్వ ఖజానాలతో సంపన్నులుగా చూడాలని అనుకుంటున్నారు. ఎందుకంటే ఈ ఖజానాలు ఇప్పటి ఈ ఒక్క జన్మ కొరకే కాదు, ఈ అవినాశి ఖజానాలు అనేక జన్మలు వెంట వచ్చేవి. ఈ సమయంలోని ఖజానాల గురించి పిల్లలందరికీ తెలిసే ఉంటుంది. ఇలా చెప్పటంతో బాప్‌దాదా ఏమేమి ఖజానాలు ఇచ్చారో అవన్నీ ఎదురుగా వచ్చేసాయి. అందరి ఎదురుగా ఖజానాల జాబితా ప్రత్యక్షమైపోయింది కదా! ఎందుకంటే బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – ఖజానాలు అయితే లభించాయి, కానీ వాటిని జమ చేసుకునే విధి ఏమిటి? ఎవరు ఎంత నిమిత్తం మరియు నిర్మానంగా అవుతారో అంతగానే ఖజానాలు జమ అవుతాయి. కనుక పరిశీలించుకోండి – నిమిత్తం మరియు నిర్మాణంగా అయ్యే విధి ద్వారా మా ఖాతాలో ఎన్ని ఖజానాలు జమ అయ్యాయి? ఖజానాలు ఎంత జమ అవుతాయో, ఎంత నిండుగా ఉంటారో అంతగా వారి యొక్క నడవడిక మరియు ముఖం ద్వారా సంపన్న ఆత్మ అనే ఆత్మిక నషా స్వతహాగానే కనిపిస్తుంది. వారి ముఖంలో సదా ఆత్మిక నషా మరియు గర్వం మెరుస్తూ

Created by Universal Document Converter

ఉంటుంది. మరియు ఎంత ఆత్మిక గర్వం ఉంటుందో అంతగానే నిశ్చింతా చక్రవర్తిగా ఉంటారు. ఆత్మిక గర్వం అనగా ఆత్మిక నషా అనేది నిశ్చింతా చక్రవర్తికి గుర్తు. కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి - నా నడివడిక మరియు ముఖంలో నిశ్చింతా చక్రవర్తి యొక్క నిశ్చయం మరియు నషా ఉన్నాయా? దర్పణం అయితే అందరికీ లభించింది కదా! హృదయం అనే దర్పణంలో మీ ముఖాన్ని పరిశీలించుకోండి. ఏ రకమైన చింత లేదు కదా! ఏమవుతుందో, ఎలా అవుతుందో, ఇలా అవ్వదు కదా ..... ఇలా ఏ సంకల్పాలు మిగిలిపోలేదు కదా? నిశ్చింతా చక్రవర్తుల సంకల్పం ఎలా ఉంటుందంటే ఏదైతే జరుగుతుందో అది చాలా మంచిది మరియు జరగబోయేది ఇంకా మంచిగా జరుగుతుంది అనుకుంటారు. దీనినే ఆత్మిక గర్వం అంటే స్వమానధారి ఆత్మ అని అంటారు. వినాశి ధనం గలవారు ఎంత సంపాదిస్తారో అంత సమయ ప్రమాణంగా చింతలో ఉంటారు. కానీ మీ ఈశ్వరీయ ఖజానాల గురించి మీకు చింత ఉందా? నిశ్చింతులు కదా! ఎందుకంటే ఖజానాలకు యజమాని మరియు పరమాత్మ సంతానం అయిన వారు కలలో కూడా నిశ్చింతా చక్రవర్తులు ఎందుకంటే ఈ ఈశ్వరీయ ఖజానాలు ఈ జన్మలోనే కాదు, అనేక జన్మలు వెంట ఉండేవి మరియు ఉంటాయి అనే నిశ్చయం వారికి ఉంటుంది. అందువలన వారు నిశ్చయబుద్ధిగా, నిశ్చింతగా ఉంటారు. అయితే ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క జమా ఖాతాను చూస్తున్నారు. ఇంతకు ముందు కూడా చెప్పాను - విశేషంగా మూడు ఖాతాలను జమ చేసుకున్నారు మరియు చేసుకోగలరు. 1. మీ పురుషార్ధం అనుసరించి ఖజానాలను జమ చేసుకోవటం 2. ఆశీర్వాదాల ఖాతా. ఆశీర్వాదాల ఖాతాను జమ చేసుకునేటందుకు సదా సంబంధ సంపర్కాలు మరియు సేవలో ఉంటూ సంకల్పం, మాట మరియు కర్మలో స్వయంతో స్వయం కూడా సంతుష్టం మరియు సర్వులు కూడా సదా సంతుష్టం అవ్వాలి. సంతుష్టత ఆశీర్వాదాల ఖాతాను పెంచుతుంది. 3. పుణ్యఖాతా. పుణ్య ఖాతా జమ చేసుకునేటందుకు సాధనం - మనస్సుతో అయినా, వాణితో అయినా, కర్మతో అయినా, సంబంధ సంపర్కంలోకి వస్తూ కూడా సదా నిస్వార్ధంగా మరియు బేహద్ వృత్తి, స్వభావం, భావం మరియు భావనతో సేవ చేయాలి. దీని ద్వారా పుణ్యఖాతా స్వతహాగానే జమ అయిపోతుంది. కనుక పరిశీలించుకోండి; పరిశీలించుకోవటం వస్తుంది కదా! వస్తుందా? రాని వారు చేతులెత్తండి! ఎవరూ లేరు అంటే అందరికీ వచ్చు. అయితే పరిశీలించుకున్నారా? స్వ పురుషార్ధం యొక్క ఖాతా, ఆశీర్వాదాల ఖాతా మరియు పుణ్య ఖాతా మూడూ ఎంత శాతంలో జమ అయ్యాయి? పరిశీలించు కున్నారా? పరిశీలించుకునేవారు చేతులెత్తండి. పరిశీలించు కుంటున్నారా? మొదటి వరుసలోని వారు చేసుకోవటం లేదా? పరిశీలించు కోవటం లేదా? ఏమంటారు? చేసుకుంటున్నారు కదా! ఎందుకంటే బాప్‌దాదా చెప్పేశారు మరియు సైగ చేసేశారు - ఇప్పుడు సమయం యొక్క సమీపత తీవ్ర వేగంతో ముందుకి వెళ్తూ ఉంది అందువలన మిమ్మల్ని మీరు మాటిమాటికీ పరిశీలించు కోవాలి. ఎందుకంటే బాప్‌దాదా ప్రతి బిడ్డని రాజా బిడ్డగా, రాజయోగి నుండి రాజకుమారుడుగా చూడాలనుకుంటున్నారు. నా యొక్క ఒకొక్క బిడ్డ రాజా బిడ్డ అని పరమాత్మ తండ్రికి ఆత్మిక నషా ఉంది. పరమాత్మ పిల్లలు స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారులు. ఖజానాలు అయితే బాప్‌దాదా ద్వారా లభిస్తూనే ఉంటాయి. ఈ ఖజానాలను జమ చేసుకునే అతి సహజ విధి; దీనిని విధి అనండి లేదా తాళంచెవి అనండి ఏదైనా కానీ అది ఏమిటో తెలుసు కదా! జమ చేసుకునే తాళంచెవి ఏమిటి? తెలుసా? మూడు

Created by Universal Document Converter

బిందువులు. అందరి దగ్గర తాళంచెవి ఉంది కదా? మూడు బిందువులు పెట్టండి, ఖజానాలు జమ అవుతూ ఉంటాయి. మాతలకు తాళంచెవి ఉపయోగించటం వచ్చు కదా! తాళంచెవిని జాగ్రత్త చేయటంలో తెలివైనవారు కదా!అయితే మాతలందరూ ఈ మూడు బిందువుల తాళంచెవిని జాగ్రత్త చేసి ఉంచారా, ఉపయోగించారా? చెప్పండి మాతలూ, తాళంచెవి ఉందా? ఎవరి దగ్గర ఉందో వారు చేతులెత్తండి. మాతలు చేతులెత్తండి. తాళంచెవి దొంగిలించబడటం లేదు కదా? ఇంట్లో ప్రతి తాళంచెవిని దాచుకోవటం మాతలకు వచ్చు. ఈ తాళంచెవి కూడా సదా వెంట ఉంటుంది కదా?

వర్తమాన సమయంలో బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఇప్పుడు సమయం సమీపంగా వస్తుంది కనుక పిల్లలందరిలో సంకల్పం, మాట మరియు ప్రత్యక్ష కర్మలో ఒక మాటను పరివర్తన చేసుకోవటం చూడాలని అనుకుంటు న్నారు. ధైర్యం ఉందా? ప్రతి బిడ్డ యొక్క ఒక మాటను పరివర్తన చేయించాలి అని బాప్‌దాదా అనుకుంటున్నారు. ఆ ఒక్క మాటయే మాటిమాటికి తీవ్ర పురుషార్థి నుండి సోమరితన పురుషార్థిగా తయారు చేసేస్తుంది. ఇప్పటి సమయంలో ఆ మాటే సోమరిగా చేస్తుంది. అది ఏమిటో తెలుసా? పరివర్తన చేసుకునేటందుకు తయారేనా? తయారేనా? చేతులెత్తండి, తయారేనా? మీ ఫోటో టి.వి.లో వస్తుంది, చూడండి. తయారుగా ఉన్నారు శుభాకాంక్షలు. తీవ్ర పురుషార్థం ద్వారా పరివర్తన అవ్వాలే కానీ చేస్తాం, చూస్తాం అని అనరు కదా? ఆ ఒక్క మాట ఏమిటో తెలిసిపోయే ఉంటుంది ఎందుకంటే అందరూ తెలివైనవారు. ఆ ఒక్క మాట ఏమిటంటే 1. కారణం అనే మాటను పరివర్తన చేసుకుని నివారణ అనే మాటను ఎదురుగా తీసుకురండి. కారణం ఎదురుగా రావటం ద్వారా, కారణం గురించి ఆలోచించటం ద్వారా అది నివారణ అవ్వటంలేదు. అందువలన బాప్‌దాదా కేవలం చెప్పటం వరకే కాదు, సంకల్పంలో కూడా కారణం అనే మాటను నివారణలోకి పరివర్తన చేసుకోవాలని అనుకుంటున్నారు. ఎందుకంటే కారణాలు రకరకాలుగా ఉంటాయి. మరియు కారణం అనే మాట ఆలోచించటంలో, మాట్లాడటంలో, కర్మలోకి రావటంలో తీవ్ర పురుషార్థానికి బంధన అయిపోతుంది. ఎందుకంటే బాప్‌దాదాతో మీ అందరి ప్రతిజ్ఞ ఏమిటంటే మేమందరం కూడా బాబా యొక్క విశ్వపరివర్తనా కార్యంలో సహయోగులం అని స్నేహంతో ప్రతిజ్ఞ చేశారు. మీరందరు బాబాకి సహయోగులు, బాబా ఒంటరిగా చేయలేరు. పిల్లలను వెంట తీసుకువస్తారు. విశ్వపరివర్తనా కార్యంలో మీ పని ఏమిటి? సర్వాత్మల కారణాలను నివారణ చేయటం ఎందుకంటే ఈరోజుల్లో ఎక్కువమంది దు:ఖీ, అశాంతిగా ఉన్న కారణంగా అందరూ ముక్తి కావాలనుకుంటున్నారు. దు:ఖం, అశాంతితో మరియు సర్వ బంధనాల నుండి ముక్తిని కోరుకుంటున్నారు. మరి ముక్తిదాత ఎవరు? బాబాతో పాటు పిల్లలైన మీరు కూడా ముక్తిదాత. మీ జడచిత్రాల ద్వారా ఈనాటి వరకు కూడా ఏమి అడుగుతారు? ఇప్పుడు దు:ఖం, అశాంతి పెరిగిపోవటం చూసి ఎక్కువమంది ఆత్మలు ముక్తిదాత ఆత్మలైన మిమ్మల్ని జ్ఞాపకం చేస్తున్నారు. ఓ ముక్తిదాతా! ముక్తినివ్వు అని దు:ఖంతో మనస్సుతో పిలుస్తున్నారు. ఆత్మలైన మీకు దు:ఖం అశాంతి యొక్క పిలుపు వినబడటం లేదా? కానీ ముక్తిదాతలై మొదట కారణం అనే మాటకు ముక్తినివ్వండి. అప్పుడు స్వతహాగానే ముక్తినివ్వమనే పిలుపు మీ చెవులలో మారుమ్రోగుతుంది. మొదట స్వయం ఈ మాట నుండి ముక్తులైతే ఇతరులకు కూడా ముక్తినివ్వ గలరు. ఇప్పుడు రోజురోజుకీ మీ ముందు ముక్తిదాతా ముక్తినివ్వండి అనే క్యూ ఉంటుంది.

Created by Universal Document Converter

కానీ 2.ఇప్పటి వరకు కూడా స్వయం యొక్క పురుషార్థంలో భిన్న భిన్న కారణాలు అనే మాట కారణంగా ముక్తిద్వారం మూసి ఉంది. అందువలన ఈరోజు బాప్‌దాదా ఈ మాటకి ముక్తినివ్వమని చెప్తున్నారు, దీనితో పాటు ఇతర బలహీన మాటలు కూడా వస్తున్నాయి. కారణం అనే మాట విశేషమైనది కానీ ఇతర బలహీనతలు కూడా ఉంటాయి, ఇలా, అలా, ఎలా ఇవన్నీ కూడా ఆ మాటకి తోడు, ద్వారం మూసి ఉండడానికి కారణం ఇవే.

ఈరోజు అందరూ హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా. అందరూ పరుగు పరుగున వచ్చారు. స్నేహం అనే విమానం ఎక్కివచ్చారు. బాబాతో స్నేహం ఉంది అందువలనే బాబాతో పాటు హోలీ జరుపుకోవడానికి వచ్చారు. వచ్చారు, శుభాకాంక్షలు. బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు చక్రాల కుర్చీలో కూర్చుని కూడా వచ్చారు, ఆరోగ్యం బాగా లేకున్నా కానీ ధైర్యంతో వచ్చేశారు. క్లాసుకి వచ్చేటప్పుడు, ఇతర కార్యక్రమాలకి వచ్చేటప్పుడు కూడా కుర్చీని నడిపించుకుంటూ వందాని పెట్టుకుని వచ్చేస్తున్నారు. ఈ దృశ్యం కూడా బాప్‌దాదా చూశారు. దీనిని ఏమంటారు? పరమాత్మపై ప్రేమ అని అంటారు. ఇటువంటి ధైర్యవంతులు, మనస్ఫూర్వక స్నేహి పిల్లలకు బాప్‌దాదా కూడా విశేషంగా చాలా చాలా మనస్ఫూర్వక ఆశీర్వాదాలు, మనస్ఫూర్వక ప్రేమను ఇస్తున్నారు. ధైర్యం పెట్టుకుని వచ్చారు కనుక బాబా మరియు పరివారం యొక్క సహాయం ఉండనే ఉంటుంది. అందరికీ మంచిగా స్థానం లభించిందా? చోటు దొరికిందా? మంచిగా చోటు దొరికిన వారు చేతులెత్తండి. విదేశీయులకి బాగా దొరికిందా? మేళా ఇది. ఆ మేళాలో అయితే భోజనంతో పాటు ఇసుక కూడా వస్తూ ఉంటుంది. మీకు అయితే మంచి బ్రహ్మాభోజనం దొరికింది, దొరుకుతుందా? చేతులు బాగా ఊపుతున్నారు. నిద్రపోవడానికి మూడు అడుగుల స్థలం దొరికింది. ఇటువంటి మిలనం మరలా 5000 సం॥ల తర్వాత సంగమయుగంలోనే జరుగుతుంది. ఇంకెప్పుడూ జరగదు.

ఈరోజు బాప్‌దాదా యొక్క సంకల్పం ఏమిటంటే పిల్లలందరి యొక్క జమాఖాతాను చూడాలని. చూశారు కూడా మరియు ఇక ముందు చూస్తారు కూడా ఎందుకంటే బాప్‌దాదా పిల్లలకు ముందుగానే సూచన ఇచ్చారు – జమా ఖాతాను జమ చేసుకునే సమయం సంగమయుగమే. ఈ సంగమ యుగంలో ఇప్పుడు మీరు ఎంత జమ చేసుకోవాలనుకుంటే అంత చేసుకోవచ్చు. కల్పమంతటి ఖాతా ఇప్పుడు జమ చేసుకోగలరు. ఆ తర్వాత జమ చేసుకునే బ్యాంక్ మూసేస్తారు. అప్పుడు ఏమి చేస్తారు? బాప్‌దాదాకి పిల్లలంటే ప్రేమ కదా! పిల్లలు సోమరితనంలో అప్పుడప్పుడు మర్చిపోతున్నారు; అయిపోతుంది చూద్దాం, చేస్తున్నాం కదా, నడుస్తున్నాం కదా అంటున్నారు. మీరు చూడటం లేదు కానీ మేమయితే చేస్తున్నాం, నడుస్తున్నాం కదా ఇంకేమి చేయాలి అని చాలా మజాగా చెప్తున్నారు. కానీ నడవటం మరియు ఎగరటంలో ఎంత తేడా ఉంది? నడుస్తున్నారు దానికి శుభాకాంక్షలు కానీ ఇప్పుడు నడిచే సమయం సమాప్తి కావస్తుంది. ఇప్పుడు ఎగిరే సమయం. ఎగిరితేనే గమ్యానికి చేరుకో గలరు. సాధారణ ప్రజల్లోకి రావటం బావుంటుందా? భగవంతుని పిల్లలు సాధారణ ప్రజలు అయితే అందంగా ఉంటుందా? హోలీ అంటే జరిగి పోయిందేదో జరిగిపోయింది అనే అర్ధం ఉంది కదా, హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా అందువలన బాప్‌దాదా చెప్తున్నారు–జరిగిపోయిందేదో జరిగిపోయింది, ఏ కారణంగానైనా ఏ బలహీనత అయినా ఉండిపోతే ఈ ఘడియే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి ఏ చిత్రాన్ని స్మృతిలోకి

Created by Universal Document Converter

తెచ్చుకోండి, మీకు మీరే చిత్రకారులై మీ చిత్రాన్ని గీయండి. ఇప్పుడు కూడా బాప్‌దాదా అందరి యొక్క ఏ చిత్రాన్ని ఎదురుగా చూస్తున్నారో తెలుసా? ఏ చిత్రం చూస్తున్నారో తెలుసా? ఇప్పుడు మీరందరు కూడా మీ చిత్రాన్ని గీయండి. చిత్రం గీయటం వస్తుంది కదా! శ్రేష్ఠ సంకల్పం అనే కలంతో మీ చిత్రాన్ని ఇప్పుడిప్పుడే ఎదురుగా తెచ్చుకోండి. మొదట అందరూ వ్యాయామం చేయండి, మెదడుతో చేసే వ్యాయామం. కర్మేంద్రియాల వ్యాయామం కాదు, మనస్సు యొక్క వ్యాయామం చేయండి. తయారేనా, వ్యాయామం చేయడానికి తయారు! చేతులూపండి. అయితే చూడండి, అన్నింటికంటే శ్రేష్ఠాతి శ్రేష్ఠ చిత్రం ఏమిటంటే కిరీటం, సింహాసనం, తిలకధారిగా ఉన్న చిత్రం. అయితే ఇప్పుడు మీ యొక్క అటువంటి చిత్రాన్ని ఎదురుగా తెచ్చుకోండి. ఇతర సంకల్పాన్నింటినీ దూరం పెట్టండి. మీరందరు బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనా ధికారులు, సింహాసనం ఉంది కదా! ఇటువంటి సింహాసనం మరెక్కడా లభించదు. కనుక 3. మొదట అనుకోండి - నేను విశేషాత్మను, స్వమానధారి ఆత్మను. బాప్‌దాదా యొక్క మొదటి రచన అయిన శ్రేష్ఠాత్మను, బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారిని. సింహాసనాధికారులు అయిపోయారా! దానితో పాటు నిశ్చింతా చక్రవర్తులు, చింతలన్నింటి భారాన్ని బాప్‌దాదాకి అర్పణ చేసే డబల్ లైట్ కిరీటధారిని. కిరీటం, సింహాసనం, తిలకధారిగా పరమాత్మకు ప్రియమైన ఆత్మను. ఇటువంటి మీ చిత్రాన్ని తీసుకున్నారా! ఈ డబల్ లైట్ కిరీటాన్ని నడుస్తూ తిరుగుతూ కూడా ధారణ చేయవచ్చు. ఎప్పుడైనా కానీ మీ స్వమానాన్ని గుర్తు చేసుకోండి. కిరీటం, తిలకం, సింహాసనాధికారి ఆత్మను ఇలా మీ చిత్రాన్ని ధృఢ సంకల్పం ద్వారా ఎదురుగా తెచ్చుకోండి. గుర్తు ఉందా - మొట్టమొదట్లో మీరు మాటిమాటికి ఒక మాట యొక్క స్మృతిలో ఉండే అభ్యాసంలో ఉండేవారు, ఏ మాట ఏమిటంటే నేనెవరు? నేనెవరు అనే మాటను మాటిమాటికి స్మృతిలోకి తెచ్చుకోండి మరియు మీ యొక్క భిన్న భిన్న స్వమానాలు, భగవంతుని ద్వారా లభించిన టైటిల్స్ గుర్తు చేస్కోండి. ఈరోజుల్లో ప్రజలకు అంటే మనుష్యులకు మనష్యుల ద్వారా టైటిల్స్ (బిరుదులు) లభిస్తేనే వాటిని ఎంత గొప్పగా భావిస్తారు కానీ పిల్లలైన మీకు బాబా ద్వారా ఎన్ని టైటిల్స్ లభించాయి? ఎన్ని స్వమానాలు లభించాయి? కనుక సదా స్వమానాల జాబితా మీ బుద్ధి మననం చేసుకుంటూ ఉండండి. నేనెవరు? అనే జాబితా తీయండి. అదే నషాలో ఉండండి అప్పుడు కారణం అనే మాట మారుమైపోతుంది మరియు ప్రతి కర్మలో నివారణ కనిపిస్తుంది. ఇలా నివారణా స్వరూపంగా అయిపోయినప్పుడు సర్వాత్మలకు నిర్వాణధామానికి లేదా ముక్తిధామం వెళ్ళేటందుకు సహజ మార్గాన్ని చెప్పి ముక్తుల్ని చేస్తారు.

ధృడ సంకల్పం చేయండి, ధృఢసంకల్పం చేయటం వస్తుందా? ధృడతయే సఫలతకు తాళంచెవి. ధృడ సంకల్పంలో కొద్దిగా కూడా బలహీనత రానివ్వకండి ఎందుకంటే మిమ్మల్ని ఓడింపచేయటం మాయ పని కానీ మీ పని ఏమిటి? బాబా కంఠహారంగా అవ్వటం, మాయతో ఓడిపోకపోవటం మీ పని. కనుక అందరూ సంకల్పం చేయండి - నేను సదా బాబా యొక్క కంఠానికి ఉండే విజయీ మాలలోని మణిని, బాబా యొక్క కంఠహారాన్ని. బాబా కంఠహారం విజయీ హారం. మీరు ఏమి అవుతారు? అని బాప్‌దాదా మీచే చేతులు ఎత్తిస్తే అందరూ ఒకే జవాబు చెప్తారు - మేము లక్ష్మీ నారాయణులం అవుతాం. సీతారాములు కాదు. అంటే లక్ష్మీ నారాయణులుగా తయారయ్యేవారు, బాప్‌దాదా యొక్క విజయీమాలలోని మణులు, పూజ్యాత్మలు.

Created by Universal Document Converter

మాలలోని మణులైన మిమ్మల్ని జపిస్తూ జపిస్తూ జనులు తమ సమస్యలను సమాప్తి చేసుకుంటారు. అటువంటి శ్రేష్ఠ మణులు మీరు. అయితే ఈరోజు బాప్‌దాదాకి ఏమి ఇస్తారు? హోలీకి ఏదోక బహుమతి ఇస్తారు కదా! అయితే, అయితే, అని కారణాలు చెప్పేవారు తోతా (చిలుక)గా అయిపోతారు (తో, తో అనే వారు తోతా) ఇలా, అలా అని ఏ రకమైన కారణాలు చెప్పకూడదు. నివారణ అయిపోవాలి. అయితే ఈరోజు సదా బాప్‌దాదా యొక్క సాంగత్యంలో ఉండే, బాబాతో కంబైండ్‌గా ఉండే హోలీ జరుపుకున్నారా? బాగా పక్కా సాంగత్యంలో ఉండటం అంటే కంబైండ్ రూపంలో ఉండటం. తోడుగా ఉన్న వారు కొంచెం ముందువెనుకలు అవ్వవచ్చు కానీ కంబైండ్‌గా ఉన్నవారు సదా వెంటే ఉంటారు. కనుక హోలీ అనగా బాబా సాంగత్యం యొక్క రంగులో ఉండటం. బాబా రంగుని అంటించుకోవటం అంటే సమానంగా అవ్వటం. అయితే కంబైండ్‌గానే ఉన్నారు కదా, లేక అప్పుడప్పుడా? 4. కొంతమంది పిల్లలు పురుషార్థం చేసి కొద్దిగా బలహీనం అయిపోతున్నారు అప్పుడు ఒంటరితనాన్ని ఇష్టపడుతున్నారు. తమ వెంట ఎవరూ ఉండడాన్ని ఇష్టపడటం లేదు, ఒంటరిగా ఉండటం, ఒంటరిగా ఆలోచించటం, ఇలాంటి ఒంటరితనం కూడా సరైనది కాదు. మీరందరు ప్రభు పరివారం. ఇంతమంది ప్రభు పరివారం వెంట ఉంటే ఒంటరివారు ఎలా అవుతారు? ఇది మాయ యొక్క జిత్తులమారి తనం. మొదట ఒంటరిగా చేస్తుంది, ఆ తర్వాత యుద్ధం చేస్తుంది. మాలలో ఒక్క ముత్యమే ఉంటుందా! మాలలో ఉన్న విశేషత ఏమిటి? ఒక ముత్యానికి మరో ముత్యంతో సమీప సంబంధం ఉంటుంది. మధ్యలో ఎక్కడా కూడా దారం కనిపించదు. స్నేహిగా, సహయోగిగా, తోడుగా ఉన్నదానికి స్మృతిచిహ్నమే మాల. అయితే హోలీ జరుపుకున్నారా? బాబా సమానంగా అవ్వటం అంటే సాంగత్యం యొక్క రంగులోకి వచ్చేయటం. అందరి సంకల్పం ఏమిటి? సమానంగా అవ్వాలనే కదా! బాబాకి సంతోషంగా ఉంది, బాబా సమానంగా అవ్వాలని, శ్రేష్ఠ సంకల్పం చేస్తున్నందుకు బాప్‌దాదా ప్రతి బిడ్డకి కోటానుకోట్ల, కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మా వంటి కోటానుకోట్ల కోటానుకోట్ల భాగ్యవంతులు ఎవరున్నారు? అనే నషా ఉంది కదా! ఇదే నషాలో ఉండండి.

5. మొదటిసారిగా కలుసుకోవడానికి వచ్చినవారు చేతులెత్తండి! ధైర్యం పెట్టుకుని మొదటిసారిగా వచ్చిన పిల్లలు ఎవరైతే ఉన్నారో వారికి బాప్‌దాదా విశేషంగా ఈ సంఘటన యొక్క మజా జరుపుకునే శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు దానితో పాటు విశేషంగా అమరభవ! అనే విశేష వరదానాన్ని ఇస్తున్నారు. అమృతవేళ బాబాని కలుసుకున్న తర్వాత మరియు రోజంతటిలో ఈ వరదానాన్ని మాటిమాటికి గుర్తు పెట్టుకోండి. నేను అమరుడిని, అమరుడైన తండ్రి యొక్క సంతానాన్ని, అమర పదవిని ప్రాప్తింప చేసుకునే ఆత్మను అని అనుకోండి. జన్మ అయితే తీసుకుంటారు కానీ సుఖం, శాంతి అమరంగా ఉంటాయి.

ఇప్పుడు ఒక్క సెకనులో బ్రాహ్మణులందరు మీ యొక్క రాజయోగాభ్యాసాన్ని చేస్తూ మనస్సుని ఏకాగ్రం చేసే యజమానులై మనస్సుని ఎక్కడ, ఎంత సమయం, ఏవిధంగా కావాలంటే ఆవిధంగా ఇప్పుడిప్పుడే ఏకాగ్రం చేయండి. మనస్సు అక్కడికి, ఇక్కడికి ఎక్కడికీ కూడా చంచలం అవ్వకూడదు. నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా ఇలా స్నేహం యొక్క సాంగత్యం యొక్క రంగులో ఆధ్యాత్మిక హోలీ జరుపుకోండి. (వ్యాయామం చేయించారు) మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న శ్రేష్ఠ విశేష పవిత్ర మరియు ఉన్నత ఆత్మలకు, సదా స్వయాన్ని బాబా సమానంగా సర్వశక్తులతో సంపన్నంగా మాస్టర్ సర్వశక్తివంతులుగా అనుభవం చేసుకునేవారికి, సదా ప్రతి బలహీనత నుండి ముక్తులూ ఇతరాత్మలకు కూడా ముక్తినిచ్చే ముక్తిదాత పిల్లలకు, సదా స్వమానం యొక్క స్థితిలో స్థితులయ్యేవారికి, సదా అమరభవ! అనే వరదానం యొక్క అనుభవం స్వరూపంలో ఉండేవారికి, నలువైపుల ఉన్నటువంటి వారికి, ఎదురుగా కూర్చున్నవారికి, దూరంగా కూర్చుని కూడా స్నేహంలో లీనమైన పిల్లలకు ప్రియస్మృతులు మరియు మనస్సు యొక్క కోటానుకోట్ల కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు స్వీకరించండి మరియు రాజయోగి నుండి రాజ్యాధికారులు అయ్యే పిల్లలకు నమస్తే.

ప్రశ్నలు

1. తీవ్ర పురుషార్థి నుండి సాధారణ పురుషార్థిగా చేసే మాట ఏది?
2. ముక్తిద్వారం ఇంకా మూసి ఉండడానికి గల కారణం ఏమిటి?
3. కారణం అనే మాట ఎప్పుడు సమాప్తి అయిపోతుంది?
4. మాయ ఎంత జిత్తులమారిగా వస్తుంది?
5. క్రొత్త పిల్లలు అమృతవేళ ఏ వరదానాన్ని గుర్తు చేస్కోవాలి?

## ఈ సంవత్సరం నాలుగు సబ్జెక్టులలో అనుభవం యొక్క అధికారం గలవారిగా అవ్వండి, లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకోండి .....2-4-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న సంతుష్టంగా ఉండే తన యొక్క సంతుష్టమణులను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో సంతుష్టత యొక్క మెరుపు కనిపిస్తుంది. సంతుష్టమణులు స్వయానికి కూడా ప్రియం, బాబాకి కూడా ప్రియం మరియు పరివారానికి కూడా ప్రియం ఎందుకంటే సంతుష్టత అనేది మహాన్‌శక్తి. సర్వప్రాప్తులు లభించినప్పుడే సంతుష్టత కూడా ధారణ అవుతుంది. ఒకవేళ ప్రాప్తులు తక్కువగా ఉంటే సంతుష్టత కూడా తక్కువగా ఉంటుంది. సంతుష్టత ఇతర శక్తులను కూడా ఆహ్వానిస్తుంది. సంతుష్టత యొక్క వాయుమండలం ఇతరులకు కూడా శక్తిననుసరించి సంతుష్టత యొక్క తరంగాలను ఇస్తుంది. 1. సంతుష్టంగా ఉండే వారి గుర్తు - ప్రసన్నచిత్తంతో కనిపిస్తారు. సదా వారి ముఖం స్వతహాగానే హర్షితంగా ఉంటుంది. సంతుష్ట ఆత్మ ముందు ఏ పరిస్థితి స్వస్థితిని కదిలించలేదు. ఎంత పెద్ద పరిస్థితి అయినా కానీ సంతుష్ట ఆత్మకు కార్టూన్ షో (బొమ్మలాట) వలె మనోరంజనంగా కనిపిస్తుంది. అందువలన వారు పరిస్థితిలో అలజడి అవ్వరు మరియు పరిస్థితి వారిపై యుద్ధం చేయదు, ఓడిపోతుంది. అందువలన అతీంద్రియ సుఖమయ మనోరంజన జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. శ్రమ చేయవలసిన పని లేదు. మనోరంజనంగా అనుభవం అవుతుంది. కనుక ప్రతి ఒక్కరు స్వయాన్ని పరిశీలన చేసుకోండి. పరిశీలించుకోవటం వస్తుంది కదా? వస్తుందా? ఎవరికైతే పరిశీలించుకోవటం వస్తుందో, ఇతరులను కాదు, స్వయాన్ని పరిశీలించుకోవటం వస్తుందో వారు చేతులెత్తండి! పరిశీలించుకోవటం వస్తుందా?

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న శ్రేష్ఠ విశేష పవిత్ర మరియు ఉన్నత ఆత్మలకు, సదా స్వయాన్ని బాబా సమానంగా సర్వశక్తులతో సంపన్నంగా మాస్టర్ సర్వశక్తివంతులుగా అనుభవం చేసుకునేవారికి, సదా ప్రతి బలహీనత నుండి ముక్తులూ ఇతరాత్మలకు కూడా ముక్తినిచ్చే ముక్తిదాత పిల్లలకు, సదా స్వమానం యొక్క స్థితిలో స్థితులయ్యేవారికి, సదా అమరభవ! అనే వరదానం యొక్క అనుభవం స్వరూపంలో ఉండేవారికి, నలువైపుల ఉన్నటువంటి వారికి, ఎదురుగా కూర్చున్నవారికి, దూరంగా కూర్చుని కూడా స్నేహంలో లీనమైన పిల్లలకు ప్రియస్మృతులు మరియు మనస్సు యొక్క కోటానుకోట్ల కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు స్వీకరించండి మరియు రాజయోగి నుండి రాజ్యాధికారులు అయ్యే పిల్లలకు నమస్తే.

ప్రశ్నలు

1. తీవ్ర పురుషార్థి నుండి సాధారణ పురుషార్థిగా చేసే మాట ఏది?
2. ముక్తిద్వారం ఇంకా మూసి ఉండడానికి గల కారణం ఏమిటి?
3. కారణం అనే మాట ఎప్పుడు సమాప్తి అయిపోతుంది?
4. మాయ ఎంత జిత్తులమారిగా వస్తుంది?
5. క్రొత్త పిల్లలు అమృతవేళ ఏ వరదానాన్ని గుర్తు చేస్కోవాలి?

## ఈ సంవత్సరం నాలుగు సబ్జెక్టులలో అనుభవం యొక్క అధికారం గలవారిగా అవ్వండి, లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకోండి .....2-4-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న సంతుష్టంగా ఉండే తన యొక్క సంతుష్టమణులను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో సంతుష్టత యొక్క మెరుపు కనిపిస్తుంది. సంతుష్టమణులు స్వయానికి కూడా ప్రియం, బాబాకి కూడా ప్రియం మరియు పరివారానికి కూడా ప్రియం ఎందుకంటే సంతుష్టత అనేది మహాన్‌శక్తి. సర్వప్రాప్తులు లభించినప్పుడే సంతుష్టత కూడా ధారణ అవుతుంది. ఒకవేళ ప్రాప్తులు తక్కువగా ఉంటే సంతుష్టత కూడా తక్కువగా ఉంటుంది. సంతుష్టత ఇతర శక్తులను కూడా ఆహ్వానిస్తుంది. సంతుష్టత యొక్క వాయుమండలం ఇతరులకు కూడా శక్తిననుసరించి సంతుష్టత యొక్క తరంగాలను ఇస్తుంది. 1. సంతుష్టంగా ఉండే వారి గుర్తు - ప్రసన్నచిత్తంతో కనిపిస్తారు. సదా వారి ముఖం స్వతహాగానే హర్షితంగా ఉంటుంది. సంతుష్ట ఆత్మ ముందు ఏ పరిస్థితి స్వస్థితిని కదిలించలేదు. ఎంత పెద్ద పరిస్థితి అయినా కానీ సంతుష్ట ఆత్మకు కార్టూన్ షో (బొమ్మలాట) వలె మనోరంజనంగా కనిపిస్తుంది. అందువలన వారు పరిస్థితిలో అలజడి అవ్వరు మరియు పరిస్థితి వారిపై యుద్ధం చేయదు, ఓడిపోతుంది. అందువలన అతీంద్రియ సుఖమయ మనోరంజన జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. శ్రమ చేయవలసిన పని లేదు. మనోరంజనంగా అనుభవం అవుతుంది. కనుక ప్రతి ఒక్కరు స్వయాన్ని పరిశీలన చేసుకోండి. పరిశీలించుకోవటం వస్తుంది కదా? వస్తుందా? ఎవరికైతే పరిశీలించుకోవటం వస్తుందో, ఇతరులను కాదు, స్వయాన్ని పరిశీలించుకోవటం వస్తుందో వారు చేతులెత్తండి! పరిశీలించుకోవటం వస్తుందా?

Created by Universal Document Converter

మంచిది, శుభాకాంక్షలు. ప్రతి బిడ్డకు రోజూ అమృతవేళ బాప్‌దాదా నుండి భిన్న భిన్న రూపాలలో వరదానం ఇదే లభిస్తుంది - సంతోషంగా ఉండండి, సంపన్నంగా ఉండండి. అందరికీ రోజు వరదానం లభిస్తుంది, బాప్‌దాదా అందరికీ ఒకేవిధంగా, ఒకేసారి వరదానాన్ని ఇస్తారు. కానీ తేడా ఏమి వస్తుంది? నెంబర్‌వారీగా ఎందుకు తయారవుతున్నారు? దాత ఒక్కరే మరియు ఇచ్చింది కూడా ఒకేవిధంగా, కొంతమందికి తక్కువ, కొంతమందికి ఎక్కువ ఇవ్వటంలేదు, విశాలహృదయంతో ఇచ్చేస్తున్నారు కానీ ఏమి తేడా వస్తుంది? దీని అనుభవం అందరికీ ఉంది ఎందుకంటే ఇప్పటి వరకు బాప్‌దాదా దగ్గరికి ఈ ధ్వని చేరుతుంది. ఆ ధ్వని ఏమిటో తెలుసు కదా? ఈ ధ్వని అప్పుడప్పుడు మరియు కొద్దికొద్దిగా ఇప్పటి వరకు వస్తుంది. బ్రాహ్మణాత్మల జీవిత నిఘంటువు నుండి ఈ రెండు మాటలు తొలగిపోవాలి అని బాప్‌దాదా చెప్పారు. అవినాశి బాబా, అవినాశి ఖజానాలు, మీరందరు కూడా అవినాశి శ్రేష్ఠాత్మలు. ఏ మాట ఉండాలి? అప్పుడప్పుడు అనాలా లేదా సదా అనాలా? ప్రతి ఖజానా ముందు సర్వ అనే మాటను పరిశీలన చేసుకోండి - సర్వశక్తులు సదా ఉన్నాయా? సర్వగుణాలు సదా ఉన్నాయా? మీ భక్తులు మీ గుణాలు పాడేటప్పుడు ఏమంటారు? అప్పుడప్పుడు గుణదాతలు అని అంటారా? బాప్‌దాదా ప్రతి వరదానంలో సదా అనే మాట చెప్పారు. సదా సర్వశక్తివంతులు అన్నారు కానీ అప్పుడప్పుడు శక్తివంతులు, అప్పుడప్పుడు సర్వశక్తివంతులు అనలేదు. ప్రతి సమయం రెండు మాటలు మీరు కూడా అంటున్నారు, బాబా కూడా అంటున్నారు, సమానంగా అవ్వండి అని అన్నారు కానీ కొద్దికొద్దిగా సమానంగా అవ్వండి అని అనలేదు. సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వండి అని అంటారు కానీ పిల్లలు అప్పుడప్పుడు ఏమి చేస్తున్నారు? బాప్‌దాదా కూడా ఆట చూస్తూ ఉంటారు కదా! పిల్లల ఆట చూస్తూనే ఉంటారు. పిల్లలు ఏమి చేస్తున్నారు; కొద్దిమందే, అందరు కాదు. 2. ఏవైతే వరదానాలు లభించాయో వాటన్నింటినీ ఆలోచించి, వర్ణన చేసి పుస్తకంలో నోట్ చేసుకుంటున్నారు, స్మృతి కూడా చేస్తున్నారు కానీ వరదాన రూపి బీజాన్ని ఫలీభూతం చేయటంలేదు. బీజం ద్వారా ఫలాన్ని పొందలేకపోతున్నారు. చాలా మంచి వరదానం అని కేవలం వర్ణన చేసి సంతోషిస్తున్నారు. వరదానం అనేది బీజం; ఆ బీజాన్ని ఎంతగా ఫలీభూతం చేసుకుంటారో అంత వృద్ధి పొందుతారు. ఫలీభూతం చేసుకునే రహస్యం ఏమిటి? సమయానికి కార్యంలో ఉపయోగించటం.కార్యంలో ఉపయోగించటం మర్చిపోతున్నారు, కేవలం పుస్తకాలలో చూసి చాలా మంచి వరదానం, చాలా మంచి వరదానం అని వర్ణన చేస్తున్నారు. బాప్‌దాదా చాలా మంచి వరదానం ఇచ్చారు అంటున్నారు కానీ ఎందుకు ఇచ్చారు? దానిని ఫలీభూతం చేసుకునే టందుకు ఇచ్చారు. బీజం ద్వారా ఫలం యొక్క విస్తారం లభిస్తుంది. వరదానాన్ని స్మరిస్తున్నారు కానీ వరదాన స్వరూపంగా అవ్వటంలో నెంబర్‌వారీగా అవుతున్నారు మరియు బాప్‌దాదా ప్రతి ఒక్కరి భాగ్యం చూసి సంతోషిస్తూ ఉంటారు కానీ బాప్‌దాదా మనస్సు యొక్క ఆశ ఏమిటో ఇంతకు ముందే చెప్పారు. మేము కారణాలను సమాప్తి చేసి సమాధాన స్వరూపంగా అవుతాము అని అందరు చేతులెత్తారు; గుర్తుందా! హోమ్‌వర్క్ జ్ఞాపకం ఉందా? కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణలో లేదా ఉత్తరాల ద్వారా, ఈ మెయిల్స్ ద్వారా ఫలితం వ్రాసారు కూడా! మంచిది, ధ్యాస పెట్టారు కానీ బాప్‌దాదాకి ఇష్టమైన సదా అనే మాట ఉందా? ఎవరైతే వచ్చారో మీరందరు, విన్నా లేదా చదువుకున్నా కానీ ఒక నెల హోమ్‌వర్క్‌లో, ఒక నెల అయ్యింది అంతే, ఎక్కువ కూడా అవ్వలేదు, ఒక నెల అయితే లక్ష్యం పెట్టుకున్నారు.

Created by Universal Document Converter

ఒకరికొకరు వర్ణన కూడా చేసుకున్నారు కానీ ఎవరైతే ఒక నెల హోమ్‌వర్క్‌లో మంచి మార్కులు తీసుకునే వారిగా అయ్యారో వారు చేతులెత్తండి! ఎవరైతే పాస్ అయ్యారో వారు; మీరు పాస్ అయ్యారు, పాస్‌విత్‌ఆనర్ అయిన వారు? పాస్‌విత్‌ఆనర్ అయిన వారు నిల్చోండి! మాతలు కాదు; అక్కయ్యలలో, టీచర్స్ ఎవరు చేయి ఎత్తలేదు. ఎవరూ లేరు. మధువనం వారు ఉన్నారా? వీరి ఫలితం చాలా తక్కువ ఉంది.(చాలా కొద్దిమంది నిల్చున్నారు) మంచిది, సేవాకేంద్రాలలో కూడా ఉంటారు. శుభాకాంక్షలు, చప్పట్లు అయితే కొట్టండి. బాప్‌దాదా నవ్వుకుంటున్నారు, బాప్‌దాదాపై ఎవరికి ప్రేమ ఉంది? మరియు ఎంత ఉంది? అంటే ఏమి జవాబు ఇస్తారు? బాబా, ఎంత ప్రేమ ఉంది అంటే చెప్పలేనంత అని అంటారు. చాలా బాగా జవాబు చెప్తారు. బాప్‌దాదా కూడా సంతోషపడతారు. కానీ ప్రేమకి రుజువు ఏమిటి? ఎవరితో ప్రేమ ఉంటుందో, ఈరోజుల్లో ప్రపంచంలో అయితే దేహాభిమానం యొక్క ప్రేమ ఉన్నవారు తమ ప్రేమ కోసం ప్రాణాన్నే అర్పిస్తున్నారు. మరి పరమాత్మ ప్రేమ కోసం బాబా చెప్పింది చేయటంలో పిల్లలకు కష్టమెందుకు? పాటలు అయితే చాలా మంచిగా, బాగా పాడతారు. బాబా, మేము బలిహారం అయిపోయే దీపపు పురుగులం, దీపానికి బలి అయ్యేవారము అని పాడతారు. మరి ఈ కారణం అనే మాటను స్వాహా చేయలేరా? ఇప్పుడు ఈ సంవత్సరం యొక్క అంతిమ మిలనం వచ్చేసింది. తర్వాత సంవత్సరం ఏమౌతుందో అని బాబా మరియు మీరు చూస్తున్నారు, చూస్తారు కానీ సమయం యొక్క పిలుపు అని మీరు చెప్తున్నారు కదా! భక్తుల పిలుపు, సమయం యొక్క పిలుపు, దు:ఖీ ఆత్మల పిలుపు, మీ యొక్క స్నేహి, సహయోగి ఆత్మల పిలుపుని మీరే పూర్తి చేస్తారు కదా! మీ బిరుదు ఏమిటి? మీ కర్తవ్యం ఏమిటి? ఏ కర్తవ్యం కొరకు బ్రాహ్మణులుగా అయ్యారు? మీ బిరుదు – విశ్వ పరివర్తకులు. విశ్వపరివర్తన అనేది మీ కార్యం మరియు మీ తోడు ఎవరు? బాప్‌దాదాతో పాటుగా ఈ కార్యానికి నిమిత్తం అయ్యారు. కనుక ఏమి చేయాలి? చేస్తారా అని చేతులు ఎత్తిస్తే ఇప్పుడు కూడా బాగా ఎత్తుతారు. లక్ష్యం పెట్టుకున్నారు, బాప్‌దాదా చూసారు, మొత్తం ఈ సంవత్సరం యొక్క సీజన్ అంతటిలో అందరు సంకల్పం చేసారు కానీ సఫలతకు తాళంచెవి – ధృఢత. చేయాల్సిందే అనుకోవడానికి బదులు అప్పుడప్పుడు చేస్తున్నారు, నడుస్తున్నాను, చేసేస్తాను అనే ఈ సంకల్పాలు ధృఢతను సాధారణం చేసేస్తున్నాయి. ధృఢతలో కారణం అనే మాట రానే రాదు, నివారణ అయిపోతుంది. కారణమనేది వస్తుంది కానీ పరిశీలన ఉన్న కారణంగా కారణం నివారణలోకి మారిపోతుంది.

బాప్‌దాదా ఫలితాన్ని పరిశీలిస్తే ఏమి చూసారు? జ్ఞాని, యోగి, ధారణస్వరూపం, సేవాధారి; నాలుగు సబ్జక్టులలో ప్రతి ఒక్కరు శక్తిననుసరించి జ్ఞానిగా, యోగిగా అయ్యారు, ధారణ కూడా చేస్తున్నారు, సేవ కూడా చేస్తున్నారు. కానీ నాలుగు సబ్జక్టులలో అనుభవీ స్వరూపంగా అవ్వటంలో, అనుభవం యొక్క అధికారంలో లోపం కనిపిస్తుంది. అనుభవీ స్వరూపం, జ్ఞానస్వరూపంలో కూడా అనుభవీ స్వరూపం అంటే జ్ఞానాన్ని నాలెడ్జ్ అంటారు కనుక 3. అనుభవీమూర్తి అయిన ఆత్మలో నాలెడ్జ్ అంటే ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే తెలివి, జ్ఞానం యొక్క ప్రకాశం మరియు శక్తి ఉంటాయి, అనుభవీ స్వరూపం అంటే జ్ఞానీఆత్మ యొక్క ప్రతి కర్మలో లైట్ మరియు మైట్ స్వతహాగా ఉండాలి.జ్ఞాని అనగా జ్ఞానం తెలుసుకోవటం మరియు వర్ణించటంతో పాటు ప్రతి కర్మలో ఆ ప్రకాశం మరియు శక్తి ఉండాలి. అనుభవీ స్వరూపంతో ప్రతి కర్మ స్వతహాగా

Created by Universal Document Converter

శ్రేష్టంగా మరియు సఫలం అవ్వాలి. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు ఎందుకంటే జ్ఞానం యొక్క అనుభవీమూర్తులు కనుక. అనుభవం యొక్క అధికారం అన్ని అధికారాల కంటే శ్రేష్టమైనది. జ్ఞానాన్ని తెలుసుకోవటం మరియు జ్ఞానం యొక్క అనుభవీస్వరూపం యొక్క అధికారంతో ప్రతి కర్మ చేయటంలో తేడా ఉంది. అయితే అనుభవీ స్వరూపులేనా? పరిశీలించుకోండి. నాలుగు సబ్జక్టులలో పరిశీలించుకోండి. నేను ఆత్మను సరే కానీ ఈ విషయం యొక్క అనుభవీ స్వరూపమై ప్రతి కర్మ చేస్తున్నారా? అనుభవం యొక్క అధికారం అనే ఆసనంపై ఆసీనులు అయితే శ్రేష్టకర్మ, సఫలతాస్వరూప కర్మ ఆ అధికారం ముందు స్వతహా సంస్కారంగా కనిపిస్తుంది. ఆలోచిస్తున్నారు కానీ అనుభవీ స్వరూపంగా అవ్వాలి, యోగయుక్త, రాజయుక్త సంస్కారం సహజ స్వభావం అయిపోవాలి. ధారణలో కూడా సర్వగుణాలు స్వతహాగానే ప్రతి కర్మలో కనిపించాలి. ఇలా సదా అనుభవీ స్వరూపంలో ఉండాలి, అనుభవమనే సీట్‌పై సెట్ అవ్వటంపై ధ్యాస పెట్టుకోవాలి, ఇప్పుడు ఇది అవసరం. అనుభవమనే అధికారం యొక్క ఆసనం చాలా గొప్పది. అనుభవాన్ని మాయ కూడా తొలగించలేదు ఎందుకంటే మాయా అధికారం కంటే అనుభవమనే అధికారం కోటానుకోట్లరెట్లు ఉన్నతమైనది. ఆలోచించటం వేరే విషయం, మననం చేయటం వేరే విషయం, అనుభవీ స్వరూపంగా అయ్యి నడవటం ఇప్పుడు అవసరం.

అయితే, ఇప్పుడు ఈ సంవత్సరంలో ఏమి చేస్తారు? ఒక సబ్జక్టులో ఎక్కువమంది పాస్ అయిపోయినట్లు బాప్‌దాదా చూశారు, అది ఏ సబ్జక్టు? సేవ అనే సబ్జక్టు. బాప్‌దాదా దగ్గరకి నలువైపుల నుండి సేవ యొక్క రికార్డ్ చాలా మంచిగా వచ్చాయి మరియు సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు ఈ సంవత్సరం యొక్క సేవా సమాచారాల కంటే చాలా ఎక్కువ ఉన్నట్లు కనిపించాయి. ప్రతి ఒక వర్గం వారు, ప్రతి జోన్ వారు రకరకాల రూపాలతో సేవలో సఫలత పొందారు. అందువలన బాప్‌దాదా ప్రతి జోన్ వారికి, ప్రతి వర్గం వారికి కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు. మంచి, మంచి ప్లాన్స్ కూడా తయారుచేసారు. కానీ 4. ఇప్పుడు సమయానుసారం ఇది అకస్మాత్తు యొక్క సీజన్. మీరు చూసి ఉంటారు లేదా విని ఉంటారు; ఈ సంవత్సరంలో ఎంతమంది బ్రాహ్మణులు అకస్మాత్తుగా శరీరం వదిలేసారు! కనుక ఇప్పుడు అకస్మాత్తు అనే గంటలు తీవ్రం అవుతాయి. దాని ప్రకారంగా ఇప్పుడు ఈ సంవత్సరంలో నాలుగు సబ్జక్టులలో అనుభవీ స్వరూపంగా ఎంత వరకు అయ్యాను అనేది చూసుకోండి; ఎందుకంటే నాలుగు సబ్జక్టులలో మంచి మార్కులు కావాలి. ఒకవేళ ఒక సబ్జక్టులో అయినా పాస్ మార్కులు కంటే తక్కువ వస్తే పాస్‌విత్‌ఆనర్ యొక్క మాలలో మణిగా, బాప్‌దాదా యొక్క కంఠహారంగా ఎలా అవుతారు! ఏ రూపంగా ఓడిపోయినా కానీ బాబా యొక్క కంఠహారంగా అవ్వలేరు. ఇక్కడ చేతులెత్తిస్తే అందరు ఏమంటారు? లక్ష్మీ నారాయణులు అవుతాము అంటారు. లక్ష్మీ నారాయణులుగా అయినా లేదా లక్ష్మీ నారాయణుల కుటుంబంలోని వారిగా అవ్వటం కూడా శ్రేష్టపదవియే. అందువలన బాప్‌దాదా కేవలం ఒక మాట చెప్తున్నారు, ఇప్పుడు తీవ్రవేగంతో ఎగిరేకళలో ఎగురుతూ ఉండండి మరియు మీ ఎగిరేకళ యొక్క తరంగాల ద్వారా వాయుమండలంలో సహయోగం యొక్క వాయుమండలం వ్యాపింప చేయండి. ప్రకృతిని కూడా పరివర్తన చేసి తీరుతాం అని ప్రకృతి గురించి మీరు శపథం చేస్తారు కదా! శపథం చేసారు కదా? చేసారా శపథం? చేసారు. భుజాలు ఊపండి, చేతులు కాదు. మీ సహయోగి మనుష్యాత్మలను దుఃఖం, అశాంతి నుండి ముక్తులను చేయలేరా?

Created by Universal Document Converter

ఈ ప్రతిజ్ఞ ఒకటి చేసారు, మరియు బాప్‌దాదాకి కూడా ప్రతిజ్ఞ చేసారు - మేమందరం ఇప్పుడు కూడా నీ కార్యంలో సహయోగులం, పరంధామంలో కూడా తోడుగా ఉంటాము మరియు రాజ్యంలో కూడా బ్రహ్మాబాబా తో పాటు ఉంటాము అని ప్రతిజ్ఞ చేసారు కదా! వెంట వెళ్తాము, వెంటే ఉంటాము మరియు ఇప్పుడు కూడా వెంటే ఉంటాము అని. కనుక బాబా యొక్క సైగ సమయానుసారం చూస్తున్నారు - అకస్మాత్తు మరియు ఎవరెడి. దాదీ శరీరం వదిలేస్తారు అని అనుకున్నారా? అకస్మాత్తు ఆటను చూసారు కదా! కనుక ఈ సంవత్సరం ఎవరెడీగా ఉండండి. బాబా మనస్సులోని ఆశలు పూర్తి చేసే ఆశాదీపాలుగా అవ్వాల్సిందే. బాబా యొక్క ఆశలు ఏమిటో తెలుసు కదా! అలా తయారవ్వాలా? తయారైపోతాం, చూస్తాం... అని అంటారా? తయారవ్వాల్సిందే అనేవారు చేతులెత్తండి! కెమెరాలో వచ్చేస్తుంది చూడండి. బాప్‌దాదాని అయితే చాలా బాగా సంతోషం చేసేస్తారు. బాప్‌దాదా కూడా పిల్లలు లేకుండా ఒంటరిగా వెళ్ళలేరు. బ్రహ్మాబాబా కూడా ముక్తిద్వారాన్ని తెరిచేటందుకు పిల్లలైన మీ కోసం ఎదురు చూస్తున్నారు. ఎడ్వాన్స్‌పార్టీ కూడా ఎదురుచూస్తున్నారు. మీరు తయారయ్యేవారు. మీరు ఎదురు చూసేవారు కాదు, తయారయ్యేవారు. కనుక ఈ సంవత్సరం లక్ష్యం పెట్టుకోండి - లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా ఉంచుకోవాలి. లక్ష్యం చాలా ఉన్నతంగా ఉండి లక్షణాలలో బలహీనంగా ఉండకూడదు. లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉండాలి. సమానంగా అవ్వాలి అని మీ మనస్సు యొక్క ఆశ ఏదైతే ఉందో అది ఎప్పుడు పూర్తవుతుందంటే లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉన్నప్పుడు. లక్ష్యం మరియు లక్షణాలలో ఇప్పుడు కొద్దికొద్దిగా తేడా వస్తుంది. ప్లాన్ అయితే చాలా బాగా తయారు చేస్తున్నారు, పరస్పరం ఆత్మిక సంభాషణ కూడా బాగా చేస్తున్నారు. ఒకరికొకరు ధ్యాస కూడా ఇప్పించుకుంటున్నారు. దృఢత మా జన్మసిద్ధఅధికారం అనే ఈ సంకల్పాన్ని అనుభవీ స్వరూపంలోకి తీసుకురండి. ఏదైతే చెప్తున్నానో దానిని అనుభవం చేసుకుంటున్నానా అని పరిశీలించుకోండి. మొదటి మాట - నేను ఆత్మను అని; దీనినే పరిశీలించుకోండి. ఆత్మ స్వరూపం యొక్క అనుభవం యొక్క అధికారినేనా అని; ఎందుకంటే అనుభవం యొక్క అధికారం నెంబర్‌వన్.

(హాల్‌లో కొంచెం అలజడి జరిగింది) మీరందరు ఏ స్థితిలో ఉన్నారు? అలజడిలో ఉన్నారా? దాని గురించి ధ్యాస పెట్టవలసినవారు ధ్యాస పెడుతు న్నారు, మీరు ఏమి చేయాలి? శుభ భావన యొక్క తరంగాలను వ్యాపింప చేయాలి. అయితే ఇలా ప్రతి విషయం ఎదురుగా తెచ్చుకోండి. ఆత్మ, పరమాత్మ, సృష్టిచక్రం అన్నింటిలో అనుభవీమూర్తిగా ఎంత వరకు అయ్యాను? మంచిది. ఏ పరిస్థితిలోనైనా స్వస్థితిలో ఉండగలుగు తున్నారా? మనస్సు యొక్క ఏకాగ్రత ఉండాలి. మంచిది. మూడు బిందువుల యొక్క స్మృతి స్వరూపం కాగలరా! కేవలం బిందువు అంతే. మంచిది.

బాబా ప్రేమలో లీనమై ఉండే నలువైపుల ఉన్న అతి ప్రియ ఆత్మలకు, సదా స్వమానధారి, స్వరాజ్యాధికారి విశేషాత్మలకు, ఉత్సాహ ఉల్లాసాలతో ఎగిరే నలువైపుల ఉన్న పిల్లలకు, మనస్సు యొక్క తరంగాల ద్వారా వాయుమండలాన్ని శాంతిగా, శ్రేష్టంగా తయారు చేసేవారికి, అందరికీ బాబా సందేశానిచ్చి దు:ఖం నుండి విడిపించి ముక్తి వారసత్వాన్ని ఇచ్చేవారికి, సదా ధృడత ద్వారా సఫలతను ప్రాప్తింప చేసుకునేవారికి, మనస్సుకి సమీపంగా ఉండే నలువైపుల పిల్లలకు మరియు ఎదురుగా వచ్చిన పిల్లలందరికీ, మనస్సుకి అతి ప్రియమైన పిల్లలందరికీ, మనస్పూర్వక ఆశీర్వాదాలు, ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

## ప్రశ్నలు

1. సంతుష్ట ఆత్మ యొక్క గుర్తులు ఏవి?
2. బాబా ఇచ్చిన వరదానం యొక్క ఫలం పొందటం ఎలా?
3. జ్ఞానంతో అనుభవీమూర్తి అయిన ఆత్మ యొక్క గుర్తులు ఏవి?
4. వర్తమాన సమయం ఎటువంటి సీజన్?

## సంతుష్టమణి అయ్యి విశ్వంలో సంతుష్టత యొక్క ప్రకాశాన్ని వ్యాపింప చేయండి. సంతుష్టంగా ఉండండి మరియు సర్వులను సంతుష్టం చేయండి ....20-10-08

ఈరోజు బాప్‌దాదా సదా సంతుష్టంగా ఉండే తన యొక్క సంతుష్ట మణులను చూస్తున్నారు. ఒకొక్క సంతుష్టమణి యొక్క మెరుపు వలన నలువైపుల ఎంత అందంగా మెరుస్తూ ఉందో! ప్రతి ఒక్క సంతుష్టమణి బాబాకి మరియు ప్రతి ఒక్కరికి, స్వయానికి కూడా ఎంత ప్రియమో! సంతుష్టత సర్వులకు ప్రియం. సంతుష్టత సదా సర్వ ప్రాప్తి సంపన్నమైనది. ఎందుకంటే ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఏ వస్తువు యొక్క అప్రాప్తి ఉండదు. సంతుష్ట ఆత్మలో సంతుష్టత అనేది స్వతహా సంస్కారంగా ఉంటుంది. సంతుష్టతా శక్తి స్వతహాగా మరియు సహజంగా నలువైపుల వాయుమడలంలో వెదజల్ల బడుతుంది. వారి యొక్క ముఖం మరియు వారి యొక్క నయనాలు వాయు మండలంలో కూడా సంతుష్టత యొక్క అలను వ్యాపిస్తాయి. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఇతర విశేషతలు స్వతహాగానే వచ్చేస్తాయి. సంతుష్టత అనేది సంగమయుగంలో బాబా ఇచ్చిన విశేష దానం. సంతుష్టత యొక్క స్థితి పరిస్థితిపై సదా విజయీగా చేస్తుంది. పరిస్థితి మారుతూ ఉంటుంది కానీ సంతుష్టత యొక్క శక్తి సదా ఉన్నతిని ప్రాప్తింప చేస్తుంది. ఎన్ని పరిస్థితులు ఎదురుగా వచ్చినా కానీ సంతుష్టమణి ముందు ప్రతి సమయం ప్రకృతి ఒక తోలుబొమ్మలాట వలె కనిపిస్తుంది. మాయ మరియు ప్రకృతి యొక్క తోలుబొమ్మలాట ఇది; కనుక సంతుష్ట ఆత్మ ఎప్పుడూ అలజడి అవ్వదు. పరిస్థితి యొక్క ఆట మనోరంజనంగా అనుభవం అవుతుంది. ఇలా మనో రంజనంగా అనుభవం చేసుకోవాలంటే మీరు సదా సాక్షి స్థితి అనే ఆసనంపై స్థితులై ఉండాలి. దృశ్యం ఎంతగా మారినా కానీ సాక్షిస్థితి యొక్క ఆసనంపై స్థితులై ఉండే సంతుష్ట ఆత్మ సాక్షియై ప్రతి పరిస్థితిని తన యొక్క స్వస్థితి ద్వారా మార్చేస్తుంది. నేను సదా సంతుష్టమేనా? అని ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలి. సదాయేనా? సదా ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ఉంటున్నారా?

ప్రతి శక్తి గురించి లేదా సంతోషం గురించి లేదా డబల్ లైట్‌గా ఉండటం గురించి ఇలా ఏదైనా కానీ సదా అనే మాటను సదా గుర్తు పెట్టుకోండి అని పిల్లలకు ఎప్పుడూ బాప్‌దాదా చెప్తూ ఉంటారు. అప్పుడప్పుడు అనే మాట బ్రాహ్మణ జీవితం యొక్క నిఘంటువులోనే లేదు. ఎందుకంటే సంతుష్టత అంటేనే అన్నీ ప్రాప్తించటం. ఎక్కడ సర్వ ప్రాప్తులు ఉంటాయో అక్కడ అప్పుడప్పుడు అనే మాటే ఉండదు. కనుక సదా అనుభూతి చేసుకునేవారా లేక పురుషార్థం

Created by Universal Document Converter

ప్రశ్నలు

1. సంతుష్ట ఆత్మ యొక్క గుర్తులు ఏవి?
2. బాబా ఇచ్చిన వరదానం యొక్క ఫలం పొందటం ఎలా?
3. జ్ఞానంతో అనుభవీమూర్తి అయిన ఆత్మ యొక్క గుర్తులు ఏవి?
4. వర్తమాన సమయం ఎటువంటి సీజన్?

## సంతుష్టమణి అయ్యి విశ్వంలో సంతుష్టత యొక్క ప్రకాశాన్ని వ్యాపింప చేయండి. సంతుష్టంగా ఉండండి మరియు సర్వులను సంతుష్టం చేయండి ....20-10-08

ఈరోజు బాప్‌దాదా సదా సంతుష్టంగా ఉండే తన యొక్క సంతుష్ట మణులను చూస్తున్నారు. ఒకొక్క సంతుష్టమణి యొక్క మెరుపు వలన నలువైపుల ఎంత అందంగా మెరుస్తూ ఉందో! ప్రతి ఒక్క సంతుష్టమణి బాబాకి మరియు ప్రతి ఒక్కరికి, స్వయానికి కూడా ఎంత ప్రియమో! సంతుష్టత సర్వులకు ప్రియం. సంతుష్టత సదా సర్వ ప్రాప్తి సంపన్నమైనది. ఎందుకంటే ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఏ వస్తువు యొక్క అప్రాప్తి ఉండదు. సంతుష్ట ఆత్మలో సంతుష్టత అనేది స్వతహా సంస్కారంగా ఉంటుంది. సంతుష్టతా శక్తి స్వతహాగా మరియు సహజంగా నలువైపుల వాయుమడలంలో వెదజల్ల బడుతుంది. వారి యొక్క ముఖం మరియు వారి యొక్క నయనాలు వాయు మండలంలో కూడా సంతుష్టత యొక్క అలను వ్యాపిస్తాయి. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఇతర విశేషతలు స్వతహాగానే వచ్చేస్తాయి. సంతుష్టత అనేది సంగమయుగంలో బాబా ఇచ్చిన విశేష దానం. సంతుష్టత యొక్క స్థితి పరిస్థితిపై సదా విజయీగా చేస్తుంది. పరిస్థితి మారుతూ ఉంటుంది కానీ సంతుష్టత యొక్క శక్తి సదా ఉన్నతిని ప్రాప్తింప చేస్తుంది. ఎన్ని పరిస్థితులు ఎదురుగా వచ్చినా కానీ సంతుష్టమణి ముందు ప్రతి సమయం ప్రకృతి ఒక తోలుబొమ్మలాట వలె కనిపిస్తుంది. మాయ మరియు ప్రకృతి యొక్క తోలుబొమ్మలాట ఇది; కనుక సంతుష్ట ఆత్మ ఎప్పుడూ అలజడి అవ్వదు. పరిస్థితి యొక్క ఆట మనోరంజనంగా అనుభవం అవుతుంది. ఇలా మనో రంజనంగా అనుభవం చేసుకోవాలంటే మీరు సదా సాక్షి స్థితి అనే ఆసనంపై స్థితులై ఉండాలి. దృశ్యం ఎంతగా మారినా కానీ సాక్షిస్థితి యొక్క ఆసనంపై స్థితులై ఉండే సంతుష్ట ఆత్మ సాక్షియై ప్రతి పరిస్థితిని తన యొక్క స్వస్థితి ద్వారా మార్చేస్తుంది. నేను సదా సంతుష్టమేనా? అని ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలి. సదాయేనా? సదా ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ఉంటున్నారా?

ప్రతి శక్తి గురించి లేదా సంతోషం గురించి లేదా డబల్ లైట్‌గా ఉండటం గురించి ఇలా ఏదైనా కానీ సదా అనే మాటను సదా గుర్తు పెట్టుకోండి అని పిల్లలకు ఎప్పుడూ బాప్‌దాదా చెప్తూ ఉంటారు. అప్పుడప్పుడు అనే మాట బ్రాహ్మణ జీవితం యొక్క నిఘంటువులోనే లేదు. ఎందుకంటే సంతుష్టత అంటేనే అన్నీ ప్రాప్తించటం. ఎక్కడ సర్వ ప్రాప్తులు ఉంటాయో అక్కడ అప్పుడప్పుడు అనే మాటే ఉండదు. కనుక సదా అనుభూతి చేసుకునేవారా లేక పురుషార్థం

Created by Universal Document Converter

చేస్తూ ఉన్నారా? ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడిగారా? పరిశీలించుకున్నారా? ఎందుకంటే మీరందరు విశేషంగా బాబాకి స్నేహి, సహయోగి, గారాభ స్వపరివర్తక పిల్లలు! అవును కదా! అవునా? బాబా మిమ్మల్ని ఏవిధంగా చూస్తున్నారో ఆవిధంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? అప్పుడప్పుడు కాకుండా సదా సంతుష్టంగా ఉంటున్నాం అనేవారు చేతులెత్తండి. సదా అనే మాట గుర్తు ఉంది కదా! కొంచెం నెమ్మదినెమ్మదిగా ఎత్తుతున్నారు. మంచిది. చాలా మంచిది. బహు కొద్దిమందే ఎత్తుతున్నారు. ఆలోచించి ఆలోచించి ఎత్తుతున్నారు. కానీ బాప్‌దాదా మాటిమాటికీ ధ్యాస ఇప్పిస్తున్నారు – ఇప్పుడు సమయం మరియు స్వయం రెండింటినీ చూడండి. సమయం యొక్క వేగం మరియు స్వయం యొక్క వేగం రెండింటినీ పరిశీలించుకోండి. పాస్‌విత్‌ఆనర్ అవ్వవలసిందే కదా! నేను బాబా యొక్క రాకుమారుడిని లేదా రాకుమారిని అని అనుకోండి. మిమ్మల్ని మీరు రాకుమారులుగా భావిస్తున్నారు కదా! రోజూ బాప్‌దాదా మీకు ఏమని ప్రియస్మృతులు చెప్తున్నారు? గారాభ పిల్లలకు అని చెప్తున్నారు. అయితే ఎవరు గారాభం అవుతారు? తండ్రిని అనుసరించేవారే గారాభ పిల్లలు అవుతారు. మరియు అనుసరించటం చాలా చాలా చాలా సహజం, ఏ కష్టం లేదు.

ఒక్క విషయాన్ని అనుసరిస్తే అన్ని విషయాలలో సహజంగా అనుసరించటం అవుతుంది. ఒకే మాట, అది మీకు బాబా రోజూ గుర్తు చేస్తూ ఉంటారు. అది ఏమిటో గుర్తు ఉంది కదా! ఆ మాట ఏమిటంటే – మిమ్మల్ని మీరు ఆత్మగా భావించి తండ్రినైన నన్ను స్మృతి చేయండి. ఒకే మాట కదా! అలా బాబాని స్మృతి చేసిన ఆత్మకి బాబా ఖజానా లభిస్తుంది, అటువంటి వారు సేవ చేయకుండా ఉండలేరు. ఎందుకంటే లెక్కలేనంత ప్రాప్తి, తరగని ఖజానా. దాత యొక్క పిల్లలు ఇతరులకు ఇవ్వకుండా ఉండలేరు. మీలో ఎక్కువమందికి ఏ టైటిల్ లభించింది? డబల్ విదేశీయులు. కనుక టైటిల్ కూడా డబల్. మిమ్మలందరినీ చూసి బాప్‌దాదాకి కూడా సంతోషం అనిపిస్తుంది మరియు ఓహో పిల్లలూ! ఓహో!! అనే పాట స్వతహాగానే వస్తుంది. మంచిది, రకరకాల దేశాల నుండి ఏ విమానంలో వచ్చారు? స్థూలంగా ఏ విమానంలో వచ్చినా కానీ బాప్‌దాదా ఏ విమానాన్ని చూస్తున్నారు? అతి స్నేహం అనే విమానంలో మీ ప్రియాతి ప్రియమైన ఇంటికి వచ్చారు. బాప్‌దాదా ఈరోజు ప్రతి ఒక్క బిడ్డకి ఇచ్చే విశేష వరదానం ఏమిటంటే – ఓ గారాభమైన, ప్రియమైన పిల్లలూ! సదా సంతుష్టమణి అయ్యి విశ్వంలో సంతుష్టత యొక్క ప్రకాశాన్ని వ్యాపింప చేయండి. సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం చేయాలి. కొంతమంది పిల్లలు అంటున్నారు – సంతుష్టంగా ఉండటం సహజం కానీ సంతుష్టం చేయటం కొంచెం కష్టం అనిపిస్తుంది అని అంటున్నారు. బాప్‌దాదాకి తెలుసు, ప్రతి ఒక్కరినీ సంతుష్టం చేయాలంటే ఆ విధి చాలా సహజమైనది, ఒకవేళ ఎవరైనా మీతో అసంతుష్టం అవుతున్నారు లేదా అసంతుష్టంగా ఉంటుంటే వారు ఎలాగూ అసంతుష్టం కానీ ఆ అసంతుష్టత యొక్క ప్రభావం మీపై కూడా కొంచెం పడుతుంది కదా! వ్యర్థ సంకల్పాలు అయితే వస్తాయి కదా! కానీ శుభ భావన, శుభ కామన అని బాప్‌దాదా ఏదైతే మంత్రం ఇచ్చారో ఆ మంత్రం యొక్క స్మృతి స్వరూపంగా మిమ్మల్ని మీరు ఉంచుకుంటే మీకు వ్యర్థ సంకల్పాలు నడవవు. వీరు ఇలాంటి వారు, అలాంటి వారు అని మీకు తెలుసు అయినా కానీ మిమ్మల్ని మీరు సదా అతీతంగా అంటే వారి తరంగాల నుండి అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అనుభవం చేస్కోండి. అప్పుడు మీ యొక్క అతీతం మరియు బాబాకి ప్రియం

Created by Universal Document Converter

అయిన స్థితి యొక్క తరంగాలు ఆ ఆత్మని చేరుకోనప్పటికీ వాయుమండలంలోకి అయితే తప్పక వెళ్తాయి. ఒకవేళ వారు ఎవరైనా పరివర్తన అవ్వకపోతే ఆ ఆత్మ యొక్క ప్రభావం కూడా మీపై పడుతుంది, వ్యర్ధ సంకల్పాల రూపంలో వాయుమండలంలో వ్యాపిస్తాయి. అందువలన మీరు అతీతం మరియు బాబాకి ప్రియంగా అయ్యి ఆ ఆత్మకు కూడా కళ్యాణం జరగాలనే శుభభావన, శుభకామన పెట్టుకోండి.

చాలాసార్లు పిల్లలు అంటున్నారు – వీరు పొరపాటు చేశారు కనుక మేము కూడా ఆవేశంగా చెప్పవలసి వస్తుంది అని అంటున్నారు. ఇలా మీ స్వభావం మరియు ముఖం కూడా కొంచెం ఆవేశపూరితంగా అయిపోతున్నాయి. వారు పొరపాటు చేశారు, మీరు ఆవేశపడ్డారు, అది పొరపాటు కాదా? వారు పొరపాటు చేశారు, మీరు మీ నోటితో ఆవేశంగా మాట్లాడారు, దీనిని క్రోధం యొక్క అంశం అని అంటారు, అది ఒప్పా? పొరపాటు చేసిన వారు, పొరపాటు చేసిన వారిని సరి చేయగలరా? ఈనాటి సమయానుసారంగా మీ మాట ఆవేశపూరితంగా చేసుకోవటంపై విశేష ధ్యాస పెట్టుకోండి. ఎందుకంటే గట్టిగా మాట్లాడటం లేదా గొడవగా మాట్లాడటం; వీటి కారణంగా వారు మారటం లేదు కానీ ఇది రెండవ నెంబరు వికారం యొక్క అంశం. పూలవర్షం కురుస్తున్నట్లుగా మాట్లాడాలి అని అంటారు. మధురమైన మాట, హర్షిత ముఖం, మధుర వృత్తి, మధుర దృష్టి, మధుర సంబంధ సంపర్కాలు ఇవి కూడా సేవకి సాధనాలు. అందువలన ఫలితం చూడండి – ఒకవేళ ఎవరైనా పొరపాటు చేశారనుకోండి, అది పొరపాటే, మీరు వారికి అర్ధం చేయించాలనే లక్ష్యంతో; మీది కూడా మరో లక్ష్యం కాదు, వీరికి అర్ధం చేయిస్తున్నాను లేదా శిక్షణ ఇస్తున్నాను అనుకుంటున్నారు ఇలా మీ లక్ష్యం చాలా మంచిది కానీ ఫలితం ఏమి కనిపిస్తుంది? వారు మారుతున్నారా? మీ ముందుకి రావడానికి భయపడుతున్నారు. మీరు పెట్టుకున్న లక్ష్యం పూర్తి కావటం లేదు అందువలన మీ మనసా సంకల్పం మరియు వాచా అనగా మాట మరియు సంబంధ సంపర్కాలను సదా మధురంగా చేస్కోండి. మధురంగా అంటే మహాన్‌గా తయారుచేస్కోండి. ఎందుకంటే వర్తమాన సమయంలో ప్రజలు ప్రత్యక్ష జీవితాన్ని చూడాలనుకుంటున్నారు. వాణి ద్వారా సేవ చేస్తుంటే దానికి ప్రభావితమై దగ్గరకి వస్తున్నారు, దీని వలన లాభమే కానీ ప్రత్యక్ష మధురత, మహానత, శ్రేష్ట భావనతో కూడిన నడవడిక మరియు ముఖాన్ని చూసి స్వయం కూడా పరివర్తన అవ్వాలనే ప్రేరణ పొందుతారు. మున్ముందు పరిస్థితులు పరివర్తన కానున్నవి, అటువంటి సమయంలో మీ అందరి ముఖం మరియు నడవడిక ద్వారా చాలా సేవ చేయవలసి ఉంటుంది. అందువలన మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఆత్మల పట్ల శుభ భావన, శుభ కామన యొక్క వృత్తి మరియు దృష్టి యొక్క సంస్కారం సహజంగా మరియు స్వతహాగా ఉందా? బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డని మాలలో మణిగా అంటే విజయీ మాలలోని మణిగా చూడాలనుకుంటున్నారు. మేము మాలలో మణిగా అయ్యేవాళ్ళం అని మిమ్మల్ని మీరు కూడా భావిస్తున్నారు కదా! కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు – 108 మాలలోకి నిమిత్తమైనవారే వస్తారు అని అనుకుంటున్నారు. కానీ బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు, 108 మాల అనే మాట భక్తిలోని మాల గురించి కానీ మీరు ప్రతి ఒక్కరు విజయీ పూసగా అయితే బాప్‌దాదా మాలను పేటలుగా పెంచుతారు. బాబా హృదయం యొక్క మాలలో విజయీ పిల్లలైన ప్రతి ఒక్కరికీ స్థానం ఉంటుంది. ఇది బాబా యొక్క గ్యారంటీ. స్వయాన్ని మనసా, వాచా, కర్మణా మరియు నడవడిక, ముఖంలో

Created by Universal Document Converter

విజయీగా తయారు చేసుకోవాలి అంతే. ఇష్టమైనా, తయారవుతారా? మీరు తయారైతే బాప్‌దాదా మిమ్మల్ని విజయీ మాలలో మణిగా చేయటం గ్యారంటీ.

అవుతారా? మంచిది, బాప్‌దాదా మాలలో మాలను తయారు చేయటం మొదలు పెడతారు. విజయీ మాలలోకి తీసుకురావటం బాబా పని కానీ విజయీగా అవ్వటం మీ పని. సహజమే కదా? లేక కష్టమా? కష్టమనిపిస్తుందా? కష్టమనిపించేవారు చేతులెత్తండి. అనిపిస్తుందా? కొంచెం కొంచెంగా, ఎవరికైనా అనిపిస్తుందా? బాప్‌దాదా అంటున్నారు - బాబా అని అంటున్నారు, బాబా అంటే వారసత్వం లభించదా? అందరూ వారసత్వానికి అధికారులు అంటే బాబా ఎంత సహజంగా వారసత్వాన్నిచ్చారు! సెకండులో అయిపోయే విషయం. మీరు నా బాబా అని తెలుసుకున్నారు, అంగీకరించారు, అప్పుడు బాబా ఏమన్నారు? నా పిల్లలు అని అన్నారు. పిల్లలు స్వతహాగానే వారసత్వానికి అధికారులు. అందరూ నా బాబా అని ఒకే మాట అంటారు అని బాబా అంటారు కదా! అవును కదా! నా బాబాయేనా! చేతులెత్తండి! నా బాబా అంటున్నారు అంటే నా వారసత్వం అవ్వలేదా? నా బాబా అంటున్నారంటే వారసత్వం కూడా మీదే అవుతుంది. వారసత్వం ఏమిటి? బాబా సమానంగా అవ్వటం, విజయీగా అవ్వటం. బాప్‌దాదా చూశారు - డబల్ విదేశీయులలో ఎక్కువమంది చేతిలో చేయి వేసుకుని నడుస్తారు. చేతిలో చేయి వేసి నడవటం ఫ్యాషన్. అదేవిధంగా బాబా చెప్తున్నారు - తండ్రి అయిన శివబాబా చేయి ఏది? పట్టుకోవడానికి స్థూల చేయి అయితే లేనేలేదు, కానీ ఏమి చేయి ఉంది? శ్రీమతమే బాబా చేయి. స్థూలంగా చేతిలో చేయి వేసి నడవటం ఎలాగైతే ఇష్టమనిపిస్తుందో అలాగే శ్రీమతం అనే చేతిలో చేయి వేసి నడవటం కష్టమా? బ్రహ్మాబాబాని చూశారు కదా! ప్రతి అడుగు శ్రీమతానుసారం నడవటం ద్వారా సంపూర్ణ ఫరిస్తా స్థితి చేరుకున్న ప్రత్యక్ష ఉదాహరణ చూశారు కదా! అవ్యక్త ఫరిస్తాగా అయిపోయారు కదా! అదేవిధంగా తండ్రిని అనుసరించండి. మేల్కోవటం దగ్గర్నుండి రాత్రి వరకు ప్రతి ఒక్క శ్రీమతాన్ని బాప్‌దాదా చెప్పారు. ఎలా మేల్కోవాలో, ఎలా నడవాలో, ఎలా కర్మ చేయాలో, మనస్సులో ఎటువంటి సంకల్పాలు చేయాలో మరియు సమయాన్ని శ్రేష్ఠంగా ఏవిధంగా గడపాలో... ఇలా రాత్రి నిద్రించే వరకు శ్రీమతం లభించింది. ఇది చేయాలా, వద్దా అని ఆలోచించవలసిన అవసరం కూడా లేదు, బ్రహ్మాబాబాని అనుసరించండి. బాప్‌దాదాకి పిల్లలపై ప్రాణప్రదమైన ప్రేమ ఉంది. ఒక్క బిడ్డని కూడా విజయీగా, రాజుగా కాకుండా చూడలేరు. ప్రతి ఒక్క బిడ్డ రాజా బిడ్డ! స్వరాజ్యాధికారులు, అందువలన మీ స్వరాజ్యాన్ని మర్చిపోకూడదు. అర్ధమైందా! బాప్‌దాదా చాలాసార్లు సూచించారు - సమయం అకస్మాత్తు మరియు ప్రమాదకరంలోకి రానున్నది. అందువలన ఎవరెడి మరియు అశరీరి స్థితి యొక్క అనుభవం తప్పకుండా ఉండాలి. ఎంత బిజీగా ఉన్నా కానీ బిజీగా ఉంటూ కూడా ఒక్క సెకండు అశరీరిగా అయ్యే అభ్యాసాన్ని ఇప్పటి నుండే చేసి చూడండి. మేము చాలా బిజీగా ఉంటున్నాము అని మీరు అంటారు, మానవులు ఎంత బిజీగా ఉన్నా కానీ దాహం వేస్తే ఏం చేస్తారు? మంచినీళ్ళు త్రాగుతారు కదా! ఎందుకంటే దాహం వేస్తే నీరు తప్పక త్రాగాలని తెలుసు. అదేవిధంగా మధ్యమధ్యలో అశరీరిగా, ఆత్మిక స్థితిలో ఉండే అభ్యాసం కూడా తప్పనిసరి. ఎందుకంటే రానున్న సమయంలో నలువైపుల అలజడిలో అచంచల స్థితి అవసరం. ఇప్పటి నుండీ చాలాకాలంగా అభ్యసించకపోతే అతి అలజడి సమయంలో అచంచలంగా ఏవిధంగా ఉండగలరు? రోజంతటిలో ఒకటి, రెండు నిమిషాలు

Created by Universal Document Converter

తీసైనా సరే సమయానుసారంగా ఆత్మిక స్థితి ద్వారా అశరీరిగా కాగలుగుతున్నానా? అని పరిశీలించుకోండి. పరిశీలించుకోండి మరియు పరివర్తన చేసుకోండి. ఇలా కేవలం పరిశీలించుకోవటమే కాదు, పరివర్తన కూడా చేస్కోండి. మాటిమాటికి ఈ అభ్యాసాన్ని పరిశీలించుకోవటం ద్వారా, పునరాలోచన చేయటం ద్వారా స్వతహా స్థితి తయారవుతుంది. బాప్‌దాదాతో స్నేహం ఉంది, ఈ విషయంలో అందరూ చేతులెత్తుతారు. ఉంది కదా స్నేహం! పూర్తి స్నేహం ఉందా! పూర్తిగా ఉందా, సగమే ఉందా? సగం లేదు కదా! స్నేహం ఉంది అయితే ప్రతిజ్ఞ ఏమిటి? ఏమి ప్రతిజ్ఞ చేశారు? వెంట వస్తారా? అశరీరి అయ్యి వెంట వస్తారా లేక వెనుక వస్తారా? ఈ ప్రతిజ్ఞ చేశారు కదా! చేతులెత్తించటం లేదు, తలలూపండి చాలు. చేతులెత్తితే అలసిపోతారు కదా! వెంట వెళ్ళాలే కానీ వెనుక ఉండిపోకూడదంటే బాబా ఎవరిని వెంట తీసుకువెళ్తారు? తన సమానమైనవారిని వెంట తీసుకువెళ్తారు. బాబాకి కూడా ఒంటరిగా వెళ్ళటం ఇష్టం ఉండదు. పిల్లలతో కలిసి వెళ్ళాలి. మరయితే వెంట వెళ్ళడానికి తయారే కదా! చేతులూపండి. తయారేనా? అందరూ వస్తారా? అందరూ వెళ్ళిపోవడానికి తయారేనా? బాబా వెళ్ళినప్పుడు వెళ్తారు కదా! ఇప్పుడు వెళ్ళరు కదా! ఇప్పుడు తిరిగి విదేశానికి వెళ్ళాలి. నష్టోమోహా స్మృతి స్వరూప అని బాబా ఆజ్ఞాపించినప్పుడు, గంట మ్రోగించిన ప్పుడు వెంట వెళ్ళాలి. తయారే కదా! స్నేహానికి గుర్తు కలిసి వెళ్ళటం. మంచిది, దూరంగా ఉన్నా కానీ ప్రతి బిడ్డ దగ్గరగా ఉన్నట్లు బాప్‌దాదా అనుభవం చేసుకుంటున్నారు. విజ్ఞాన సాధనాలు దూరాన్ని దగ్గర చేయగలుగు తున్నాయి, వాటి ద్వారా చూడగలుగుతున్నారు, మాట్లాడగలుగుతున్నారు అలాగే బాప్‌దాదా కూడా దూరంగా ఉన్న పిల్లలను అందరికంటే దగ్గరగా చూస్తున్నారు. దూరంగా లేరు, హృదయంలో నిండి ఉన్నారు. బాప్‌దాదా విశేషంగా తమ తమ అవకాశాన్ని అనుసరించి వచ్చిన పిల్లలను తన హృదయంలో, నయనాలలో ఇముడ్చుకుంటూ ఒకొక్కరిని వెంట వచ్చేవారిగా, వెంట ఉండేవారిగా, వెంట రాజ్యం చేసేవారిగా చూస్తున్నారు. ఈరోజు నుండి రోజంతటిలో మాటిమాటికి ఏ వ్యాయామం చేస్తారు? ఇప్పుడిప్పుడే ఒక్క సెకండులో ఆత్మాభిమాని, మీ శరీరాన్ని చూస్తూ కూడా అశరీరి స్థితిలో అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అనుభవం చేసుకోగలరు కదా! ఇప్పుడు ఒక్క సెకండులో అశరీరి భవ! (డ్రిల్ చేయించారు)

ఇలాగే మధ్యమధ్యలో రోజంతటిలో ఎలాగైనా ఒక్క నిమిషం తీసి ఈ అభ్యాసాన్ని పక్కా చేసుకోండి. విదేశీయులు లేదా దేశీయులు ఇద్దరూ కలిసి ఏవైతే ప్లాన్స్ లేదా ప్రోగ్రామ్ తయారు చేశారో వాటి గురించి బాబా చూశారు మరియు విన్నారు కూడా. మీ కార్యక్రమాల మధ్యలో బాప్‌దాదా కూడా తిరిగి చూశారు. అందరూ కలిసి భవిష్య తీవ్ర పురుషార్థానికి, పరివర్తన కొరకు ప్లాన్ తయారుచేసుకున్నారు, అది బాప్‌దాదాకి కూడా ఇష్టమే. కానీ ఏదైతే ప్లాన్ తయారుచేశారో దానిని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చేవారికి మరలా సంవత్సరం బాప్‌దాదా ఒక బహుమతి ఇస్తారు. కనుక ముందుకి వెళ్ళండి. ఈసారి ఇద్దరి సంఘటనలో పరోపకారి, సహయోగి అయ్యే ఉల్లాసాన్ని బాగా చూశారు. డబల్ విదేశీయులకి బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – డబల్ విదేశీయులకి బదులు డబల్ తీవ్ర పురుషార్థులు అని అనండి. బాప్‌దాదా పిల్లలైన మిమ్మలందరినీ విశ్వమనే వేదికపై హీరో పాత్రను అభినయించే హీరోలుగా చూపించాలనుకుంటున్నారు. అందరూ ఉత్సాహ ఉల్లాసాలతో వచ్చారు కూడా, ఉత్తరాలు కూడా చాలా వచ్చాయి, ప్రతి గ్రూప్ వారు

Created by Universal Document Converter

తమ స్మృతి చిహ్నాలను కూడా పంపారు. బాప్‌దాదా చూశారు - ఎవరైతే ప్రియస్మృతులు, ఉత్తరం లేదా ఈ మెయిల్ పంపారో వారందరికీ బాప్‌దాదా పేరుపేరున ఎదురుగా చూస్తూ కోటానుకోట్ల ప్రియస్మృతులు ఇస్తున్నారు. దూరంగా ఉన్నారు కానీ హృదయంలో నిండి ఉన్నారు. ఒకే సమయంలో 100 దేశాల వారందరు కలిశారు అందుకని బ్రాహ్మణ పరివారం అందరికీ సంతోషంగా ఉంది. ఈ సంఘటన ఎంత బాగా అనిపిస్తుందో! ఎక్కడెక్కడి నుండో మీ ఇంటికి మీరు వచ్చారు, బాప్‌దాదా మరియు పరివారాన్ని కూడా కలుసుకున్నారు. బాప్‌దాదా డబల్ విదేశీయుల కొరకు విశేష అవకాశం ఇచ్చారు కనుక విశేషంగా ఎగరవలసి ఉంటుంది. నడవటం కాదు, ఎగరాలి. డబల్ తీవ్ర పురుషార్థి గ్రూపు ఇది, మీ పేరుని మీరు గుర్తు పెట్టుకోవాలి. మామూలుగా కూడా విభిన్నమైన వస్తువులు ప్రియంగా అనిపిస్తాయి. అలాగే ఇక్కడ కూడా రకరకాల దేశాల నుండి వచ్చి ఒక స్థానంలో సంఘటితమైన దృశ్యం కూడా చాలా బాగా అనిపిస్తుంది. ఇప్పుడు మీరయితే చూడలేరు కానీ బాప్‌దాదా అయితే చూస్తారు కదా! (కొందరు టి.వి ల ద్వారా చూస్తున్నారు) మంచిది. విజ్ఞానం అనేది మీ సేవ కొరకు, పురుషార్థం కొరకే ఉంది. మీరు సంపన్నం అయిపోతే విజ్ఞానం సమాప్తం అయిపోతుంది. పరిశుద్ధమైన మీ రాజ్యంలోకి వస్తుంది. అక్కడ విజ్ఞాన సాధనాలు మీకు సేవ చేస్తాయి కానీ నిర్విఘ్నంగా. ఎవరైతే నిమిత్తంగా అయ్యి ప్లాన్ తయారుచేశారో, ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారో ఆ నిమిత్త టీచర్స్ లేచి నిల్చోండి. ఇక్కడే ఉన్నారు. సేవలో విదేశీ టీచర్స్ ఎవరైతే నిమిత్తమయ్యారో వారు నిల్చోండి. ఇలా నిమిత్తమైన సేవాధారి గ్రూపుకి విశేషంగా బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు. అలాగే అని హాజరయ్యారు కనుక చాలా చాలా శుభాకాంక్షలు.

డబల్ పురుషార్థి విదేశి పాండవ సేన ఎవరైతే వచ్చారో వారు నిల్చోండి. డబల్ విదేశీ పాండవ సేన నిల్చోండి. పాండవుల యొక్క విశేషత ఏమని కీర్తించబడింది. బాబాని తోడు పెట్టుకున్నప్పుడు విజయీ అయ్యారు అనే మహిమ ఉంది పాండవులకు. పాండవపతిని తోడు తీసుకోవటం ద్వారా విజయీ అయ్యారు. మేము పాండవపతితో ఉన్నాం, పాండవపతి మాకు తోడు అని పాండవులు గుర్తు పెట్టుకోవాలి. మీ టైటిల్ ఏమిటి? పాండవులు కాదు, విజయీ పాండవులు. ఎప్పుడైనా కానీ పాండవులు అంటే విజయీ పాండవులు అనే అంటారు. మీరు వారే కదా! ఎన్నిసార్లు విజయం పొందారు? అనేకసార్లు అయ్యారు మరియు అనేకసార్లు అవుతూ ఉంటారు. సంఘటన బావుంది.

దేశీయులు లేదా విదేశీయులు ఎవరైనా కానీ శివశక్తులందరూ నిల్చోండి. శివశక్తుల గుంపు పెద్దదిగా ఉంది. మీ విశేషత ఏమిటి? శివశక్తుల విశేషత ఏమిటి? మీకు బాబాతో ఎంత సంబంధం ఉంది అంటే మీ స్మృతిచిహ్నాంలో కూడా మిమ్మల్ని శివశక్తి అని అంటారు. బాబాతో ఉన్న సంబంధాన్ని అర్ధకల్పం శివశక్తి అనే పేరుతో కీర్తించబడుతుంది. ఇప్పుడు కూడా శివబాబాతో తోడుగా ఉన్నారు మరియు కలిసి ఉన్నారు. సేవాధారి పిల్లలను చూసి ఓహో నా విశ్వపరివర్తక సాతీలూ ఓహో! అని అనుకుంటారు. అందరితో కలుసుకున్నాను కదా! సమయానుసారంగా ఇది అయితే మారుతూ ఉంటుంది.

బాప్‌దాదా తనువుని కూడా నడిపించవలసి ఉంటుంది కదా! చూస్కోవలసి ఉంటుంది. బాప్‌దాదాలు ఇద్దరినీ ఇముడ్చుకునే పాత్ర ఆ బిడ్డ చాలా బాగా అభినయించింది. 40సం॥లుగా పాత్ర అభినయిస్తూ ఉంది. 39 సం॥లు పూర్తయినవి. ఈ అవ్యక్త పాత్ర అద్భుతం! బాప్‌దాదా

Created by Universal Document Converter

వీరిద్దరికీ (నీలు అక్కయ్య, హంస అక్కయ్య); ఇంకా చాలామంది సహయోగులు ఉన్నారు కానీ వీరిద్దరూ శరీరం (దాదీ) యొక్క నాడిని గుర్తించి శరీరాన్ని నడిపించటం బాగా నేర్చుకున్నారు. ఇంకా చాలామంది సహయోగులు ఉన్నారు. వారు కూడా చేతులెత్తండి. శరీరం యొక్క నాడిని తెలుసుకుని యోగయుక్తులై నడిపించే పాత్రను చాలా బాగా అభినయించారు మరియు అభినయిస్తూ ఉండండి. మంచిది. ఇప్పుడు విశేష ఆహ్వానం మేర వచ్చిన భారతవాసీయులు నిల్చోండి. పాండవులు కూడా వచ్చారు. విశేష ఆహ్వానంపై వచ్చిన పాండవులు నిల్చోండి. పాలన తీసుకున్నవారు మరియు పాలన ఇచ్చే నిమిత్తులకు అదనపు భాగ్యం లభిస్తుంది. పాండవులు అయినా, శక్తులైనా విశేష పాత్రను అభినయించేవారి మస్తకంలో విశేష భాగ్యరేఖ మెరుస్తుంది. బాప్‌దాదా ఇప్పుడు భారతదేశీయుల సీజన్‌లో హోమ్‌వర్క్‌లో ఏ జోన్ వారు నెంబర్‌వన్ వచ్చారో ఫలితం అడుగుతారు. ఏ జోన్ అని అడుగుతారు, సెంటర్ కాదు. మధువనం అయినా కానీ మధువనం కూడా ఈ పోటీలో ఉంది. నెంబర్‌వన్ ఎవరు? ఇచ్చిన హోమ్‌వర్క్ యొక్క ఫలితం అడుగుతాను. ఇప్పుడు కొంచెం సమయం ఉంది, పరివర్తన  రావడానికి లేదా తీసుకురావడానికి ఆలశ్యమేమీ ఉండదు. కేవలం ధృడ సంకల్పం ఉండాలి, నెంబరు తీసుకునేటందుకు మధువనం వారికి కూడా అవకాశం ఉంది. మిగిలినదంతా బావుంది, బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, డబల్ లాటరీ లభించింది. ఎక్కడెక్కడి నుండో 100 దేశాల నుండి వచ్చి సంఘటితం అయ్యారు, ఒకే సమయంలో ఇంతమంది పరివారం కలుసుకోవటం, బాబాని కూడా కలుసుకోవటం మరియు కార్యక్రమాలు తయారుచేసుకోవటం ఇవన్నీ చేశారంటే అదృష్టవంతులు. మంచిది, అందరితో కలుసుకున్నాను కదా! కలుసుకోలేదు అని అనరు కదా? అందరితో కలుసుకోవటం అయిపోయింది.

మీ అందరి శుభ భావన మరియు శుభ ఆశీర్వాదాలతో ఈ రథం నడుస్తుంది. మీ అందరి స్నేహం అనే మందుతో ఈమె పాత్రను అభినయిస్తూ ఉంది. మార్గంలో పయనిస్తున్న బ్రాహ్మణుడు చిక్కుకున్నాడు అనే నానుడి ఒకటి ఉంది అదేవిధంగా నేను చిక్కుకునిపోలేదు కానీ నిమిత్తమయ్యాను అని ఈ బిడ్డ (దాదీ) కూడా అప్పుడప్పుడు అంటూ ఉంటుంది. కానీ కొంచెం చూసుకోవలసి ఉంటుంది కదా! మీరయితే సంతుష్టమే కదా! సంతుష్టమేనా? గ్రూపుల వారీగా కలుసుకోవాలంటే కుదరదు కదా! ఈ పాత్రను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తూ ఉంటారు, దాదీ ధైర్యంతో నిమిత్తంగా చేసుకున్నారు.

మంచిది, వ్యాయామం అయితే గుర్తు ఉంది కదా. మర్చిపోలేదు కదా, ఎందుకంటే ముమ్ముందు సమయం అతి హా హా కారాలతో ఉంటుంది అని బాప్‌దాదాకి తెలుసు. మీరు అందరికీ శక్తినివ్వవలసి ఉంటుంది, వారికి శక్తినివ్వటంలోనే మీ పురుషార్థం తీవ్రం అయిపోతుంది. ఇక కొద్ది సమయంలో సర్వశక్తులను ఇవ్వవలసి ఉంటుంది, ఇటువంటి ప్రమాదకర సమయంలో ఎంతమందికి మీరు ఇవ్వగలరో, కొద్దిమందికి ఇవ్వగలిగినా లేదా ఎక్కువ మందికి ఇవ్వగలిగినా వారే ద్వాపర, కలియుగాల్లో వారి యొక్క భక్తులుగా అవుతారు. సంగమయుగంలో ప్రతి ఒక్కరు తమ భక్తులను కూడా తయారు చేసుకుంటున్నారు ఎందుకంటే ఇచ్చినటువంటి సుఖం మరియు శాంతి వారి హృదయాలలో నిండిపోతుంది కనుక భక్తుల రూపంలో మీకు బదులు తీర్చుకుంటారు. మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క నయన సితారలకు, విశ్వ ఆధార మరియు ఉద్ధార ఆత్మలకు, మాస్టర్ దు:ఖహర్త సుఖకర్తలకు, విశ్వపరివర్తకులైన పిల్లలకు చాలా చాలా హృదయపూర్వక స్నేహం, హృదయపూర్వక ప్రియస్మృతులు మరియు కోటానుకోట్ల వరదానాలను స్వీకరించండి. మంచిది.

## సత్యమైన మరియు స్వచ్ఛమైన హృదయంతో పరమాత్మకు స్నేహిగా అయ్యి ప్రతి ప్రాప్తి యొక్క అనుభవానికి అధికారి అవ్వండి ...15-11-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క సత్యమైన మనస్సు, స్వచ్ఛమైన మనస్సు యొక్క స్నేహంతో బోళానాథుడైన బాబాని తమవారిగా చేసుకునే స్నేహి పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి మనస్పూర్వక స్నేహి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా ఓహో! నా స్నేహి పిల్లలూ! ఓహో!! అని పాటలు పాడుకుంటున్నారు. పరమాత్మని యొక్క ఈ స్నేహాన్ని కేవలం ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకోగలరు. ఇటువంటి స్నేహి పిల్లలు మనస్సుతో బాబాని జ్ఞాపకం చేస్తారు, సదా బాబా స్మృతిలోనే ఉంటారు వారే బాబా యొక్క హృదయసింహాసనాధికారులు అవుతారు. అటువంటి స్నేహి పిల్లలకు బాప్‌దాదా విశేషంగా అమృతవేళలో ఏదొక విశేష వరదానాన్ని ఇస్తారు ఎందుకంటే మనస్పూర్వక స్నేహానిచ్చే స్నేహి పిల్లలు బాప్‌దాదాని కూడా తమ వైపుకి ఆకర్షించుకుంటారు; ఎందుకంటే వారిది మనస్పూర్వకమైన, సత్యమైన స్నేహం. జీవితంలో స్నేహం లేకపోతే ఆ జీవితంలో ఆనందం ఉండదు. బాబా యొక్క నిస్వార్ధ, అవినాశి స్నేహం ఎంత ప్రియమైనదో పిల్లలైన మీ అందరూ అనుభవీలే. పరమాత్మ స్నేహం ఈ బ్రాహ్మణ జీవితానికి పునాది. అందువలన మీరందరు స్నేహానికి పాత్రులు మరియు అనుభవీ పిల్లలు. జ్ఞానం ఉంది కానీ జ్ఞానంతో పాటు పరమాత్మ స్నేహం కూడా అవసరం ఎందుకంటే ఎక్కడైతే స్నేహం ఉంటుందో అక్కడ అన్నీ అనుభవం చేసుకోవటం సహజం అనిపిస్తుంది. స్నేహ శక్తి బాబాకి చాలా సమీపంగా తీసుకువస్తుంది. స్నేహశక్తి అనేది బాప్‌దాదా యొక్క వరదాని హస్తం సదా తమ తలపై ఉన్నట్లు అనుభవం చేయిస్తుంది. స్నేహం అనేది సదా బాబా యొక్క ఛత్రచ్ఛాయగా అవుతుంది. స్నేహిలు సదా స్వయాన్ని బాబాని తోడుగా అనుభవం చేసుకుంటారు. స్నేహి ఆత్మ పసదా రమణీయంగా ఉంటుంది. నిస్సారంగా ఉండదు, రమణీయంగా ఉంటుంది. స్నేహి ఆత్మ సదా నిశ్చితంగా మరియు నిశ్చింతగా ఉంటుంది. స్నేహి స్వయాన్ని సదా బాబాని స్మృతి చేయటంలో సహజయోగిగా అనుభవం చేసుకుంటుంది. జ్ఞానం అనేది బీజం కానీ బీజంతో పాటు స్నేహం అనే నీరు కూడా కావాలి. బీజానికి నీరు అందకపోతే ఫలప్రాప్తి అనుభవం అవ్వదు. జ్ఞానంతో పాటు పరమాత్మని స్నేహం సదా సర్వప్రాప్తుల యొక్క ఫలాన్ని అనుభవం చేయిస్తుంది. స్నేహంలో ప్రాప్తుల యొక్క అనుభవం చాలా సహజం. కేవలం జ్ఞానం ఉండి స్నేహం లేకపోతే ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు వస్తాయి. స్నేహం గనుక ఉన్నట్లయితే సదా స్నేహ సాగరంలో లవలీనమై ఉంటారు. స్నేహి ఆత్మకు ఒక్క బాబాయే ప్రపంచం, సదా మస్తకంపై శ్రీమతం అనే చేయి ఉన్నట్లుగా అనుభవం చేసుకుంటారు. అవినాశి స్నేహం కల్పమంతా స్నేహిగా తయారుచేస్తుంది. సదా

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క నయన సితారలకు, విశ్వ ఆధార మరియు ఉద్ధార ఆత్మలకు, మాస్టర్ దు:ఖహర్త సుఖకర్తలకు, విశ్వపరివర్తకులైన పిల్లలకు చాలా చాలా హృదయపూర్వక స్నేహం, హృదయపూర్వక ప్రియస్మృతులు మరియు కోటానుకోట్ల వరదానాలను స్వీకరించండి. మంచిది.

## సత్యమైన మరియు స్వచ్ఛమైన హృదయంతో పరమాత్మకు స్నేహిగా అయ్యి ప్రతి ప్రాప్తి యొక్క అనుభవానికి అధికారి అవ్వండి ...15-11-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క సత్యమైన మనస్సు, స్వచ్ఛమైన మనస్సు యొక్క స్నేహంతో బోళానాథుడైన బాబాని తమవారిగా చేసుకునే స్నేహి పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి మనస్పూర్వక స్నేహి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా ఓహో! నా స్నేహి పిల్లలూ! ఓహో!! అని పాటలు పాడుకుంటున్నారు. పరమాత్మని యొక్క ఈ స్నేహాన్ని కేవలం ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకోగలరు. ఇటువంటి స్నేహి పిల్లలు మనస్సుతో బాబాని జ్ఞాపకం చేస్తారు, సదా బాబా స్మృతిలోనే ఉంటారు వారే బాబా యొక్క హృదయసింహాసనాధికారులు అవుతారు. అటువంటి స్నేహి పిల్లలకు బాప్‌దాదా విశేషంగా అమృతవేళలో ఏదొక విశేష వరదానాన్ని ఇస్తారు ఎందుకంటే మనస్పూర్వక స్నేహానిచ్చే స్నేహి పిల్లలు బాప్‌దాదాని కూడా తమ వైపుకి ఆకర్షించుకుంటారు; ఎందుకంటే వారిది మనస్పూర్వకమైన, సత్యమైన స్నేహం. జీవితంలో స్నేహం లేకపోతే ఆ జీవితంలో ఆనందం ఉండదు. బాబా యొక్క నిస్వార్ధ, అవినాశి స్నేహం ఎంత ప్రియమైనదో పిల్లలైన మీ అందరూ అనుభవీలే. పరమాత్మ స్నేహం ఈ బ్రాహ్మణ జీవితానికి పునాది. అందువలన మీరందరు స్నేహానికి పాత్రులు మరియు అనుభవీ పిల్లలు. జ్ఞానం ఉంది కానీ జ్ఞానంతో పాటు పరమాత్మ స్నేహం కూడా అవసరం ఎందుకంటే ఎక్కడైతే స్నేహం ఉంటుందో అక్కడ అన్నీ అనుభవం చేసుకోవటం సహజం అనిపిస్తుంది. స్నేహ శక్తి బాబాకి చాలా సమీపంగా తీసుకువస్తుంది. స్నేహశక్తి అనేది బాప్‌దాదా యొక్క వరదాని హస్తం సదా తమ తలపై ఉన్నట్లు అనుభవం చేయిస్తుంది. స్నేహం అనేది సదా బాబా యొక్క ఛత్రచ్ఛాయగా అవుతుంది. స్నేహిలు సదా స్వయాన్ని బాబాని తోడుగా అనుభవం చేసుకుంటారు. స్నేహి ఆత్మ పసదా రమణీయంగా ఉంటుంది. నిస్సారంగా ఉండదు, రమణీయంగా ఉంటుంది. స్నేహి ఆత్మ సదా నిశ్చితంగా మరియు నిశ్చింతగా ఉంటుంది. స్నేహి స్వయాన్ని సదా బాబాని స్మృతి చేయటంలో సహజయోగిగా అనుభవం చేసుకుంటుంది. జ్ఞానం అనేది బీజం కానీ బీజంతో పాటు స్నేహం అనే నీరు కూడా కావాలి. బీజానికి నీరు అందకపోతే ఫలప్రాప్తి అనుభవం అవ్వదు. జ్ఞానంతో పాటు పరమాత్మని స్నేహం సదా సర్వప్రాప్తుల యొక్క ఫలాన్ని అనుభవం చేయిస్తుంది. స్నేహంలో ప్రాప్తుల యొక్క అనుభవం చాలా సహజం. కేవలం జ్ఞానం ఉండి స్నేహం లేకపోతే ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు వస్తాయి. స్నేహం గనుక ఉన్నట్లయితే సదా స్నేహ సాగరంలో లవలీనమై ఉంటారు. స్నేహి ఆత్మకు ఒక్క బాబాయే ప్రపంచం, సదా మస్తకంపై శ్రీమతం అనే చేయి ఉన్నట్లుగా అనుభవం చేసుకుంటారు. అవినాశి స్నేహం కల్పవృక్షంలా స్నేహిగా తయారుచేస్తుంది. సదా

Created by Universal Document Converter

మనస్పూర్వక స్నేహం యొక్క అనుభవీనేనా? మధ్యలో స్నేహంలో ఏ లీకేజ్ లేదు కదా? అని ప్రతి ఒక్కరు స్వయాన్ని పరిశీలించుకోండి.ఏదైనా విశేషత గురించి కానీ, విశేష గుణం గురించి కానీ ఏ ఆత్మ పట్ల అయినా ఆకర్షితం అయితే పరమాత్మపై ప్రేమ అవినాశిగా ఉండడానికి బదులు లీకేజ్ ఉన్నట్లే. లీకేజ్ ఉన్నవారు సదా స్నేహిగా, సదా బాబా తోడుని, బాప్‌దాదా యొక్క వరదాని హస్తం సదా తలపై ఉన్నట్లుగా అనుభవం చేసుకోలేరు. అందువలనే జ్ఞాని ఆత్మలు ప్రియమే కానీ జ్ఞానంతో పాటు సత్యమైన మనస్సు, బాబా యొక్క అవినాశి స్నేహం అవసరం. ఒకవేళ జ్ఞానంతో పాటు బాబా యొక్క స్నేహం కొంచెం అయినా తక్కువ ఉంటే, సత్యమైన, స్వచ్ఛమైన మనస్సు యొక్క స్నేహం కొంచెం తక్కువగా ఉన్నా కానీ అక్కడక్కడ శ్రమ చేయవలసి ఉంటుంది. పురుషార్థంలో యుద్ధం చేయవలసి ఉంటుంది. అందువలన నిరంతర స్మృతి మరియు నిరంతర ప్రేమలో లీనమైపోయిన ఆత్మ పర్వతాన్ని దూదిగా చేసుకుంటుంది. ఎందుకంటే స్నేహంలో ప్రాప్తులు స్పష్టంగా అనుభవమవుతాయి. ఎందుకంటే ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ తక్కువగా ఉంటుంది. ప్రేమ మరియు స్నేహం తక్కువగా ఉంటే శ్రమ అనిపిస్తుంది.

కనుక ఈరోజు బాప్‌దాదా సత్యమైన మనస్సుతో బాబాకి స్నేహి, శ్రమముక్తులుగా సదా స్నేహసాగరంలో ఎంత వరకు లీనమై ఉన్నారు అనేది పరిశీలిస్తున్నారు. జ్ఞానం బీజం కానీ బీజానికి స్నేహమనే నీరు అవసరం. లేకపోతే సహజ ఫలం, ప్రాప్తుల యొక్క ఫలం, అనుభవాల యొక్క ఫలం తక్కువ అనుభవం అవుతాయి. ప్రస్తుత సమయంలో బాప్‌దాదా ప్రతి బిడ్డను ప్రతి ప్రాప్తి యొక్క అనుభవీమూర్తిగా చూడాలనుకుంటున్నారు. ప్రతి శక్తి యొక్క, ప్రతి ప్రాప్తి యొక్క, ప్రతి గుణం యొక్క అనుభవం అవుతుందా? అని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. అనుభవం అనే అధికారం ఉంటే ఆ అధికారం ముందు ఏ పరిస్థితి ప్రభావం వేయలేదు. నేను ఆత్మను అనే విషయం జ్ఞానం యొక్క తెలివితో పిల్లలందరికీ తెలుసు మరియు చెప్తారు కూడా కానీ నడుస్తూ, తిరుగుతూ ప్రతి సమయం ఆత్మ స్వరూపం యొక్క అనుభూతి ఉందా? జ్ఞానం యొక్క ప్రతి విషయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? అనుభవీమూర్తి ఎప్పుడైనా ఏ పరిస్థితిలోనైనా అచంచలంగా, స్థిరంగా ఉంటారు. అలజడిలోకి రారు ఎందుకంటే అధికారాలు అయితే చాలా ఉన్నాయి కానీ అన్నింటికంటే గొప్ప అధికారం అనుభవం యొక్క అధికారం. అనుభవం యొక్క అధికారం ఉన్నట్లయితే ప్రతి శక్తి, జ్ఞానం యొక్క ప్రతి పాయింట్, ప్రతి గుణం మీ ఆజ్ఞానుసారం నడుచుకుంటాయి. ఏ సమయంలో ఏ శక్తి కావాలంటే ఆ శక్తిని ఆహ్వానిస్తే సెకండులో సహయోగి అయిపోతుంది. ఒకవేళ అనుభవం యొక్క అధికారం తక్కువగా ఉంటే శ్రమ చేయవలసి ఉంటుంది. అనుభవీలు మాస్టర్ సర్వశక్తివంతులు. మాస్టర్ ఆజ్ఞాపిస్తే శక్తులు సమయానుసారంగా రాకపోవటం, శ్రమించాల్సిరావటం లేదా సమయం పట్టిందంటే మీరు మాస్టర్ సర్వశక్తివంతులు ఎలా అయినట్లు! ప్రతి సబ్జక్టు మరియు జ్ఞానం యొక్క ప్రతి పాయింట్, యోగశక్తి యొక్క అనుభవి అవ్వండి. నా బాబా, మధురమైన బాబా అని బాబాని జ్ఞాపకం చేసుకోగానే ఒక్క సెకండులో లీనమైపోవాలి; ఇటువంటి అనుభవం ఉందా? ఏ సమయంలో ఏ ధారణ అవసరమో ఆ సమయంలో ఆ ధారణ కార్యంలో ఉపయోగించగలుగుతున్నారా? లేక పని అయిపోయిన తర్వాత ఆలోచన వస్తే అనుభవం యొక్క అధికారమూర్తులు అని అనరు. యజమాని శక్తివంతుడు అయితే ప్రతి శక్తి, ప్రతి గుణం మీ ఆజ్ఞలో ఉన్నాయా? అనుభవం యొక్క అధికారం అనే సీటుపై లేదా సింహాసనంపై సదా

Created by Universal Document Converter

ఉంటున్నానా? అని ప్రతి ఒక్కరూ మిమ్మల్ని మీరు చూస్కోండి. అనుభవం అనే సీట్‌పై సెట్ అయ్యి ఉండేవారు అంటే సంకల్పం చేయగానే జరిగిపోవాలి, శ్రమ చేయనక్కర్లేదు. సమయం పట్టదు. ప్రతి శ్రీమతం ద్వారా జీవితం సహజంగా సంపన్నం అయిపోతుంది ఎందుకంటే ముందు చెప్పాను కదా - సత్యమైన, స్వచ్ఛమైన మనస్సు గల స్నేహి, లవలీన ఆత్మ గురించి బాప్‌దాదా కూడా హాజరైపోతారు. ఎవరైతే ప్రతి శ్రీమతాన్ని ఆచరించటంలో హాజరుగా ఉంటారో వారికి భగవంతుడు కూడా హాజరు అయిపోతారు. మీరు చిత్తం ప్రభూ! అనండి, ప్రభువు హాజరైపోతారు. సహజ స్మృతి అనేది బ్రాహ్మణ జీవితం యొక్క సహజ గుణం.

మొదటిసారిగా వచ్చినా కానీ లేక బాబావారిగా అయ్యి చాలాకాలం అయినా కానీ అందరికీ ప్రతి శక్తి మరియు గుణం సహజ సంస్కారం అయ్యిందా? ప్రతి ఒక్కరిలో ఏదొకటి సహజ సంస్కారంగా ఉంటుంది కదా! అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు బ్రాహ్మణ జీవితానికి యోగ్యంకానిది ఏదైనా జరిగితే ఏమంటారు? నా భావం ఇది కాదు, కానీ ఇది నా అలవాటు. ఎలాగైతే ఆ బలహీన సంస్కారం సహజ సంస్కారంగా అయిపోయిందో అదేవిధంగా బ్రాహ్మణాత్మకి ప్రతి శక్తి ఒక సహజ సంస్కారం. బలహీన సంస్కారం ఏదైతే తయారయ్యిందో అది దేహాభిమానానికి గుర్తు. మరయితే అర్థమైందా; జ్ఞానిఆత్మతో పాటు బాబాతో మనస్పూర్వక స్నేహం అన్నింటినీ సహజం చేస్తుంది. స్నేహమే బ్రాహ్మణ జీవితంలో సహయోగమిస్తుంది మరియు స్నేహం అనేది స్మృతిని కష్టతరం చేయదు, మర్చిపోవటమే కష్టంగా ఉంటుంది. స్నేహిని మర్చిపోవటం కష్టంగా, స్మృతి చేయటం సహజంగా అనిపిస్తుంది.

అయితే బాప్‌దాదా వర్తమాన సమయంలో ప్రతి ఒక్క బిడ్డని ఇప్పుడు ఏ రూపంలో చూస్తున్నారు? ఎందుకంటే సమయం యొక్క వేగం అకస్మాత్తు ఆటను చూపిస్తూ ఉంది అందువలన బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను బాబా సమానంగా చూడాలనుకుంటున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో బాబా యొక్క మూర్తి ప్రత్యక్షమవ్వాలి. ప్రతి ఒక్కరి నయనాలలో ఆత్మీయత యొక్క నషా ఉండాలి. ముఖంలో సర్వప్రాప్తుల యొక్క చిరునవ్వు ఉండాలి, ప్రతి నడవడికలో నిశ్చయం యొక్క నషా ఉండాలి. వచ్చినవారందరు నిశ్చయబుద్ధి కదా! నిశ్చయబుద్ధి, చేతులెత్తండి! మంచిది, శుభాకాంక్షలు. కానీ నిశ్చయబుద్ధి యొక్క గుర్తు ఏమి చెప్తారు? నిశ్చయబుద్ధి తర్వాత ఏమంటారు? నిశ్చయబుద్ధి తర్వాత? విజయీ. నిశ్చయబుద్ధికి గుర్తు - విజయీ. మరయితే సదా నిశ్చయబుద్ధి అయిన వారి గుర్తు ఏమయ్యింది? సదా విజయీయా లేక అప్పుడప్పుడు విజయీయా? సదా విజయీగా ఉంటారు కదా! ఇప్పుడు సమయాన్ని అనుసరించి నిశ్చయబుద్ధికి ప్రత్యక్ష రుజువు విజయీ ఆత్మగా ఉండటం. ప్రయత్నం అనే మాటే లేదు. అనుకుంటున్నాను, ప్రయత్నిస్తున్నాను, అవ్వాలి...ఇలాంటి మాటలు వారి నోటి నుండి రావు. వారి నోటి నుండి సదా విజయం యొక్క ప్రత్యక్ష రుజువు కనిపిస్తుంది.

బాప్‌దాదా చూశారు - పిల్లలందరూ పురుషార్థీలే కానీ మధ్యమధ్యలో సోమరితనం అనేది పురుషార్థాన్ని తీవ్రం చేయడానికి బదులు బలహీనం చేసేస్తుంది. తిరిగి బాప్‌దాదాకి కూడా చాలా మధురాతి మధుర విషయాలు చెప్తున్నారు. ఏమంటున్నారు? ఏమంటున్నారో మిమ్మల్ని మీరు అడగండి. అయిపోతుంది, అవ్వాల్సిందే, సమయానికి చేరిపోతాం... ఈ సోమరితనం చేసిన ప్రతిజ్ఞను నిలుపుకోనివ్వదు. బాబా మేము కలిసే ఉన్నాం మరియు కలిసే వెళ్తాం, చేతిలో

Created by Universal Document Converter

చేయి వేసి వెళ్తాం అని ఏదైతే ప్రతిజ్ఞ చేశారో ఆవిధంగా సమానంగా ఇకాకుండా కలిసి ఎలా వెళ్తారు? ఒక విషయం గురించి మాత్రం బాప్‌దాదాకి విశేషంగా సంతోషంగా ఉంది; ఏ విషయం గురించి? నడుస్తూ ఉన్న లేదా ఎగురుతూ ఉన్న పిల్లలు ఇద్దరూ కూడా బాబాపై ప్రేమలో మంచిమార్కులు పొందారు, సంపూర్ణంగా, సంపన్నంగా అవ్వటం అనేది వేరే విషయం కానీ బాబాపై ప్రేమ ఉంది, ప్రేమలో మంచిమార్కులు పొందారు. కానీ ఇప్పుడు సమానంగా అవ్వటంలో కూడా మార్కులు పొందాలి. బాబా మాటయే పిల్లల మాట, బాబా కర్మయే పిల్లల యొక్క కర్మ ఇలా సమానంగా అయ్యేటందుకు కేవలం ఒక మాటను సహజంగా ప్రత్యక్షంలోకి తీసుకురండి. చెప్పటానికి సహజమైనదే; ఆ ఒక్క మాట– బాప్‌దాదా చేయించేవారు. సహజంగా ఆత్మాభిమాని అవ్వటంలో కూడా నేను ఆత్మను, ఈ కర్మేంద్రియాల ద్వారా చేయించేవాడిని అనుకోవాలి మరియు ప్రతి కార్యంలో చేయించేవారు బాబా, నేను నిమిత్తుడను అనుకోవాలి. ఎందుకంటే రెండు మాటల కారణంగానే విఘ్నం వస్తుంది ఆ రెండు మాటలు – నేను మరియు నాది. చేయించేవారు బాబా అనే మాటతో నేను మరియు నాది అనేది సమాప్తి అయిపోతుంది. నేను నిమిత్తం, నిమిత్తంగా చేసిన వారు చేయిస్తున్నారు, నాది అనేది లేదు. మరయితే విన్నారా, బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో! 1. సత్యమైన, స్వచ్ఛమైన మనస్పూర్వక స్నేహం. బోళానాథుడైన బాబా సత్యమైన మనస్సుకి చాలా సహజంగా రాజీ అయిపోతారు. బోళానాథుడే రాజీ అయిపోయినప్పుడు ధర్మరాజు కూడా కన్నెత్తి చూడలేరు. ధర్మరాజుకి కూడా వీడ్కోలు (బై, బై) చెప్పి వెళ్ళిపోతారు. ఆయన కూడా బాబా సమాన పిల్లలైన మీకు వంగి నమస్కరిస్తారు. మీరు బాబాకి అంత ప్రియమైనవారు కానీ స్నేహంలో ఏ లీకేజ్ లేదు కదా అని పరిశీలించుకోండి. మీ దేహాభిమానం లేదా ఇతరుల ఏదొక విశేషతకు ప్రభావితం అవ్వటం అనే లీకేజ్ సమాప్తి అయిపోవాలి. అనుభవీమూర్తులు అవ్వాలి.

ఈరోజు మొదటిసారిగా ఎవరైతే వచ్చారో వారు లేచి నిల్చోండి. క్లాస్‌లో సగంమంది మొదటిసారిగా వచ్చినవారు, చాలా మంచిది, కూర్చోండి. ఇప్పుడు వచ్చినా కానీ బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే ఇప్పుడు ఆలశ్యం అనే బోర్డ్ అయితే పెట్టారు కానీ బాగా ఆలశ్యం అనే బోర్డ్ పెట్టలేదు. అందువలన ఆలశ్యంగా వచ్చారు కానీ తీవ్రపురుషార్ధియై ముందుకి వెళ్ళిపోవాలి. ఒకవేళ ఈ సంగమయుగి సమయాన్ని ఒకొక్క సెకండుని సఫలం చేసుకుంటే సఫలత మీ జన్మసిద్ధఅధికారం అయిపోతుంది కానీ దయచేసి ధ్యాస పెట్టండి. సెకండు కూడా వ్యర్ధమవ్వకూడదు. ధ్యాస అనే విషయంపై గమనం పెట్టుకుని వెళ్ళాలి. మొదటిసారిగా వచ్చిన వారికి మేము ముందుకి వెళ్ళిపోతాం అనే ధైర్యం ఉల్లాసం ఉన్నాయా? ఉన్నవారు చేతులెత్తండి. టి.వి లో చూపించండి. లెక్క అడుగుతాను. అయినా కానీ బాప్‌దాదా మమీ అందరిపై పెట్టుకునే శుభ సంకల్పం ఏమిటంటే వెనుక వచ్చినా కానీ ముందుకి వెళ్ళి చూపిస్తారు. చూపిస్తారు కదా! ఎంతమంది లేచారో అంతమంది చప్పట్లు కొట్టండి. మంచిది, ఉల్లాసం ఉంది, ఉల్లాసంలోనే నడుస్తూ ఉండాలి.

బాప్‌దాదా అమృతవేళ పిల్లలందరి యొక్క చాలా మంచి మంచి ఆత్మిక సంభాషణ వింటూంటారు. రోజూ ఎక్కువమంది ఏమి చెప్తారో తెలుసా? ఎక్కువమంది ప్రతిజ్ఞ చేస్తారు – ఈ బలహీనతను ఈనాటి నుండి ఇక రానివ్వము... ఇలా లక్ష్యం పెట్టుకుంటారు కానీ లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకురావటంలో సమయం పట్టేస్తుంది. ఒక్కదెబ్బతో బలిహారం అవ్వటం లేదు,

Created by Universal Document Converter

ఆలోచించగానే చేసేయాలి ఇప్పుడు ఇటువంటి తీవ్రవేగాన్ని తయారుచేస్కోండి. ఆలోచించటం మరియు చేయటం రెండూ సమానంగా ఉండాలి. ఆలోచించేది ఈరోజు కానీ చేయడానికి కొన్ని రోజులు, నెలలు పట్టేస్తున్నాయి, ఆ నెలల్లో అకస్మాత్తుగా ఏదైనా జరిగితే ఏమి గతి ఉంటుంది? బాప్‌దాదాకి ఒకొక్క బిడ్డపై విశేష ప్రేమ ఉంది, అందువలన బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే అందరూ బాబా సమానంగా అయిపోయి ఇప్పుడు తోడుగా ఉంటున్నారు, తోడుగా వెళ్ళాలి, కలిసే ఇంటికి వెళ్ళాలి మరియు తిరిగి రాజ్యం చేయడానికి మొదటి జన్మలో కలిసే రావాలి. ఇది ఇష్టమైనవారు చేతులెత్తండి. మీ సీట్‌ని బుక్ చేసుకోండి. చేసుకుంటారా లేక ఆలోచిస్తారా? ఆలోచిస్తారా లేక బుక్ చేసుకుంటారా? బుక్ చేసుకోవలసిందే అనుకునేవారు చేతులెత్తండి. బుక్ చేసుకోవలసిందే, ఓహో! వచ్చిన వి.ఐ.పిలు కూడా చేతులెత్తుతున్నారు అద్భుతం, శుభాకాంక్షలు.

**నలువైపుల ఉన్న తీవ్రపురుషార్థి ఆత్మలకు, మనోభిరాముని యొక్క సత్యమైన మనస్సు కలిగిన స్నేహి పిల్లలకు, సదా స్వయం మరియు సేవలో ముమ్ముందుకి ఎగురుతూ ఉండే ఎగిరేకళ కలిగిన పిల్లలకు, సదా అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి శ్రీమతాన్ని జీవితంలోకి తీసుకువచ్చేవారికి బాబా సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్పూర్వక వరదానాలను స్వీకరించండి. దేశ విదేశాలలోని పిల్లలందరినీ బాప్‌దాదా తన హృదయంలో ఇముడ్చుకుంటూ నమస్తే.**

## ఫుల్‌స్టాప్ (బిందువు) పెట్టి, సంపూర్ణ పవిత్రతను ధారణ చేసి, మనసాశక్తి ద్వారా సుఖం-శాంతి యొక్క బిందువు ఇచ్చే సేవ చేయండి .... 30-11-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న మహాన్ పిల్లలను చూస్తున్నారు. ఏమి మహానత చేసారు? ప్రపంచం ఏదైతే అసంభవం అంటుందో దానిని సహజంగా సంభవం చేసి చూపించారు, అదే పవిత్రత యొక్క వ్రతం. మీరందరు పవిత్రత యొక్క వ్రతాన్ని ధారణ చేసారు కదా! బాప్‌దాదా ద్వారా పరివర్తన యొక్క దృఢసంకల్పం యొక్క వ్రతం తీసుకున్నారు. వ్రతం తీసుకోవటం అంటే వృత్తి ద్వారా పరివర్తన చేసుకోవటం. వృత్తిని ఎలా పరివర్తన చేసుకున్నారు? మనమందరం సోదరులం అనే సంకల్పం చేసారు, ఈ వృత్తి యొక్క పరివర్తన ద్వారా ఎన్ని విషయాలలో పరివర్తన వచ్చింది, భక్తిలో కూడా వ్రతం పెట్టుకుంటారు కానీ మీరందరు దృఢసంకల్పం చేసారు, ఎందుకంటే బ్రాహ్మణ జీవితానికి పునాది - పవిత్రత, మరియు పవిత్రత ద్వారానే పరమాత్మ ప్రేమ మరియు పరమాత్మ ప్రాప్తులు లభిస్తాయి. మహాత్ములు దీనిని కఠినంగా భావిస్తారు, అసంభవంగా భావిస్తారు కానీ మీరు పవిత్రతను స్వధర్మంగా భావిస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు, కొంతమంది మంచి, మంచి పిల్లలు ఉన్నారు, వారు సంకల్పం చేస్తున్నారు మరియు దృఢసంకల్పం ద్వారా ప్రత్యక్షంలో పరివర్తన చూస్తున్నారు. ఇలా నలువైపుల ఉన్న మహాన్ పిల్లలకు బాప్‌దాదా చాలా-చాలా హృదయపూర్వక ఆశీర్వాదాలు ఇస్తున్నారు.

మీరందరు కూడా మనసా, వాచా, కర్మణా, వృత్తి, దృష్టి ద్వారా పవిత్రతను అనుభవం చేసుకుంటున్నారు కదా! పవిత్ర వృత్తి అంటే ప్రతి ఆత్మ పట్ల శుభభావన, శుభకామన. దృష్టి

Created by Universal Document Converter

ఆలోచించగానే చేసేయాలి ఇప్పుడు ఇటువంటి తీవ్రవేగాన్ని తయారుచేస్కోండి. ఆలోచించటం మరియు చేయటం రెండూ సమానంగా ఉండాలి. ఆలోచించేది ఈరోజు కానీ చేయడానికి కొన్ని రోజులు, నెలలు పట్టేస్తున్నాయి, ఆ నెలల్లో అకస్మాత్తుగా ఏదైనా జరిగితే ఏమి గతి ఉంటుంది? బాప్‌దాదాకి ఒకొక్క బిడ్డపై విశేష ప్రేమ ఉంది, అందువలన బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే అందరూ బాబా సమానంగా అయిపోయి ఇప్పుడు తోడుగా ఉంటున్నారు, తోడుగా వెళ్ళాలి, కలిసే ఇంటికి వెళ్ళాలి మరియు తిరిగి రాజ్యం చేయడానికి మొదటి జన్మలో కలిసే రావాలి. ఇది ఇష్టమైనవారు చేతులెత్తండి. మీ సీట్‌ని బుక్ చేసుకోండి. చేసుకుంటారా లేక ఆలోచిస్తారా? ఆలోచిస్తారా లేక బుక్ చేసుకుంటారా? బుక్ చేసుకోవలసిందే అనుకునేవారు చేతులెత్తండి. బుక్ చేసుకోవలసిందే, ఓహో! వచ్చిన వి.ఐ.పిలు కూడా చేతులెత్తుతున్నారు అద్భుతం, శుభాకాంక్షలు.

**నలువైపుల ఉన్న తీవ్రపురుషార్థి ఆత్మలకు, మనోభిరాముని యొక్క సత్యమైన మనస్సు కలిగిన స్నేహి పిల్లలకు, సదా స్వయం మరియు సేవలో ముమ్ముందుకి ఎగురుతూ ఉండే ఎగిరేకళ కలిగిన పిల్లలకు, సదా అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి శ్రీమతాన్ని జీవితంలోకి తీసుకువచ్చేవారికి బాబా సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్పూర్వక వరదానాలను స్వీకరించండి. దేశ విదేశాలలోని పిల్లలందరినీ బాప్‌దాదా తన హృదయంలో ఇముడ్చుకుంటూ నమస్తే.**

## ఫుల్‌స్టాప్ (బిందువు) పెట్టి, సంపూర్ణ పవిత్రతను ధారణ చేసి, మనసాశక్తి ద్వారా సుఖం-శాంతి యొక్క బిందువు ఇచ్చే సేవ చేయండి .... 30-11-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న మహాన్ పిల్లలను చూస్తున్నారు. ఏమి మహానత చేసారు? ప్రపంచం ఏదైతే అసంభవం అంటుందో దానిని సహజంగా సంభవం చేసి చూపించారు, అదే పవిత్రత యొక్క వ్రతం. మీరందరు పవిత్రత యొక్క వ్రతాన్ని ధారణ చేసారు కదా! బాప్‌దాదా ద్వారా పరివర్తన యొక్క ధృఢసంకల్పం యొక్క వ్రతం తీసుకున్నారు. వ్రతం తీసుకోవటం అంటే వృత్తి ద్వారా పరివర్తన చేసుకోవటం. వృత్తిని ఎలా పరివర్తన చేసుకున్నారు? మనమందరం సోదరులం అనే సంకల్పం చేసారు, ఈ వృత్తి యొక్క పరివర్తన ద్వారా ఎన్ని విషయాలలో పరివర్తన వచ్చింది, భక్తిలో కూడా వ్రతం పెట్టుకుంటారు కానీ మీరందరు ధృఢసంకల్పం చేసారు, ఎందుకంటే బ్రాహ్మణ జీవితానికి పునాది - పవిత్రత, మరియు పవిత్రత ద్వారానే పరమాత్మ ప్రేమ మరియు పరమాత్మ ప్రాప్తులు లభిస్తాయి. మహాత్మలు దీనిని కఠినంగా భావిస్తారు, అసంభవంగా భావిస్తారు కానీ మీరు పవిత్రతను స్వధర్మంగా భావిస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు, కొంతమంది మంచి, మంచి పిల్లలు ఉన్నారు, వారు సంకల్పం చేస్తున్నారు మరియు ధృఢసంకల్పం ద్వారా ప్రత్యక్షంలో పరివర్తన చూస్తున్నారు. ఇలా నలువైపుల ఉన్న మహాన్ పిల్లలకు బాప్‌దాదా చాలా-చాలా హృదయపూర్వక ఆశీర్వాదాలు ఇస్తున్నారు.

మీరందరు కూడా మనసా, వాచా, కర్మణా, వృత్తి, దృష్టి ద్వారా పవిత్రతను అనుభవం చేసుకుంటున్నారు కదా! పవిత్ర వృత్తి అంటే ప్రతి ఆత్మ పట్ల శుభభావన, శుభకామన. దృష్టి

Created by Universal Document Converter

అంటే ప్రతి ఆత్మను ఆత్మిక స్వరూపంలో చూడాలి, స్వయాన్ని కూడా సహజంగా సదా ఆత్మికస్థితిలో అనుభవం చేసుకోవాలి. బ్రాహ్మణజీవితం యొక్క మహత్వమే, మనసా, వాచా, కర్మ యొక్క పవిత్రత. పవిత్రత లేకపోతే బ్రాహ్మణజీవితానికి ఏదైతే మహిమ ఉందో, సదా పవిత్రత బలం ద్వారా స్వయానికి స్వయం కూడా ఆశీర్వాదాలు ఇచ్చుకోగలరు, ఏమి ఆశీర్వాదం ఇస్తారు? పవిత్రత ద్వారా సదా స్వయం కూడా సంతోషం అనుభవం చేసుకుంటారు మరియు ఇతరులకు కూడా సంతోషం ఇస్తారు. పవిత్ర ఆత్మకు విశేషంగా మూడు వరదానాలు లభిస్తాయి – 1.స్వయానికి స్వయం వరదానం ఇచ్చుకుంటారు, వారు సహజంగా బాబాకి ప్రియంగా అవుతారు. 2. వరదాత బాబాకి సమీపంగా మరియు ప్రియంగా అవుతారు అందువలన బాబా యొక్క ఆశీర్వాదాలు సహజంగా లభిస్తాయి మరియు సదా ప్రాప్తిస్తాయి. 3.బ్రాహ్మణపరివారంలో ఎవరైతే విశేషంగా నిమిత్తంగా అయ్యారో, వారి ద్వారా కూడా ఆశీర్వాదాలు లభిస్తాయి. మూడు ఆశీర్వాదాల ద్వారా సదా ఎగురుతూ ఉంటారు మరియు ఎగిరింపచేస్తూ ఉంటారు. మీరందరు కూడా మిమ్మల్ని మీరు అడగండి, మిమ్మల్ని పరిశీలించు కోండి, పవిత్రత బలం మరియు పవిత్రత ఫలాన్ని అనుభవం చేసుకుంటున్నానా? అని. సదా ఆత్మికనషా,మనస్సులో నిశ్చయం ఉంటుందా? అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు అమృతవేళ కలయిక జరుపుకుంటున్నప్పుడు, ఆత్మిక సంభాషణలో ఏమి చెప్తున్నారో తెలుసా? పవిత్రత ద్వారా అతీంద్రియ సుఖం యొక్క ఫలం ఏదైతే లభిస్తుందో అది సదా ఉండటంలేదు అని. అప్పుడప్పుడు ఉంటుంది, అప్పుడప్పుడు ఉండటంలేదు ఎందుకంటే పవిత్రతకు ఫలమే – అతీంద్రియసుఖం. మిమ్మల్ని మీరు అడగండి – నేనెవరు? అని. సదా అతీంద్రియసుఖం యొక్క అనుభూతిలో ఉంటున్నారా లేదా అప్పుడప్పుడు ఉంటున్నారా? మిమ్మల్ని మీరు ఏమని పిలిపించుకుంటున్నారు? అందరు మీ పేరు వ్రాసేటప్పుడు ఏమి వ్రాస్తున్నారు? బి.కె...అని వ్రాస్తారు. మరియు మిమ్మల్ని మీరు మాస్టర్ సర్వశక్తివంతులు అని అంటున్నారు. అందరు కదా! మాస్టర్ సర్వశక్తివంతులేనా? ఎవరైతే మేము మాస్టర్ సర్వశక్తివంతులం, సదా, అప్పుడప్పుడు కాదు అనేవారు చేతులు ఎత్తండి! సదాయేనా? చూసుకోండి, ఆలోచించుకోండి, సదాయేనా? డబల్‌విదేశీయులు చేతులు ఎత్తడంలేదు, కొద్దిమందే ఎత్తుతున్నారు. టీచర్స్ ఎత్తండి, సదాయేనా? మామూలుగా ఎత్తకండి, ఎవరైతే సదా అంటున్నారో వారే ఎత్తండి! చాలా కొద్దిమంది ఉన్నారు. పాండవులు ఎత్తండి, వెనుక ఉన్నవారు, చాలా కొద్దిమంది ఉన్నారు. మొత్తం సభ చేతులు ఎత్తడంలేదు. మరి మాస్టర్ సర్వశక్తివంతులు అయితే ఆ సమయంలో శక్తులు ఎక్కడికి వెళ్ళిపోతున్నాయి? మాస్టర్ అంటేనే బాబా కంటే కూడా ఉన్నతంగా ఉండేవారు అని అర్థం. కనుక పరిశీలన చేసుకోండి, తప్పకుండా పవిత్రత పునాదిలో ఏదోక బలహీనత ఉన్నట్లే. ఏమి బలహీనత ఉంది?

మనస్సులో అంటే సంకల్పంలో బలహీనత, మాటలో బలహీనత లేదా కర్మలో బలహీనత లేదా స్వప్నంలో కూడా బలహీనత ఉన్నట్లే ఎందుకంటే పవిత్ర ఆత్మ యొక్క మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కాలు, స్వప్నం స్వతహాగానే శక్తిశాలిగా ఉంటాయి. ఎప్పుడైతే వృత్తిని మార్చుకునే వ్రతం తీసుకున్నారో ఇక అప్పుడప్పుడు అనేది ఎందుకు వస్తుంది? సమయాన్ని చూస్తున్నారు, సమయం యొక్క పిలుపు, భక్తుల పిలుపు, ఆత్మల పిలుపు వింటున్నారు మరియు అకస్మాత్తు అనే పాఠం అందరికీ పక్కాగా ఉంది అయినా పునాదిలో బలహీనత అంటే పవిత్రత

Created by Universal Document Converter

యొక్క బలహీనత ఉంది. ఒకవేళ మాటలో కూడా శుభభావన, శుభకామన లేకుండా పవిత్రతకు వ్యతిరేకంగా ఉంటే కూడా సంపూర్ణ పవిత్రత యొక్క సుఖమైన అతీంద్రియ సుఖం అనుభవం అవ్వదు ఎందుకంటే బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యమే అసంభవాన్ని సంభవం చేయటం. దీనిలో ఇంత మరియు అంత అనే మాట రాదు కానీ ఎంత ఉండాలో అంత ఉండటంలేదు. రేపు అమృతవేళ విశేషంగా ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు, ఇతరుల గురించి ఆలోచించకూడదు, చూడకూడదు కానీ మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - ఎంత శాతంలో పవిత్రత వ్రతాన్ని నిలుపుకుంటున్నాను? అని. నాలుగు విషయాలు పరిశీలన చేసుకోవాలి - 1.వృత్తి, 2.సంబంధ, సంపర్కంలో శుభ భావన, శుభకామన, వీరు ఇంతే అని అనకూడదు కానీ ఆ ఆత్మ పట్ల కూడా శుభభావన ఉండాలి. మీరందరు మిమ్మల్ని మీరు విశ్వపరివర్తకులు అనుకుంటున్నారు కదా, అందరు కదా? ఎవరైతే స్వయాన్ని విశ్వపరివర్తకులుగా అనుకుంటున్నారో వారు చేతులు ఎత్తండి? దీనిలో చాలా మంచిగా చేతులు ఎత్తారు, దీనిలో కూడా శుభాకాంక్షలు. కానీ బాప్‌దాదా మిమ్మలందరినీ ఒక ప్రశ్న అడుగుతున్నారు? అడగమంటారా? ప్రశ్న అడగమంటారా? ఎప్పుడైతే మీరు విశ్వపరివర్తకులో, విశ్వపరివర్తనలో ఈ ప్రకృతి, పంచతత్వాలు కూడా వస్తాయి మరి వాటిని పరివర్తన చేయగల్గు తున్నప్పుడు మిమ్మల్ని మీరు మరియు సహయోగులను, పరివారాన్ని పరివర్తన చేయలేరా? విశ్వపరివర్తకులు అంటే ఆత్మలను, ప్రకృతిని, అందరినీ పరివర్తన చేయాలి. కనుక మీ ప్రతిజ్ఞను జ్ఞాపకం చేసుకోండి, అందరు బాబాతో చాలా సార్లు ప్రతిజ్ఞ చేసారు కానీ బాప్‌దాదా ఇదే చూస్తున్నారు, సమయం చాలా వేగంగా వస్తుంది, అందరి పిలుపు చాలా పెరిగిపోతుంది మరి ఆ పిలుపుని వినేవారు మరియు పరివర్తన చేసే ఉపకారి ఆత్మలు ఎవరు? మీరే కదా!

బాప్‌దాదా మొదటే చెప్పారు, పరోపకారి లేదా విశ్వఉపకారి అయ్యే టందుకు మూడు మాటలను సమాప్తి చేయాలి. తెలుసు కదా! తెలుసు కోవటంలో తెలివైనవారు, బాప్‌దాదాకి తెలుసు, అందరు తెలివైనవారు. మొదటి మాట, పరచింతన, పరదర్శనం మరియు మూడవది పరమతం. ఈ మూడు పర అనే మాటలను సమాప్తి చేస్తే పరోపకారి అవుతారు. విఘ్నరూపంగా అయ్యేవి ఈ మూడు మాటలే, జ్ఞాపకం ఉంది కదా! క్రొత్త విషయాలు కాదు. రేపు అమృతవేళ పరిశీలన చేసుకోవాలి, బాప్‌దాదా కూడా చక్రం తిరుగుతారు, ఏమి చేస్తున్నారో చూస్తాను. ఎందుకంటే ఇప్పుడు సమయ ప్రమాణంగా, పిలుపునుసరించి ప్రతి ఒక దు:ఖీ ఆత్మకు మనసాశక్తి ద్వారా సుఖం, శాంతి యొక్క బిందువు ఇవ్వాలి. కారణం ఏమిటి? బాప్‌దాదా అప్పుడప్పుడు పిల్లలను అకస్మాత్తుగా చూస్తున్నారు, ఏమి చేస్తున్నారు? అని. ఎందుకంటే పిల్లలంటే ఇష్టం కదా, మరియు పిల్లల వెంటే వెళ్ళాలి, ఒంటరిగా వెళ్ళరు. వెంట వెళ్తారు కదా! వెళ్తారా! వెళ్తారా! వెంట వెళ్తారా? ముందు కూర్చున్నవారు చేతులు ఎత్తడంలేదు. అంటే వెంట వెళ్ళరా? వెళ్ళాలి కదా! బాప్‌దాదా కూడా పిల్లల కారణంగా, ఎడ్వాన్స్‌పార్టీ కూడా అంటే మీ దాదీలు, మీ విశేషమైన పాండవులు, మీ కోసం ఎదురుచూస్తున్నారు, వారి మనస్సులో కూడా ప్రతిజ్ఞ పక్కాగా ఉంది, మేమందరం వెంటే వెళ్తాము అని. కొద్దిమంది కాదు, అందరం వెంట వెళ్తాము అని.కనుక రేపు అమృతవేళ మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోవాలి, ఏ విషయం లోపంగా ఉంది? అని. మనస్సు యొక్క , మాట యొక్క  లేదా కర్మణాలోకి రావటంలో లోపం ఉందా అని. బాప్‌దాదా ఒకసారి

Created by Universal Document Converter

మొత్తం సేవాకేంద్రాలన్నీ చక్రం తిరిగారు, ఏమి చూసారో చెప్పమంటారా? ఏ విషయం యొక్క లోపంగా ఉంది? ఇదే కనిపించింది, ఒక సెకనులో పరివర్తన చేసి ఫుల్‌స్టాప్ పెట్టాలి, ఇదే లోపంగా ఉంది. ఎప్పటి వరకు ఫుల్‌స్టాప్ పెట్టరో అంతవరకు ఏమేమి జరుగుతాయో తెలియదు. బాప్‌దాదా చెప్పారు, అంతిమ సమయంలో ఒకే సెకను ఉంటుంది ఆ సమయంలో ఫుల్‌స్టాప్ పెట్టాలి. కానీ ఏమి చూసారు? పెట్టాల్సింది ఫుల్‌స్టాప్ (బిందువు) కానీ కామా పెడుతున్నారు. ఇతరుల విషయాలు స్మృతి చేస్తున్నారు, ఇది ఎందుకు జరుగుతుంది, ఇది ఏమిటి అని దీనిలో ఆశ్చర్యార్థకం పెడుతున్నారు. ఫుల్‌స్టాప్ పెట్టడంలేదు కానీ కామా, ఆశ్చర్యార్థకం పెడుతున్నారు. ఆశ్యర్యార్థానికి గుర్తు, ఎందుకు అనే ప్రశ్నల క్యూ ప్రారంభం అవుతుంది. కనుక దీనిని పరిశీలన చేసుకోవాలి. ఒకవేళ ఫుల్‌స్టాప్ పెట్టే అలవాటు కనుక లేకపోతే అంతిమ సమయంలో మన గతి శ్రేష్టంగా ఉండదు. ఉన్నతంగా ఉండదు. అందువలనే బాప్‌దాదా హోమ్‌వర్క్ ఇస్తున్నారు, ఎక్కువగా అమృతవేళ పరిశీలన చేసుకోవాలి మరియు పరివర్తన చేసుకోవాలి. ఒక ఏడు రోజులు సెకనులో ఫుల్‌స్టాప్ పెట్టే అభ్యాసం మాటిమాటికి చేయండి మరియు జనవరి 18కి జనవరి నెల అందరికీ బాబా సమానంగా అవ్వాలనే ఉత్సాహం వస్తుంది కదా, కనుక 18 జనవరికి అందరు మీ చీటీ వ్రాసి బాక్స్‌లో వేయండి, 18 జనవరి వరకు ఫలితం ఏమి ఉంది? అని. ఫుల్‌స్టాప్ పెట్టారా లేదా ఇతర గుర్తులేమన్నా పెట్టారా? ఇష్టమేనా? ఇష్టమేనా? భుజాలు కదపండి ఎందుకంటే బాప్‌దాదాకి పిల్లలంటే చాలా ప్రేమ ఉంది, ఒంటరిగా వెళ్ళాలనుకోవటంలేదు. కనుక ఏమి చేస్తారు? ఇప్పుడు వేగంగా తీవ్రపురుషార్థం చేయండి. ఇప్పుడు బలహీన పురుషార్థం సఫలతను ఇప్పించదు.

పవిత్రతను పెర్సనాల్టీ (వ్యక్తిత్వం), రియల్టీ (సత్యత), రాయల్టీ (హోదా) అని అంటారు. కనుక మీ యొక్క హోదాను స్మృతి చేయండి. అనాది రూపంలో కూడా ఆత్మలైన మీరు బాబాతో పాటు మీ దేశంలో విశేషాత్మలు. ఎలా అయితే ఆకాశంలో విశేషమైన నక్షత్రాలు మెరుస్తూ ఉంటాయో అలాగే మీరు అనాదిరూపంలో విశేష సితారలుగా మెరుస్తూ ఉంటారు. మరలా ఎప్పుడైతే సత్యయుగంలోకి వస్తారో అక్కడి దేవతారూపం యొక్క హోదాను స్మృతి చేసుకోండి. అందరి తలపై హోదా యొక్క ప్రకాశకిరీటం ఉంటుంది. అనాది, ఆది ఎంత రాయల్టీగా ఉన్నాయి! తర్వాత ద్వాపరయుగంలోకి వచ్చిన తర్వాత కూడా మీ చిత్రాలకు ఉన్న రాయల్టీ ఎవరికీ లేదు. నేతలకు, అభినేతలకు, ధర్మాత్మలకు చిత్రాలు తయారుచేస్తారు కానీ మీ చిత్రాల పూజ మరియు మీ చిత్రాల యొక్క విశేషత ఎంత రాయల్‌గా (ఉన్నతంగా) ఉంటుంది! చిత్రాలు చూస్తూనే అందరు సంతోషపడిపోతారు. చిత్రాల ద్వారా కూడా ఎన్ని ఆశీర్వాదాలు తీసుకుంటారు! ఈ రాయల్టీ అంతా పవిత్రత ద్వారానే వచ్చింది. పవిత్రత బ్రాహ్మణజీవితం యొక్క జన్మసిద్ధ అధికారం. పవిత్రత యొక్క లోపాన్ని సమాప్తి చేసుకోవాలి. అయిపోతుంది, ఆ సమయంలో వైరాగ్యం వచ్చేస్తుంది ఇలా అనుకోకండి, చాలా మంచి,మంచి విషయాలు వినిపిస్తున్నారు. బాబా అయిపోతుంది మీరు చింతించకండి అంటున్నారు కానీ బాప్‌దాదా ఈ జనవరి నెలలో విశేషంగా పవిత్రతలో ప్రతి ఒక్కరినీ సంపన్నం చేయాలనుకుంటున్నారు. పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యవ్రతమే కాదు, వ్యర్థసంకల్పం కూడా అపవిత్రత. వ్యర్థమాట, వ్యర్థరూపం యొక్క మాట దీనినే క్రోధం యొక్క అంశం అహంకారం అని అంటారు. దూరం నుండే మిమ్మల్ని చూసి పవిత్రత యొక్క తరంగాలు తీసుకోవాలి అటువంటి సంస్కారాన్ని తయారుచేసుకోండి ఎందుకంటే మీ వంటి పవిత్రత, ఆత్మ

Created by Universal Document Converter

కూడా పవిత్రం మరియు శరీరం కూడా పవిత్రం, రెండు రకాలుగా పవిత్రత ఉంటుంది. ఏ పిల్లలైనా మొదట వచ్చినప్పుడు బాబా నుండి ఏమి వరదానం లభిస్తుంది? స్మృతి ఉందా? పవిత్ర భవ! యోగీ భవ! కనుక రెండు విషయాలు అంటే ఒకటి – పవిత్రత మరియు యోగిగా అవ్వాలి. ఇష్టమేనా? బాప్‌దాదా అమృతవేళ చుట్టు తిరుగుతారు, సేవాకేంద్రాలకు కూడా తిరుగుతాను. బాప్‌దాదా ఒక సెకనులో నలువైపుల తిరగగలరు. కనుక ఈ జనవరి అవ్యక్తమాసంలో ఏదైనా క్రొత్త ప్లాన్ తయారుచేసుకోండి. మనసాసేవ, మనసాస్థితి మరియు అవ్యక్తకర్మ మరియు మాటను పెంచుకోండి. 18 జనవరికి బాప్‌దాదా అందరి ఫలితం చూస్తారు. ఇష్టమే కదా, 18 జనవరి రోజు అమృతవేళ నుండి ప్రేమ విషయాలే మాట్లాడతారు. అందరు బాబా ఎందుకు అవ్యక్తం అయ్యారు? అని నిందిస్తారు. బాబా కూడా నిందిస్తున్నారు, సాకారంలో ఉంటూ బాబా సమానంగా ఎప్పటికి అవుతారు?

ఈరోజు కొద్దిగా విశేషంగా ధ్యాస ఇప్పిస్తున్నాను. ప్రేమ కూడా ఇస్తున్నాను, కేవలం ధ్యాస ఇప్పించడమే కాదు ప్రేమ కూడా ఉంది ఎందుకంటే బాబా నా యొక్క ఒక్క బిడ్డ కూడా ఉండిపోకూడదు అని కోరుకుంటున్నారు. ప్రతి కర్మ యొక్క శ్రీమతాన్ని పరిశీలన చేసుకోవాలి, అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి కర్మకు శ్రీమతం లభించింది దానిని పరిశీలన చేసుకోవాలి. గట్టిగా ఉంది కదా! వెంట వెళ్ళాలి కదా! వెళ్ళాలి కదా! చేతులు ఎత్తండి! వెళ్ళాలా? మంచిది, టీచర్స్ ఎత్తండి? మంచిది. వెనుక ఉన్నవారు చేతులు ఎత్తండి? కుర్చీలో కూర్చున్నవారు చేతులు ఎత్తండి, పాండవులు చేతులు ఎత్తండి! సమానంగా అయినప్పుడే చేతిలో చేయి వేసి వెళ్తారు కదా! చేయాల్సిందే, తయారవ్వాల్సిందే, అనే ధృఢసంకల్పం చేయండి. 15-20 రోజులు ఈ ధృడత ఉంటుంది మరలా నెమ్మదినెమ్మదిగా; కొద్దికొద్దిగా సోమరితనం వచ్చేస్తుంది. కనుక ఈ సోమరితనాన్ని సమాప్తి చేయండి. ఎక్కువలో ఎక్కువ ఒక నెల పూర్తి ఉత్సాహం ఉంటుంది, ధృడత ఉంటుంది మరలా ఒక నెల తర్వాత కొద్దికొద్దిగా సోమరితనం ప్రారంభం అవుతుంది. ఇప్పుడు ఈ సంవత్సరం సమాప్తి అవుతుంది కదా కనుక ఏమి సమాప్తి చేస్తారు? సంవత్సరం సమాప్తి చేస్తారా లేదా సంవత్సరంతో పాటు సంకల్పంలో కూడా ధారణలో ఏదైతే లోపం ఉందో దానిని సమాప్తి చేస్తారా? చేస్తారు కదా! చేతులు ఎత్తడంలేదే? ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి అనే ఈ పాట స్వతహాగా మనస్సులో మ్రోగుతూ ఉండాలి. కేవలం ఇంటికి వెళ్ళటమే కాదు కానీ రాజ్యంలోకి కూడా రావాలి. మంచిది, ఎవరైతే బాప్‌దాదాని కలుసుకునేటందుకు మొదటిసారి వచ్చారో వారు చేతులు ఎత్తండి!

మొదటిసారి వచ్చినవారికి విశేషంగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఆలశ్యంగా వచ్చారు, బాగా ఆలశ్యంగా రాలేదు కానీ తీవ్రపురుషార్ధం యొక్క వరదానం సదా స్మృతి ఉంచుకోవాలి. తీవ్రపురుషార్ధం చేయాల్సిందే. చేస్తాను, చేస్తాను అని అనటంకాదు, చేయాల్సిందే.(లాస్ట్ సో ఫాస్ట్ మరియు ఫస్ట్ ) చివర వచ్చినా తీవ్రంగా ముందుకి వెళ్ళి మొదటికి రావాలి.మంచిది, ఇప్పుడు ఏమి చేయాలి? నలువైపుల ఉన్న మహాన్ పవిత్ర ఆత్మలకు బాప్‌దాదా యొక్క విశేషమైన హృదయపూర్వక ఆశీర్వాదాలు, మనస్సు యొక్క ప్రేమ మరియు మనస్సులో ఇముడ్చుకున్న దానికి శుభాకాంక్షలు. బాప్‌దాదాకి తెలుసు, బాబా ఎప్పుడైతే వస్తారో అప్పుడు అందరు ఈ-మెయిల్ లేదా ఉత్తరాల ద్వారా లేదా రకరకాలైన సాధనాల ద్వారా నలువైపుల ఉన్న పిల్లలు ప్రియస్మృతులు

Created by Universal Document Converter

పంపిస్తారు మరియు బాప్‌దాదా చెప్పేముందే వారికి ప్రియస్మృతులు చేరిపోతాయి ఎందుకంటే ఇలా ఎవరైతే ప్రియంగా స్మృతి చేసే పిల్లలు ఉంటారో వారి కనక్షన్ (సంబంధం) చాలా వేగంగా చేరిపోతుంది. మీరు నాలుగు రోజుల తర్వాత సమ్ముఖంగా కలుసుకుంటున్నారు కానీ వారికి ఎవరైతే సత్యమైన పాత్రులైన ఆత్మలు ఉంటారో వారి ప్రియస్మృతులు ఆ ఘడియలోనే చేరిపోతాయి. కనుక ఎవరైతే మనస్సులో స్మృతి చేసారో, సాధనాలు లభించలేదో వారి ప్రియస్మృతులు కూడా చేరుకున్నాయి మరియు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు కోటాను, కోటాను, కోటానుకోట్ల ప్రియస్మృతులు బదులుగా ఇస్తున్నారు.

ఇప్పుడు నలువైపుల రెండు మాటల యొక్క ప్రదాతగా అవ్వండి - ఒకటి, సంపూర్ణ పవిత్రతను మొత్తం బ్రాహ్మణపరివారంలో వ్యాపింపచేయాలి. ఎవరైతే బలహీనంగా ఉన్నారో వారికి సహయోగం ఇచ్చి అయినా తయారు చేయండి. ఇది చాలా పెద్ద పుణ్యం. వారిని వదిలేయకండి, వీరింతే, వీరు మారటంలేదు అని ఇలా శపించకండి, పుణ్య కార్యాన్ని చేయండి. మార్చి చూపిస్తాము, మారాల్సిందే అని వారి ఆశలను పెంచండి, పడిపోయిన వారిని వదేయకండి, తోడు ఇవ్వండి, శక్తి ఇవ్వండి.

**నలువైపుల ఉన్న అదృష్టవంతులకు, ప్రసన్నచిత్తులకు, సంతోషాన్ని పంచే పిల్లలకు చాలా-చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.**

(బొంబాయిలో ఉగ్రవాదుల దాడి గురించి సమాచారం చెప్పారు) సేవాకేంద్రాలన్నీ రక్షణగా ఉన్నాయి. అయినా బొంబాయి బాబాది.బాబా పరివారం ఉన్నారు కానీ బాబా ఏదైతే చెప్పారో ఫుల్‌స్టాప్ పెట్టడం మరియు తపస్సు వీటిని తప్పక పెంచండి. ఇదైతే ఏమీ కాదు. ఇంటి నుండి బయటికి రాలేరు, కిటికీ కూడా తెరుచుకోలేకపోతే ఏం చేస్తారు? వీటి కంటే ఇంకా చాలా జరగనున్నాయి.

## ఒకే రాజ్యం, ఒకే ధర్మం, లా అండ్ ఆర్డర్ (నియమపూర్వక) రాజ్యం యొక్క స్థాపనా సమయంలో స్వయాన్ని పరివర్తన చేసుకుని విశ్వపరివర్తకులుగా అవ్వండి .... 15-12-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క రాజకుమారులైన పిల్లలను చూస్తున్నారు. ఈ పరమాత్మ పాలన కోట్లలో కొద్దిమందికే లభిస్తుంది. పరమాత్మ పాలనలో బాప్‌దాదా ప్రతి బిడ్డను మూడు సింహాసనాలకు యజమానిగా చేసారు.1. స్వరాజ్యాధికారం యొక్క భృకుటి సింహాసనం 2. బాప్‌దాదా యొక్క హృదయసింహాసనం మరియు 3. విశ్వరాజ్యాధికారం యొక్క సింహాసనం. ఈ మూడు సింహాసనాలు బాబా తన యొక్క స్నేహి పిల్లలకు ఇచ్చారు. ఈ మూడు సింహాసనాలు సదా స్మృతిలో ఉండటం ద్వారా ప్రతి బిడ్డకు ఆత్మికనషా ఉంటుంది. పిల్లలందరు బాబా ద్వారా ప్రాప్తించిన వారసత్వాన్ని చూసి సంతోషంగా ఉంటున్నారు కదా! మనస్సులో స్వతహాగా ఓహో బాబా ఓహో అనే ఈ పాట మ్రోగుతూ ఉంటుంది మరియు ఓహో నా భాగ్యం ఓహో అని. ఏదైతే కలలో కూడా అనుకోలేదో అది ప్రత్యక్షజీవితంలో లభించుట. సింహాసనంతో పాటు

Created by Universal Document Converter

పంపిస్తారు మరియు బాప్‌దాదా చెప్పేముందే వారికి ప్రియస్మృతులు చేరిపోతాయి ఎందుకంటే ఇలా ఎవరైతే ప్రియంగా స్మృతి చేసే పిల్లలు ఉంటారో వారి కనక్షన్ (సంబంధం) చాలా వేగంగా చేరిపోతుంది. మీరు నాలుగు రోజుల తర్వాత సన్ముఖంగా కలుసుకుంటున్నారు కానీ వారికి ఎవరైతే సత్యమైన పాత్రులైన ఆత్మలు ఉంటారో వారి ప్రియస్మృతులు ఆ ఘడియలోనే చేరిపోతాయి. కనుక ఎవరైతే మనస్సులో స్మృతి చేసారో, సాధనాలు లభించలేదో వారి ప్రియస్మృతులు కూడా చేరుకున్నాయి మరియు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు కోటాను, కోటాను, కోటానుకోట్ల ప్రియస్మృతులు బదులుగా ఇస్తున్నారు.

ఇప్పుడు నలువైపుల రెండు మాటల యొక్క ప్రదాతగా అవ్వండి - ఒకటి, సంపూర్ణ పవిత్రతను మొత్తం బ్రాహ్మణపరివారంలో వ్యాపింపచేయాలి. ఎవరైతే బలహీనంగా ఉన్నారో వారికి సహయోగం ఇచ్చి అయినా తయారు చేయండి. ఇది చాలా పెద్ద పుణ్యం. వారిని వదిలేయకండి, వీరింతే, వీరు మారటంలేదు అని ఇలా శపించకండి, పుణ్య కార్యాన్ని చేయండి. మార్చి చూపిస్తాము, మారాల్సిందే అని వారి ఆశలను పెంచండి, పడిపోయిన వారిని వదేయకండి, తోడు ఇవ్వండి, శక్తి ఇవ్వండి.

**నలువైపుల ఉన్న అదృష్టవంతులకు, ప్రసన్నచిత్తులకు, సంతోషాన్ని పంచే పిల్లలకు చాలా-చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.**

(బొంబాయిలో ఉగ్రవాదుల దాడి గురించి సమాచారం చెప్పారు) సేవాకేంద్రాలన్నీ రక్షణగా ఉన్నాయి. అయినా బొంబాయి బాబాది.బాబా పరివారం ఉన్నారు కానీ బాబా ఏదైతే చెప్పారో ఫుల్‌స్టాప్ పెట్టడం మరియు తపస్సు వీటిని తప్పక పెంచండి. ఇదైతే ఏమీ కాదు. ఇంటి నుండి బయటికి రాలేరు, కిటికీ కూడా తెరుచుకోలేకపోతే ఏం చేస్తారు? వీటి కంటే ఇంకా చాలా జరగనున్నాయి.

## ఒకే రాజ్యం, ఒకే ధర్మం, లా అండ్ ఆర్డర్ (నియమపూర్వక) రాజ్యం యొక్క స్థాపనా సమయంలో స్వయాన్ని పరివర్తన చేసుకుని విశ్వపరివర్తకులుగా అవ్వండి .... 15-12-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క రాజకుమారులైన పిల్లలను చూస్తున్నారు. ఈ పరమాత్మ పాలన కోట్లలో కొద్దిమందికే లభిస్తుంది. పరమాత్మ పాలనలో బాప్‌దాదా ప్రతి బిడ్డను మూడు సింహాసనాలకు యజమానిగా చేసారు.1. స్వరాజ్యాధికారం యొక్క భృకుటి సింహాసనం 2. బాప్‌దాదా యొక్క హృదయసింహాసనం మరియు 3. విశ్వరాజ్యాధికారం యొక్క సింహాసనం. ఈ మూడు సింహాసనాలు బాబా తన యొక్క స్నేహి పిల్లలకు ఇచ్చారు. ఈ మూడు సింహాసనాలు సదా స్మృతిలో ఉండటం ద్వారా ప్రతి బిడ్డకు ఆత్మికనషా ఉంటుంది. పిల్లలందరు బాబా ద్వారా ప్రాప్తించిన వారసత్వాన్ని చూసి సంతోషంగా ఉంటున్నారు కదా! మనస్సులో స్వతహాగా ఓహో బాబా ఓహో అనే ఈ పాట మ్రోగుతూ ఉంటుంది మరియు ఓహో నా భాగ్యం ఓహో అని. ఏదైతే కలలో కూడా అనుకోలేదో అది ప్రత్యక్షజీవితంలో లభించింది. సింహాసనంతో పాటు

Created by Universal Document Converter

బాప్‌దాదా ఈ సంగమయుగంలో డబల్ కిరీటాల ద్వారా ఎగిరేకళ యొక్క అనుభవీగా కూడా తయారుచేసారు.

బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను పవిత్రత యొక్క హోదాతో మరియు డబల్ కిరీటధారులుగా చూస్తున్నారు.బాప్‌దాదా ఈరోజు నలువైపుల ఉన్న పిల్లల పురుషార్థం యొక్క వేగాన్ని పరిశీలన చేసారు ఎందుకంటే సమయం యొక్క వేగాన్ని మీరందరు కూడా చూస్తున్నారు మరియు తెలుసుకుంటున్నారు కూడా! బాప్‌దాదా చూస్తున్నారు, ప్రతి ఒక్కరికి బాబా ద్వారా రాజ్యభాగ్యం యొక్క వారసత్వం లభించింది, తమ రాజ్యం యొక్క, భవిష్య ప్రాప్తి యొక్క వారసత్వం లభించింది. భవిష్యత్తులో ఏదైతే సంస్కారం మీకు స్వతహాగా మరియు సంస్కారరూపంలో ఉంటుందో అది ఇప్పటినుండి చాలాకాలం యొక్క సంస్కారంగా అనుభవం అవ్వాలి ఎందుకంటే మీ అందరి క్రొత్త సంస్కారం ద్వారానే క్రొత్త ప్రపంచం తయారవుతుంది. క్రొత్త ప్రపంచం యొక్క విశేషతలను అనుభవం చేసుకుంటున్నారు కదా! మన రాజ్యంలో ఏమి ఉంటాయి అనే నషా ఉంది కదా! మనస్సు చెప్తుంది కదా, మన రాజ్యం, మన క్రొత్త ప్రపంచం వచ్చేస్తుంది అని. బాప్‌దాదా చూస్తున్నారు, క్రొత్త ప్రపంచం యొక్క విశేషతలు ఏవైతే ఉన్నాయో అవి పిల్లల పురుషార్థి జీవితంలో ఎంత వరకు ప్రత్యక్షం అయ్యాయి! అని. క్రొత్త సంస్కారాలు మరియు క్రొత్త ప్రపంచం యొక్క విశేషతలు ఏమి ఉంటాయో తెలుసు కదా! అందరి బుద్ధిలో క్రొత్త ప్రపంచం యొక్క విశేషతలు ప్రత్యక్షం అయ్యాయి కదా! తెలుసు కదా! పాడుతున్నారు కూడా, తెలుసుకుంటున్నారు కూడా, ఒక్కొక్క విశేషత నాలో ఎంత వరకు ప్రత్యక్షం అయ్యింది? అని పరిశీలన చేసుకోవాలి. ముఖ్యమైన విశేషత - ఒకే రాజ్యం. ఎలా అయితే అక్కడ స్వతహాగానే ఒకే రాజ్యం ఉంటుంది, వేరే రాజ్యం అనేది ఏది ఉండదు. అలాగే మీ సంగమయుగం యొక్క జీవితంలో చూసుకోండి, మీ జీవితంలో కూడా ఒకే రాజ్యం ఉందా? లేదా అప్పుడప్పుడు పరాయిరాజ్యం కూడా వస్తుందా? ఒకవేళ నడుస్తూ, నడుస్తూ స్వరాజ్యంతో పాటు మాయారాజ్యం కూడా నడిస్తే ఒకే రాజ్యం యొక్క సంస్కారం ఉంటుందా? ఒకే రాజ్యానికి బదులు రెండవ రాజ్యం కూడా నడవటంలేదు కదా? పరమాత్మ శ్రీమతం యొక్క రాజ్యం ఉందా లేదా అప్పుడప్పుడు మాయా అధికారం కూడా నడుస్తుందా? మనస్సులో మాయారాజ్యం ఉండటంలేదు కదా? ఇది పరిశీలన చేసుకోండి. ఈ విషయాలతో మీ చార్ట్‌ని పరిశీలన చేసుకోండి. ఇప్పుడు సంగమయుగంలో ఒకే పరమాత్ముని రాజ్యం ఉంటుందా లేక మాయా అధికారం కూడా ఉంటుందా? పరిశీలన చేసుకున్నారా? ఇప్పుడిప్పుడే పరిశీలన చేసుకోండి. మీ చార్ట్ అయితే చూసుకుంటూ ఉంటారు కదా! ఒకవేళ ఇప్పటి వరకు రెండు రాజ్యాలు ఉంటే ఒకే రాజ్యానికి అధికారిగా ఎలా అవుతారు? శ్రీమతంలో పాటు మాయా మతం కూడా కలుస్తుందా ఏమిటి? అలాగే ఒకే ధర్మం, ఒకే రాజ్యం కూడా ఉంటుంది, ఒకే ధర్మం కూడా ఉంటుంది. ధర్మం అంటే ధారణ. మీ యొక్క విశేష ధారణ ఏమిటి? పవిత్రత యొక్క ధారణ. కనుక పరిశీలన చేసుకోండి - సదా మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కంలో సంపూర్ణంగా మరియు సదా పవిత్రత యొక్క సంస్కారం స్వతహాగా తయారయ్యిందా? అని. ఎలా అయితే అక్కడ మీ రాజ్యంలో పవిత్రత యొక్క స్వధర్మం స్వతహాగా ఉంటుందో అలాగే ఈ సమయం యొక్క పవిత్రత యొక్క ధారణ స్వతహాగా మరియు సంస్కారంగా తయారయ్యిందా? ఎందుకంటే మీకు తెలుసు, మీ యొక్క అనాది స్వరూపం మరియు ఆది స్వరూపం పవిత్రత.

Created by Universal Document Converter

కనుక పరిశీలన చేసుకోండి, ఒకే ధర్మం అంటే పవిత్రత స్వతహాగా ఉందా? ఏదైతే సంస్కారంగా ఉంటుందో అది అనుకోనప్పటికీ పనిచేస్తూ ఉంటుంది ఎందుకంటే కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణ చేసేటప్పుడు ఏమంటు న్నారు? చాలా మధురాతి మధురమైన విషయాలు చెప్తున్నారు, అనుకోవటంలేదు కానీ అప్పుడప్పుడు మనస్సులో, అప్పుడప్పుడు వాచాలో ఏదోక అపవిత్రత యొక్క అంశం ప్రత్యక్షం అయిపోతుంది, చాలా జన్మల సంస్కారం కదా అందువలనే అలా అయిపోతుంది అంటున్నారు. ధర్మం అంటే అర్ధమేమిటంటే పవిత్రత యొక్క ధారణ సంస్కారంగా మరియు స్వతహాగా ఉండాలి. మాటలో ఆవేశం వచ్చినా కూడా కోపం కాదు కానీ కొద్దిగా ఆవేశం వచ్చింది అంటున్నారు. ఆవేశమనేది ఏమిటి? క్రోధం యొక్క బిడ్డే కదా! కనుక ఒకే ధర్మం యొక్క సంస్కారం స్వతహాగా ఎప్పుడు తయారవుతుంది? కనుక పరిశీలన చేసుకోండి మరియు పరిశీలనతో పాటు బాబా ద్వారా లభించిన శక్తుల ద్వారా పరివర్తన చేసుకోండి. ఇప్పుడు కూడా బాప్‌దాదా మొదటి నుండే ధ్యాస ఇప్పిస్తున్నారు, ఇప్పుడు పరిశీలన చేసుకుని, పరివర్తన చేసుకుని తీవ్రపురుషార్ధం చేసే అవకాశం ఉంది కానీ కొంచెం సమయం తర్వాత అకస్మాత్తుగా బాగా ఆలశ్యం అనే బోర్డ్ పెట్టాల్సిందే. మరలా అప్పుడు బాబా చెప్పనేలేదు అని అనవద్దు. ఇప్పుడు పురుషార్ధం చేసే సమయం అయిపోయింది కానీ ఇప్పుడు తీవ్ర పురుషార్ధం చేసుకునే సమయం ఉంది కనుక ఇప్పుడు కేవలం పరిశీలన చేసుకోవడమే కాదు, పరివర్తన కూడా చేసుకోండి. కొంతమంది పరిశీలన చేసుకుంటున్నారు కానీ పరివర్తన చేసుకునే శక్తి ఉండటంలేదు. పరిశీలన మరియు పరివర్తన రెండు వెనువెంట ఉండాలి ఎందుకంటే మీ అందరి స్వమానం లేదా మీ అందరి మహిమ ఏమిటి? బిరుదు ఏమిటి? మాస్టర్ సర్వశక్తివంతులు. మాస్టర్ సర్వశక్తివంతులా లేదా శక్తివంతులా? ఎవరైతే మాస్టర్ సర్వశక్తివంతులం అని అంటారో వారు చేతులు ఎత్తండి? మంచిది. మాస్టర్ సర్వశక్తివంతులకు శుభాకాంక్షలు కానీ మాస్టర్ సర్వశక్తివంతులు పరివర్తన చేసుకోలేకపోతే ఏమంటారు? మీ సంస్కారాలను, మీ నడవడికను పరివర్తన చేసుకోవాలనుకున్నా చేసుకోలేకపోతే ఏమంటారు? మిమ్మల్ని మీరు అడగండి, మాస్టర్ సర్వశక్తివంతులా లేదా సర్వశక్తివంతులా? మాస్టర్ సర్వశక్తివంతులు అంటే సంకల్పంచేయగానే చేయాల్సిందే మరియు జరిగే తీరుతుంది. అవుతుంది, చూస్తాను.... ఇలా అనరు. ఇప్పుడు సమయానుసారంగా ఫలితం ఏది ఆలోచిస్తున్నారో, ఏ సంకల్పం చేస్తున్నారో ఆ స్వరూపంగా తయారైపోవాలి.

ఇప్పుడు క్రొత్త సంవత్సరం, అవ్యక్త సంవత్సరం వస్తుంది. 40 సంవత్సరాలుగా అవ్యక్త పాలన జరుగుతుంది. అవ్యక్త పాలన మరియు వ్యక్త పాలన 72 సంవత్సరాలుగా జరుగుతుంది. మరి ఈ రెండింటి పాలనకు బదులు బాప్‌దాదా కి ఇవ్వరా! పాలన ఏమిటి మరియు ప్రత్యక్షత ఏమిటి ? అనేది ఆలోచించండి. బాప్‌దాదా చూసారు, ఇప్పుడు కూడా సోమరితనం మరియు రాయల్ నిర్లక్ష్యం, రాయల్ నిర్లక్ష్యం అంటే అయిపోతుంది, తయారైపోతాము, చేరిపోతాము మరియు సోమరితనం అంటే చేస్తున్నాము.... ఇది అవ్వాల్సిందే, ఇది చేయాల్సిందే, ఇలా చెప్పటం మరియు చేయటంలో తేడా వచ్చేస్తుంది. బాప్‌దాదా ఒక దృశ్యం చూసి నవ్వుకుంటున్నారు, ఏమంటున్నారు? ఇది అయిపోయింది కదా, ఇది చేసేసాను కదా, నేను చాలా బాగా ముందుకు వెళ్తున్నాను అనుకుంటున్నారు. ఇతరులను మార్చాలనే సంకల్పం ఉంటుంది కానీ స్వపరివర్తన యొక్క వృత్తి అక్కడక్కడ తక్కువ అయిపోతుంది. ఇతరులను చూసే వృత్తిని మార్చుకోండి. ఒకవేళ చూడాలను

Created by Universal Document Converter

కుంటే విశేషతను చూడండి, ఇదైతే జరుగుతూనే ఉంటుంది, ఇదైతే నడుస్తూనే ఉంటుంది, వీరు కూడా చేస్తున్నారు ..... అనే ఈ భావనను తగ్గించుకోండి. మిమ్మల్ని మీరు చూసుకోండి, బాబాని ఎదురుగా పెట్టుకోండి, మిగిలిన వారు ఎవరైనా కానీ అంటే మహారథులైనా, మధ్యలో ఎవరైనా కానీ పురుషార్ధంలో ఏదోక లోపాన్ని ఇంకా పరివర్తన చేసుకుంటూనే ఉన్నారు అందువలనే తండ్రిని చూడండి, డబల్ తండ్రులను చూడండి, బ్రహ్మాబాబాను, శివబాబాను చూడండి. బాబా మిమ్మల్ని తన హృదయసింహాసనంపై కూర్చోపెట్టుకున్నారు మరియు మీరు కూడా మీ హృదయ సింహాసనంలో బాబాని కూర్చోపెట్టుకున్నారు. మీ సూక్తి కూడా - తండ్రిని చూడండి. అక్కయ్యని చూడండి, అన్నయ్యని చూడండి అనే సూక్తి కాదు. ఏదోక లోపం అందరిలో ఇప్పుడు ఉండిపోయింది కానీ ఒకవేళ ఇతరులను చూస్తే విశేషతలను చూడండి, ఏదైతే లోపం వారు తొలగించుకుంటున్నారో ఆ లోపాన్ని చూడకండి. రెండవ విషయం - మీ రాజ్యంలో, మీ రాజ్యం జ్ఞాపకం ఉంది కదా! నిన్న ఉండేది మరియు రేపు మరలా రానున్నది. మీ బుద్ధిలో, నయనాలలో మీ రాజ్యం స్పష్టంగా వచ్చింది కదా! ఎన్ని సార్లు రాజ్యం చేసారు? లెక్కపెట్టారా? అనేకసార్లు రాజ్యం చేసారు. చెప్పటం ద్వారానే ఎదురుగా వచ్చేస్తుంది. మీ రాజ్యాధికారి రూపం మరియు శ్రేష్టరాజ్యం. మీ రాజ్యంలో లా అండ్ ఆర్డర్ (నియమం మరియు ఆజ్ఞ) రాజ్యం స్వతహాగానే నడుస్తుంది. అందరు జ్ఞానసాగర సంస్కారం కలిగినవారు కనుక నియమం అంటే ఏమిటి, ఆజ్ఞ అంటే ఏమిటి అనేది తెలుసు కనుక ఇప్పుడు మీ జీవితంలో అలా బాబా ఆజ్ఞ ప్రకారం నడుచుకుంటున్నారా లేదా అప్పుడప్పుడు మాయ కూడా ఆజ్ఞాపిస్తుందా? అప్పుడప్పుడు పరమతం, మన్మతం ఇలా శ్రీమతం లేకుండా నడవటంలేదు కదా? మరొక నియమం ఏమిటి? నిశ్చింతాచక్రవర్తులుగా ఉండండి అనేది నియమం, ఏ చింత లేదు ఎందుకంటే మీకు సర్వప్రాప్తులు లభించాయి.అలాగే పరిశీలన చేసుకోండి, సంగమయుగం యొక్క శ్రేష్టజన్మలో కూడా బాబా ఏవైతే సర్వప్రాప్తులు ఇచ్చారో, అవి ఎలా అయితే ప్రసాదం ఉంటుంది కదా, ప్రసాదానికి ఎంత గొప్పతనం ఉంటుంది, అలాగే బాబా ఏవైతే ప్రాప్తులు ఇచ్చారో అవి ప్రభు ప్రసాదం, ప్రభు ప్రసాదానికి చాలా గొప్పతనం ఉంటుంది. వారసత్వం కూడా, అధికారం కూడా మరియు ప్రసాదం కూడా! కనుక నియమం మరియు ఆజ్ఞ రెండింటిలో సంపన్నంగా ఉన్నానా? అనేది పరిశీలన చేసుకోండి.

బాప్‌దాదా చూస్తున్నారు, ఒక విషయంలో చాలామంది ఏదైతే పరివర్తనశక్తి లభించిందో ఆ పరివర్తనాశక్తిని సమయానికి కార్యంలో ఉపయోగిస్తే ఏ శ్రమ ఉండదు. చూడండి, అందరికీ అనుభవమే కదా, ఒకవేళ ఎప్పుడైనా, ఏ రకంగా అయినా ఓటమి వస్తే అలాగే మాయ గురించి అందరు ఉపన్యాసంలో చెప్తారు కదా, క్లాస్ చేస్తున్నప్పుడు కూడా రెండు మాటలు మనల్ని పడేస్తాయి కూడా మరియు ఉన్నతంగా కూడా తీసుకువెళ్తాయి అని చెప్తారు, ఆ రెండు మాటలు మీకు తెలుసు, అందరి మనస్సులోకి వచ్చేసాయి. ఆ రెండు మాటలు ఏమిటంటే, నేను, నాది.ఉపన్యాసంలో చెప్తారు కదా, క్లాస్ కూడా చేస్తారు కదా! బాప్‌దాదా క్లాస్ కూడా వింటున్నారు. ఏమంటున్నారు? ఇప్పుడు ఈ రెండు మాటల పరివర్తనాశక్తి ద్వారా అంటే ఎప్పుడైనా నేను అనే మాట మాట్లాడినప్పుడు నేను ఫలానా, ఫలాని లేదా నేను బ్రాహ్మణుని అని చెప్తారు కానీ నేనెవరు? బాప్‌దాదా ఏదైతే స్వమానం ఇచ్చారో, ఎప్పుడైనా నేను అనే మాట మాట్లాడినప్పుడు ఏదోక స్వమానంతో కలిపి మాట్లాడండి లేదా బుద్ధిలోకి తీసుకురండి. నేను అనే మాట మాట్లాడగానే స్వమానం జ్ఞాపకం

Created by Universal Document Converter

రావాలి. నాది అనే మాట రాగానే బాబా అనే మాట జ్ఞాపకం రావాలి. నా బాబా అని రావాలి. ఇది స్వతహాగా స్మృతి ఉండాలి. ఇది పరివర్తన చేసుకోండి చాలు మరియు రెండవ విషయం ఏమిటంటే, ఎప్పుడైతే సంబంధ, సంపర్కంలోకి వస్తున్నారో అప్పుడు రెండు మాటల ద్వారా మాయ వస్తుంది, ఒకటి భావం మరియు రెండు భావన. ఎప్పుడైతే భావం అనే మాట మాట్లాడుతున్నారో లేదా ఆలోచిస్తున్నారో అప్పుడు ఆత్మికభావం అంటే భావం అనే మాట మాట్లాడగానే మొదట ఆత్మికభావం స్మృతి రావాలి మరియు భావన ద్వారా శుభభావన స్మృతి రావాలి. మాట యొక్క అర్థాన్ని పరివర్తన చేసుకోండి. మీ బిరుదు ఏమిటి? విశ్వపరివర్తకులు. విశ్వపరివర్తకులు ఈ మాటను పరివర్తన చేసుకోలేరా? సమయానికి పరివర్తనాశక్తిని ఉపయోగించి చూడండి. తర్వాత వస్తుంది, గడిచిపోయిన తర్వాత మనస్సుకి మంచిగా అనిపించటంలేదు, స్వయమే మనస్సుతో ఆలోచిస్తున్నారు కానీ సమయం అయితే అయిపోయింది కదా! అందువలనే ఇప్పుడు తీవ్రగతి యొక్క స్థితి అవసరం. అప్పుడప్పుడు కాదు. చాలా సమయం మంచిగానే ఉంటున్నాను కదా అని ఆలోచించకండి కానీ బాప్‌దాదా చెప్పారు కదా, అంతిమ ఘడియకు నమ్మకం లేదు. అకస్మాత్తు యొక్క ఆట జరుగుతుంది. కొంతమంది పిల్లలు బాబాకి కూడా చాలా మధురాతి మధురమైన విషయాలు చెప్తున్నారు. సమయం కొద్దిగా ఉంది మరియు అతిలోకి వెళ్ళిపోతుంది కదా, అప్పుడు వైరాగ్యం వచ్చేస్తుంది, వైరాగ్య సమయంలో దానంతట అదే వేగం పెరుగుతుంది అని. కానీ బాప్‌దాదా చెప్పారు కదా, చాలా సమయం యొక్క పురుషార్థం ఉండాలి. ఒకవేళ కొద్ది సమయమే పురుషార్థం ఉంటే ప్రాలబ్ధం కూడా కొద్ది సమయమే లభిస్తుంది., 21 జన్మల ప్రాలబ్ధం తయారవ్వదు. బాప్‌దాదా చెప్పిన మూడు మాటలు సదా జ్ఞాపకం ఉంచుకోండి - ఒకటి, అకస్మాత్తు, రెండు ఎవరెడి మరియు మూడు చాలాకాలం యొక్క అభ్యాసం. ఈ మూడు మాటలు సదా బుద్ధిలో ఉంచుకోండి. ఎవరికైనా ఎప్పుడైనా, ఎక్కడైనా అంతిమసమయం ఉండచ్చు. చూడండి, ఎంతమంది బ్రాహ్మణాత్మలు చనిపోతున్నారు, వారికి తెలుసా ఏమిటి! అందువలనే చాలా సమయం యొక్క పురుషార్థం ద్వారా పూర్తిగా 21 జన్మల వారసత్వం పొందవలసిందే. ఈ తీవ్రపురుషార్థాన్ని స్మృతిలో ఉంచుకోండి. మొదటి నెంబర్, మొదటి జన్మ, మీ రాజ్యం యొక్క స్మృతి ఉంచుకోండి. ఏమి ఆలోచించారు? మొదటి జన్మలోకి రావాలి కదా! మజా దేనిలో ఉంటుంది? మొదటి జన్మలోనా లేదా దేనిలో అయినా ఉంటుందా? ఎవరైతే తమ రాజ్యం యొక్క మొదటి జన్మలో శ్రీకృష్ణునితో పాటు మా పాత్ర కూడా ఉంది అని అనుకుంటున్నారో వారు చేతులెత్తండి! మంచిది, మొదటి పాత్రలోకి వస్తారా? చేతులు చూసి సంతోషం అయిపోయారు. చప్పట్లు కొట్టండి. కానీ మొదటి జన్మలోకి రండి, దానికి శుభాకాంక్షలు. కానీ చెప్పలేము అనకండి. మొదటిలోకి రావలసిందే. రెండు అనే విషయం ఎందుకు అంటున్నారు. మంచిది, ఎంతమంది వచ్చారో అందరూ మొదటి నెంబర్‌లోకి రావాల్సిందే. చప్పట్లు అయితే కొట్టారు, కానీ మొదటి జన్మలోకి రావాలి మరియు మొదటి స్థితి కూడా ఉండాలి. మొదటి స్థితి తయారుచేసుకోవాల్సిందే, ఈ దృఢసంకల్పం ఎవరికైతే ఉందో, మొదట్లోకి వెళ్ళాల్సిందే, ఏదైనా విఘ్నం వచ్చినా కానీ విఘ్నం విఘ్నంగా ఉండదు, ఎందుకంటే విఘ్నవినాశకుల ముందు విఘ్నం విజయీరూపంగా మారిపోతుంది ఎందుకంటే మీరందరు విఘ్నవినాశకులు. మీ బిరుదు ఏమిటి? విఘ్నవినాశకులు. విఘ్నం వస్తుంది కూడా, ఆట ఆడుకోవడానికి వస్తుంది కానీ మీరు దూరం నుండే తెలుసుకోండి, రాయల్ రూపంలో కూడా

Created by Universal Document Converter

వస్తుంది కానీ విఘ్నవినాశకులైన మీరు దూరం నుండే అది ఏమి ఆట ఆడుతుంది అనేది తెలుసుకుంటారు. అందువలన బాప్‌దాదా కూడా పిల్లలందరు వెంట వెళ్ళాలి అనే కోరుకుంటున్నారు. వెనుక ఉండిపోకూడదు. బాప్‌దాదాకి పిల్లలు లేకుండా మజా రాదు. ధృడతను ఎప్పుడూ బలహీనం చేసుకోకూడదు, చేయాల్సిందే, చేస్తాము, చూస్తాము, అయిపోతుంది....చూడాలి ఇలాంటి విషయాలు అనకూడదు. ధృడత అనేది సఫలతకు తాళంచెవి, ఈ తాళంచెవిని ఎప్పుడు పోగొట్టుకోకూడదు. మాయ కూడా చతురమైనది కదా, ఆ తాళంచెవిని వెతుకుతూ ఉంటుంది అందువలన ఈ తాళంచెవిని జాగ్రత్తగా ఉంచుకోండి.

ఇప్పుడు పరిశీలన చేసుకోవాలి – మీ రాజ్యం యొక్క సంస్కారాన్ని ఇప్పటినుండే ధారణ చేయాల్సిందే. చేస్తాము, చేస్తాము అనటం కాదు, 1. చేస్తాము, 2. ఇలా అయితే అలా చేస్తాము అంటున్నారు; ఈ మాటలు బ్రాహ్మణుల డిక్షనరీ నుండి తీసేయండి. ఎవరిలో అయినా ఏదైనా బలహీనత చూసినా, అందరు పురుషార్థులే కదా, లేకపోతే కనుక బ్రాహ్మణ జీవితం నుండి వెళ్ళిపోయేవారు, పురుషార్థులు కనుకనే బ్రాహ్మణ జీవితంలో నడుస్తున్నారు కదా, కొంతమంది నేను చాలా మంచిగా ఉన్నాను అంటారు కానీ ఇతరులు ఏదైనా చేస్తే అది వారి ఎదురుగా విఘ్నంగా అవుతుంది. వారు ఇది చేయలేదు కదా, వీరు మారాలి కదా అంటారు కానీ బాబా మొదటే ఒక సూక్తి ఇచ్చారు కదా, మనం మారాలా లేక వారిని మార్చాలా! నేను మారాలి అనుకోవాలి అంతే కానీ వారు మారితే నేను మారతాను అని కాదు కదా! కనుక భావం మరియు భావనను మార్చుకోండి. భావం అంటే ఆత్మ భావం మరియు భావన అంటే శుభభావన ఉండాలి. మీరు చేసి చూడండి, అలసిపోకండి. చాలా శుభ భావన పెట్టుకుని చూసాను, వారు మారటంలేదు, మారరు అని బ్రాహ్మణులైన మీ నోటి నుండి ఈ మాటలు మాట్లాడకూడదు. మారరు అంటున్నారంటే ఇది వరదానం అయ్యిందా! బ్రాహ్మణులు ఏమి వరదానం ఇస్తున్నారు! శుభభావన అనే తోడు ఇవ్వండి లేకపోతే కనుక దానిని తొలగించేయండి, మనస్సులో పెట్టుకోకండి. శుభభావన యొక్క ఆశీర్వాదాలు ఇవ్వండి ఇక ఏ మాటలు అనకండి. ఒకటి ఇలా అంటున్నారు మరియు రెండవ మాట ఏమి అంటున్నారో చెప్పమంటారా? ఎందుకంటే ఈరోజు బాప్‌దాదా చాలా మంచిగా పరిశీలన చేసారు, ఇంకోటి ఏమి చేస్తున్నారు? ఇదైతే నడుస్తూనే ఉంది, వారు కూడా చేస్తున్నారు కదా, నేను చేస్తే ఏంటి అంటున్నారు. వారు బావిలో పడిపోతుంటే మీరు కూడా పడిపోవటం తెలివి అవుతుందా! ఇప్పుడు జనవరి18 వరకు పురుషార్థం కొరకు బాప్‌దాదా హోమ్‌వర్క్ ఇస్తున్నారు. చేస్తారా? చేస్తాము అనేవారు చేతులెత్తండి! ఏది ఏమైపోయినా, మారాల్సి వచ్చినా, ఎదుర్కోవాల్సి వచ్చినా, తొలగించాల్సి వచ్చినా కానీ మారతాము అన్నవారు చేతులు ఎత్తండి! పక్కాయేనా? నేను చాలా ప్రయత్నించాను కానీ అవ్వలేదు అనే జవాబు చెప్పకండి ఎందుకంటే ఇప్పుడు అకస్మాత్తుగా చాలా ఆటలు జరగనున్నాయి మరియు బాప్‌దాదా కోరుకునేదేమిటంటే ఒక బిడ్డ కూడా వెనుక ఉండి పోకూడదు, వెంట వెళ్ళాలి అని. అందువలనే ఒకటి, ఎవరూ మారకపోయినా, శుభభావన పెట్టుకున్నారు అయినా ఎవరూ మారటంలేదు అయినా మిమ్మల్ని మీరు మార్చుకోండి, వారిని ఇది చెప్పారు, వారు ఇది చేసారు అందువలనే నేను కూడా చేయాల్సి వచ్చింది అని అనకండి. నేర్పించే భావనతో చేస్తున్నారు కానీ లోపాలను చూస్తున్నారు. అందువలన భావం మరియు భావన అంటే ఆత్మికభావం మరియు శుభ భావన. ఇదైతే జరుగుతూనే ఉంది, ఇదైతే

Created by Universal Document Converter

చేస్తున్నారు కదా, ఇలా నడుస్తుంది కదా నేను చేస్తే ఏంటి... ఇలా అంటున్నారు మరి బాబా వెళ్ళిపోతున్నప్పుడు వీరు కూడా ఉండిపోయారు కదా నేను కూడా ఉండిపోతాను అని అంటారా! కనుక తండ్రిని చూడండి మరియు భావం మరియు భావన రెండింటిని పరివర్తన చేసుకోండి. పంచతత్వాలపై శుభభావన పెట్టుకుంటున్నప్పుడు బ్రాహ్మణ పరివారం పట్ల శుభభావన పెట్టుకోలేరా! ఇదైతే జరుగుతూనే ఉంది, ఇది నడుస్తూనే ఉంది, ఈ మాటలను సమాప్తి చేయండి. నేను మారి చూపించాలి అనుకోండి. నేను మారతాను, ఇతరులు కూడా మారతారు, తప్పకుండా మారతారు అనుకోవాలి. ఈ నిశ్చయం మరియు శుభభావనతో నడిచి చూడండి, తొందర తొందరగా మీ రాజ్యం వచ్చేస్తుంది. 18వ తారీఖుకి ఈ రెండు విషయాలు సదాకాలికంగా ధారణ చేయాలి. కేవలం వ్రాసి పంపించండి అని బాప్‌దాదా చెప్పటంలేదు, ప్రతిజ్ఞ చేసి వ్రాసి ఇచ్చిన ఫైల్స్ బాప్‌దాదా దగ్గర వతనంలో చాలా ఉన్నాయి. కేవలం ప్రతిజ్ఞ చేయటం కాదు, ధృడసంకల్పంతో ఈ రెండు విషయాలు ధారణ చేయాలి. టీచర్స్ బావున్నారా? చేయాలి కదా! మంచిది, మాతలు చేతులు ఎత్తండి, చేస్తారా? పెద్దగా చేతులు ఎత్తండి! పాండవులు చేతులు ఎత్తండి! పాండవులు. పాండవులు కూడా ఎత్తుతున్నారు. మంచిది. బాప్‌దాదా అయితే రోజూ చూస్తూ ఉంటారు. బాప్‌దాదాకి చూడటం ఆలశ్యం అవ్వదు. బావున్నారు కదా! మంచిది.

ఎవరైతే టీచర్స్ వచ్చారో, మురళి అయితే అందరి దగ్గరికి వెళ్తుంది, అంతేకానీ ఎవరైతే వచ్చారో వారి కోసమే కాదు, దేశ,విదేశాలలో ఉన్న పిల్లలందరి కోసం మురళి చెప్తారు. ఇప్పుడు మీరు చాలా పని చేయాలి. సేవ చేసేసాము, ఉపన్యాసం చెప్పేసాము, ఈ వర్గం అయిపోయింది అలా అనుకోకండి చాలా సేవ ఉండిపోయింది. ఇప్పుడు మనస్సు ద్వారా శక్తినిచ్చే పని చేయాలి. ఎలా అయితే ఆదిలో శివబాబా బ్రహ్మాబాబాలో ప్రవేశించగానే ఇంట్లో కూర్చునే శక్తినిచ్చేవారు. కొంతమందికి సాక్షాత్కారాలు జరిగాయి, కొంతమందికి ఫలానా స్థానానికి వెళ్ళండి అనే మాట వినిపించేది, కొందరికి ప్రేరణ వచ్చి నేను వెళ్ళి వినాలి అనుకునేవారు, ఇలా పరుగు పెట్టుకుంటూ వచ్చారు కదా! ఇలా ఆదిలో వచ్చినవారు ఎంత పక్కాగా ఉన్నారు! ఆదిలో ఏదైతే జరిగిందో అది అంతిమంలో తిరిగి జరగనున్నది. అందువలనే ఇప్పుడు మనసాశక్తి యొక్క మనసాసేవను పెంచుకోండి. ఆ సమయంలో మీ ఉపన్యాసం ఎవరూ వినరు, కోర్స్ ఎవరూ వినరు, పరిస్థితులు చాలా గంభీరంగా ఉంటాయి. మనసాశక్తినిచ్చే సేవ చేయాల్సి ఉంటుంది. అందువలన ఇప్పుడు అభ్యాసం చేయండి. కేవలం అమృతవేళలోనే కాదు, కర్మ చేస్తున్నా కానీ మధ్య మధ్యలో మనస్సుని అదుపు చేసి అన్ని వైపుల నుండి ఏకాగ్రం చేసి శక్తినిస్తున్నాను అని ప్రయత్నించండి. ఇది చాలా అవసరం అవుతుంది. చివరికి దు:ఖహర్త, సుఖకర్త అయిన మీ చిత్రాలు కూడా తయారవుతాయి. మరి చైతన్యంలో తయారవ్వరా? అంతర్ముఖీ అయ్యి మధ్యమధ్యలో 5 నిమిషాలు తీయండి. కేవలం అమృతవేళ మాత్రమే కాదు; రాత్రి, పగలు ఈ అభ్యాసం ఉండాలి. రాత్రి మెలకువ వచ్చినప్పుడు ప్రయత్నించండి, మరలా వెళ్ళి పడుకోండి కానీ కొద్ది సమయం ప్రయత్నం చేయండి, ఇతర పనుల కొరకు లేస్తూ ఉంటారు కదా ఆ సమయంలో ఈ అభ్యాసం కూడా చేయండి. అప్పుడే మీ పూజ జరుగుతుంది. లేకపోతే మీకు పూజ నామమాత్రంగా జరుగుతుంది. పెద్ద,పెద్ద మందిరాలు తయారవ్వవు, నామమాత్రంగా మందిరాలు తయారవుతాయి. విన్నారా! మంచిది. ఇప్పుడు బాప్‌దాదా యొక్క సమాచారం అయితే విన్నారు, ఈరోజు చాలా బాగా పరిశీలన

Created by Universal Document Converter

చేసారు. పరిశీలన చేయడానికి బాప్‌దాదాకి అయితే సమయం పట్టదు. మంచిది. ఇప్పుడిప్పుడే మీ మనస్సుని ఏకాగ్రం చేయగలుగు తున్నారా? చేయగలుగుతున్నారా లేదా సమయం అయిపోయింది, అలసి పోయాము, ఆకలి వేస్తుంది అనే ఇలా ఆలోచనలు రావటం లేదు కదా! ఇలా లేరు, బాప్‌దాదాకి తెలుసు, పిల్లలకు బాబాపై చాలా స్నేహం ఉంది. ఈ స్నేహమనే సర్టిఫికెట్ బాప్‌దాదా కూడా ఇస్తున్నారు. మీరందరు ఎవరైతే వచ్చారో అందరు ఏ విమానంలో వచ్చారు? మీకు తెలుసు, భలే రైలులో వచ్చినా, లేదా విమానంలో వచ్చినా కానీ మీరు ఒక విచిత్ర విమానంలో వచ్చారు అది తెలుసా, అదే స్నేహమనే విమానం. స్నేహమనే విమానంలో వచ్చారు కదా! రైలు అయినా, ఏదైనా కానీ బాబాపై స్నేహం ఉంది కనుకనే వచ్చారు కదా! ఇప్పుడు కేవలం ఏ సమయంలోనైనా ఏదైనా కొద్దిగా వస్తే, మాయా ఆటలు జరుగుతూ ఉంటాయి కానీ ఆ సమయంలో బాబా స్నేహంలో లీనమైపోండి, మాయకు కనపడకండి. బాప్‌దాదా ఆదిలో ధ్యానంలో చాలా దృశ్యాలు చూపించేవారు. అంతిమసమయంలో ఏదైనా అలజడి జరిగినప్పుడు అన్ని సంకల్పాలు బయటికి వస్తాయి. చెడు సంకల్పాలు మరియు తోడునిచ్చే సంకల్పాలు కూడా బయటికి వస్తాయి. ఆదిలో బాప్‌దాదా పిల్లలకు చూపించారు – ఎవరైనా చెడు దృష్టి ఉన్నవారు వెనుక వస్తున్నా కానీ వారికి లైట్ కనిపించేది. మనుష్యులు కనిపించేవారు కాదు, లైట్ కనిపించేది, ఫరిస్తా రూపమే కనిపించేది. అలాగే మీకు ఏకాగ్రతా అభ్యాసం ఉంటే  మీరు వారి ఎదురుగా కూర్చున్నా కానీ వారికి కనిపించరు; లైటే కనిపిస్తుంది – ఇలా జరుగుతుంది. కానీ ఇప్పటినుండి అభ్యాసం చేయండి. మంచిది. ఇప్పుడు మూడు నిమిషాలు మనస్సుని ఏకాగ్రం చేసే అభ్యాసం చేయండి. ఈ వ్యాయామం చేయండి. మంచిది. నలువైపుల నుండి పిల్లలు రకరకాలైన ప్రియస్మృతులు పంపిస్తున్నారు అవి బాప్‌దాదాకి తప్పకుండా చేరతాయి మరియు బాప్‌దాదా కూడా ఆ పిల్లలను మనస్సులో ఇముడ్చుకుని సమీపంగా ప్రత్యక్షం చేసుకుంటారు. ఈరోజుల్లో కొంతమంది పిల్లలు వెనుకటి కర్మలఖాతా పూర్తి చేసుకోవటంలో నిమగ్నమై ఉన్నారు. వారి ప్రియస్మృతులు కూడా బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటున్నాయి. అందరు తమ మనస్సు యొక్క ప్రియస్మృతులను ఇస్తున్నారు. అలాగే కొంతమంది పిల్లలు బాబా,బాబా అంటూ తమ కర్మలఖాతాను కూడా పూర్తి చేసుకుంటున్నారు మరియు శక్తిని తీసుకుంటూ నడుస్తున్నారు కూడా! దేశ,విదేశాలలో ఎవరైతే శారీరక కర్మలఖాతాను పూర్తి చేసుకుంటున్నారో ఆ పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియమైన ఆశీర్వాదాలు సదా లభిస్తున్నాయి మరియు లభిస్తూ ఉంటాయి. వెనువెంట నలువైపుల నుండి ఉత్తరాలు వచ్చాయి, ఈరోజుల్లో ఉత్తరాల కంటే వేగంగా చేరే సాధనాలు వచ్చేసాయి, ఇలా ఎవరైతే ప్రియస్మృతులు పంపారో ఆ పిల్లలందరికీ ఒక్కొక్కరి పేరున మరియు వారి విశేషతల సహితంగా బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు. వెనువెంట బంధనాలలో ఉన్న గోపికల యొక్క మనస్సు యొక్క మాటలు చాలా వస్తున్నాయి కానీ బాప్‌దాదా అటువంటి ప్రియమైన పిల్లలను జ్ఞాపకం చేస్తున్నారు, బంధనాలలో ఉంటూ మనస్సుతో బంధన్ముక్తులుగా ఉన్నారు, అద్భుతం అని. కఠినమైన బంధనలో కూడా గుప్తరూపంలో తమ సంపాదన చేసుకుంటున్నారు, వారు నిద్రపోతున్నారు, వీరు సంపాదించు కుంటున్నారు. ఇలా బంధనాలలో ఉన్నవారి చరిత్ర విచిత్రంగా ఉంటుంది. బాప్‌దాదా నలువైపుల బంధనాలలో ఉన్న సత్యమైన గోపికలకు కూడా ప్రియస్మృతులు ఇస్తున్నారు. వారికి ప్రత్యేకమైన సమయం ఉంటుంది మరియు బాప్‌దాదా ఆ సమయంలో వారికి కిరణాలు ఇస్తారు. మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న ప్రియమైన మరియు అదృష్టవంతమైన ధృడసంకల్పం కలిగిన పిల్లలకు, ఆలోచించటం మరియు చేయటం, చేస్తాము, చూస్తాము అనటం కాదు, ఆలోచించగానే చేసేవారికి, సదా నష్టోమోహులుగా అంటే కేవలం సంబంధాల మోహమే కాదు, తమ యొక్క దేహభ్రాంతిని మరియు దేహాభిమానం యొక్క మోహం కూడా ఉండకూడదు, ఇలా నష్టోమోహ, ఎవరెడీ పిల్లలకు, సదా శ్రీమతంలో చేతిలో చేయి వేసేవారికి, సదా ఎగిరేవారికి మరియు వెనువెంట బ్రహ్మాబాబాతో పాటు తమ రాజ్యంలోకి వచ్చేవారికి, ఇలా తీవ్రపురుషార్థి ఎగిరేకళలో ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క చాలా-చాలా ఆశీర్వాదాలు మరియు ప్రియస్మృతులు స్వీకరించండి మరియు బాలక్ నుండి యజమానులుగా అయ్యే పిల్లలకు నమస్తే.

## ఈ క్రొత్త సంవత్సరంలో పరివర్తన-శక్తి యొక్క వరదానం ద్వారా వ్యతిరేకాన్ని మంచిలోకి పరివర్తన చేసుకుని సంకల్పం, శ్వాస, సమయాన్ని సఫలం చేసుకోండి, సఫలతామూర్తి అవ్వండి ...31-12-08

ఈరోజు నవజీవనదాత బాబా నలువైపుల నవజీవితాన్ని ధారణ చేసే తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఈ క్రొత్తజీవితం క్రొత్తయుగాన్ని తయారుచేసేటందుకే. ప్రజలు క్రొత్త సంవత్సరం జరుపుకుంటారు మరియు మీరందరు క్రొత్తజీవితం కలిగిన పిల్లలు. ఆత్మలందరికీ శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు మరియు వెనువెంట నవయుగం వచ్చేస్తుంది అనే శుభావార్తను కూడా చెప్తున్నారు. పిల్లలైన మీ అందరికీ బాబా వారసత్వ రూపంలో స్వర్ణిమ ప్రపంచం యొక్క బహుమతిని ఇచ్చారు. ఆ స్వర్ణిమ ప్రపంచంలో అనేకమైన స్వర్ణిమ బహుమతులు ఉన్నాయి. మీ అందరికీ ఇదే నషా ఉంది కదా ఈ స్వర్ణిమయుగం యొక్క బహుమతి మా యొక్క జన్మసిద్ధ అధికారం అని. ఈరోజుల్లో ప్రపంచంలో ఎవరికి ఎంత ఉన్నతమైన బహుమతి ఇచ్చినా, ఉన్నత మైన బహుమతి అంటే కిరీటం లేదా సింహాసనం ఇచ్చినా కానీ మీ స్వర్ణిమయుగం యొక్క బహుమతి ముందు అది ఏమిటి? గొప్పదేమీ కాదు.మీ మనస్సులో సంతోషం ఉంది, మా తండ్రి మాకు అన్నింటికంటే ఉన్నతోన్నతమైన క్రొత్తయుగం యొక్క బహుమతిని ఇచ్చారు అని. నిశ్చయం ఉంది మరియు నిశ్చితమై ఉంది. ఈ నిర్ణయాన్ని ఎవరూ కదపలేరు. ఈ స్థిరమైన నిశ్చయం సదా స్మృతిలో ఉంటుందా! సదా ఉంటుందా లేదా అప్పుడప్పుడు తక్కువ అయిపోతుందా? జన్మసిద్ధ అధికారం కనుక జన్మసిద్ధ అధికారం అనేది ఎప్పుడు కదలదు.

ఈరోజు అందరు వేర్వేరు స్థానాల నుండి క్రొత్త సంవత్సరం జరుపుకునే టందుకు వచ్చారు. కానీ క్రొత్త సంవత్సరం జరుపుకుంటున్నారంటే ఈ క్రొత్త సంవత్సరం లక్ష్యం ఏమి పెట్టుకున్నారు? ఈ క్రొత్త సంవత్సరంలో విశేషంగా ఏమి చేయాలి? ఈ క్రొత్త సంవత్సరం యొక్క విశేషత బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాల్సిందే. చెప్పండి, అందరి మనస్సులో ఇదే పక్కా సంకల్పం ఉంది కదా! భుజాలు కదిలించండి. బాబా కూడా ఇదే కోరుకుంటున్నారు, ప్రతి ఒక బిడ్డ బాబా సమానంగా అవ్వాలి అని. తండ్రి తండ్రే కానీ పిల్లలు తండ్రి కంటే ఉన్నత మైనవారు. బాబా సమానంగా అయ్యే లక్ష్యాన్ని పూర్తి చేసుకునేటందుకు బాబాని అనుసరించాలి.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న ప్రియమైన మరియు అదృష్టవంతమైన ధృడసంకల్పం కలిగిన పిల్లలకు, ఆలోచించటం మరియు చేయటం, చేస్తాము, చూస్తాము అనటం కాదు, ఆలోచించగానే చేసేవారికి, సదా నష్టోమోహులుగా అంటే కేవలం సంబంధాల మోహమే కాదు, తమ యొక్క దేహభ్రాంతిని మరియు దేహాభిమానం యొక్క మోహం కూడా ఉండకూడదు, ఇలా నష్టోమోహ, ఎవరెడి పిల్లలకు, సదా శ్రీమతంలో చేతిలో చేయి వేసేవారికి, సదా ఎగిరేవారికి మరియు వెనువెంట బ్రహ్మాబాబాతో పాటు తమ రాజ్యంలోకి వచ్చేవారికి, ఇలా తీవ్రపురుషార్ధి ఎగిరేకళలో ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క చాలా-చాలా ఆశీర్వాదాలు మరియు ప్రియస్మృతులు స్వీకరించండి మరియు బాలక్ నుండి యజమానులుగా అయ్యే పిల్లలకు నమస్తే.

## ఈ క్రొత్త సంవత్సరంలో పరివర్తన-శక్తి యొక్క వరదానం ద్వారా వ్యతిరేకాన్ని మంచిలోకి పరివర్తన చేసుకుని సంకల్పం, శ్వాస, సమయాన్ని సఫలం చేసుకోండి, సఫలతామూర్తి అవ్వండి ...31-12-08

ఈరోజు నవజీవనదాత బాబా నలువైపుల నవజీవితాన్ని ధారణ చేసే తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఈ క్రొత్తజీవితం క్రొత్తయుగాన్ని తయారుచేసేటందుకే. ప్రజలు క్రొత్త సంవత్సరం జరుపుకుంటారు మరియు మీరందరు క్రొత్తజీవితం కలిగిన పిల్లలు. ఆత్మలందరికీ శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు మరియు వెనువెంట నవయుగం వచ్చేస్తుంది అనే శుభావార్తను కూడా చెప్తున్నారు. పిల్లలైన మీ అందరికీ బాబా వారసత్వ రూపంలో స్వర్ణిమ ప్రపంచం యొక్క బహుమతిని ఇచ్చారు. ఆ స్వర్ణిమ ప్రపంచంలో అనేకమైన స్వర్ణిమ బహుమతులు ఉన్నాయి. మీ అందరికీ ఇదే నషా ఉంది కదా ఈ స్వర్ణిమయుగం యొక్క బహుమతి మా యొక్క జన్మసిద్ధ అధికారం అని. ఈరోజుల్లో ప్రపంచంలో ఎవరికి ఎంత ఉన్నతమైన బహుమతి ఇచ్చినా, ఉన్నత మైన బహుమతి అంటే కిరీటం లేదా సింహాసనం ఇచ్చినా కానీ మీ స్వర్ణిమయుగం యొక్క బహుమతి ముందు అది ఏమిటి? గొప్పదేమీ కాదు.మీ మనస్సులో సంతోషం ఉంది, మా తండ్రి మాకు అన్నింటికంటే ఉన్నతోన్నతమైన క్రొత్తయుగం యొక్క బహుమతిని ఇచ్చారు అని. నిశ్చయం ఉంది మరియు నిశ్చితమై ఉంది. ఈ నిర్ణయాన్ని ఎవరూ కదపలేరు. ఈ స్థిరమైన నిశ్చయం సదా స్మృతిలో ఉంటుందా! సదా ఉంటుందా లేదా అప్పుడప్పుడు తక్కువ అయిపోతుందా? జన్మసిద్ధ అధికారం కనుక జన్మసిద్ధ అధికారం అనేది ఎప్పుడు కదలదు.

ఈరోజు అందరు వేర్వేరు స్థానాల నుండి క్రొత్త సంవత్సరం జరుపుకునే టందుకు వచ్చారు. కానీ క్రొత్త సంవత్సరం జరుపుకుంటున్నారంటే ఈ క్రొత్త సంవత్సరం లక్ష్యం ఏమి పెట్టుకున్నారు? ఈ క్రొత్త సంవత్సరంలో విశేషంగా ఏమి చేయాలి? ఈ క్రొత్త సంవత్సరం యొక్క విశేషత బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాల్సిందే. చెప్పండి, అందరి మనస్సులో ఇదే పక్కా సంకల్పం ఉంది కదా! భుజాలు కదిలించండి. బాబా కూడా ఇదే కోరుకుంటున్నారు, ప్రతి ఒక బిడ్డ బాబా సమానంగా అవ్వాలి అని. తండ్రి తండ్రే కానీ పిల్లలు తండ్రి కంటే ఉన్నత మైనవారు. బాబా సమానంగా అయ్యే లక్ష్యాన్ని పూర్తి చేసుకునేటందుకు బాబాని అనుసరించాలి.

Created by Universal Document Converter

ఆలోచించండి, బ్రహ్మాబాబా సంపూర్ణంగా ఎలా అయ్యారు? ఆయన విశేషత ఏమిటి? సంపూర్ణతకు విశేష ఆధారం ఏమిటి? బ్రహ్మాబాబా తన ప్రతి సమయాన్ని సఫలం చేసుకున్నారు, శ్వాస శ్వాస, సెకను సెకను సఫలం చేసుకున్నారు. కనుక బాబా సమానంగా అయ్యేటందుకు ఈ సంవత్సరం ఏమి లక్ష్యం పెట్టుకుంటారు? సఫలం చేసుకోవాలి మరియు సఫలతా మూర్తి అవ్వాలి. సఫలత అనేది మన కంఠహారం. సఫలత మన తండ్రి ఇచ్చే వారసత్వం. కనుక ఈ లక్ష్యంతో పరిశీలన చేసుకోండి-ప్రతిరోజు మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోవాలి, సఫలతామూర్తి అయ్యి సమయం, శ్వాస, ఖజానా, శక్తులు, గుణాలు అన్నింటినీ సఫలం చేసుకున్నానా? అని ఎందుకంటే ఇప్పటి సఫలత ద్వారా భవిష్యత్తుకు కూడా జమ అవుతుంది. ఇప్పుడు ఏదైతే సఫలం చేసుకున్నారో దానికి ఫలంగా 21 జన్మలు జమ అవుతుంది. తెలుసు కదా, ఇంతక్రితం కూడా చెప్పాను - ఒకవేళ మీరు సమయాన్ని సఫలం చేసుకుంటే భవిష్యత్తులో మీకు పూర్తి సమయం రాజ్యభాగ్యం లభిస్తుంది. శ్వాసను సఫలం చేసుకుంటే 21 జన్మలు ఆరోగ్యంగా ఉంటారు. ఎప్పుడు అనారోగ్యమనేది ఉండదు మరియు ఖజానాలను ఎంతగా జమ చేసుకుంటే, అన్నింటికంటే మొదటి ఖజానా, జ్ఞానఖజానా. జ్ఞానం అంటే తెలివి.

జ్ఞాన ఖజానాను సఫలం చేసుకోవటం ద్వారా భవిష్యత్తులో మీరు ఎంత తెలివైనవారిగా ఉంటారంటే మీకు ఏ మంత్రుల నుండి సలహా తీసుకోవాల్సిన అవసరం ఉండదు. స్వయమే రాజ్యాన్ని అఖండంగా, అటలంగా నడిపించగలుగుతారు మరియు మీ రాజ్యంలో ఏ విఘ్నాలు ఉండవు. మీ రాజ్యం నిర్విఘ్నంగా, అఖండంగా, స్థిరంగా ఉంటుంది. ఇది జ్ఞానఖజానా సఫలం చేసుకున్నదానికి ఫలం. ఒక జన్మ సఫలం చేసుకుంటున్నారు మరియు అనేక జన్మలు సఫలత యొక్క ఫలాన్ని తింటున్నారు. అలాగే ఏవైతే శక్తులు లభిస్తున్నాయో వాటిని స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల సఫలం చేసుకుంటే భవిష్యత్తులో మీ రాజ్యంలో సర్వశక్తులు ఉంటాయి. ఎప్పుడు శక్తులు లోపంగా ఉండవు. అలాగే ఒకవేళ గుణాలను దానం చేస్తూ ఉంటే మీ అంతిమజన్మలో, 84వ జన్మలో ఏదైతే జడచిత్రం తయారుచేసారో దానికి అంతిమ సమయం వరకు ఏమి మహిమ చేస్తున్నారు? సర్వగుణ సంపన్నులు. ఒక్కొక్కటి సఫలం చేసుకున్న దానికి ప్రాప్తిగా అనేక జన్మలకు అధికారిగా అవుతున్నారు. ఈ సంవత్సరం ఏమి చేయాలి? లక్ష్యం పెట్టుకోవాలి, ఒక శ్వాస, ఒక సెకను కూడా అసఫలం కాకూడదు. జమ చేసుకోవాలి. జమ చేసుకునే సమయం ఈ ఒక చిన్న జన్మ మరియు ఫలం పొందే సమయం 21 జన్మలు. ఈ సంవత్సరంలో బాబా సమానంగా అయ్యే లక్ష్యం ఉందా? అందరి లక్ష్యం బాబా సమానంగా అవ్వాలి అని కదా? అవ్వాలి అని కాదు, అవ్వాల్సిందే. అవ్వాల్సిందే అనే దానిని అండర్‌లైన్ చేసుకోండి. మంచిది. పిల్లలు కూడా అవుతారు కదా? చిన్న చిన్న పిల్లలు కూడా అవుతారు. పిల్లలకు కిరీటం బావుంది. (అక్కడ ఉన్న పిల్లలందరు కిరీటం పెట్టుకున్నారు) చాలా బావుంది. ఈ సంవత్సరం లక్ష్యం కూడా పెట్టుకున్నారు మరియు వెనువెంట బాబాని అనుసరించే మంత్రం, సఫలం చేసుకునిసఫలతామూర్తి అవ్వాలి. దీని కొరకు బాప్‌దాదా పిల్లలకు ఎక్కువ కష్టపడే శ్రమను కూడా కలిగించటంలేదు, చాలా సహజమైన విధిని చెప్తున్నారు. ఆ సహజమైన విధి ఏమిటి? ఏ సంకల్పం చేసినా మొదట పరిశీలన చేసుకోండి బాబాకి ఈ సంకల్పం ఉండేదా! అని. మాట మాట్లాడినప్పుడు కూడా పరిశీలన చేసుకోండి, బాబా సమానంగా అవ్వాలి కదా! సంకల్పం, మాట మరియు కర్మ, సంబంధ,

Created by Universal Document Converter

సంపర్కంలో మొదట ఆలోచించుకోండి-, ఇది బాబాకి ఉండేదా? అని పరిశీలన చేసుకోండి మరియు ఆవిధమైన స్వరూపంగా అవ్వండి. బ్రహ్మాబాబాను అనుసరించండి. ఫాలోఫాదర్ అనే మహిమ ఉంది కదా! కొంతమంది పిల్లలు చాలా మంచి మంచి ఆటలు చూపిస్తున్నారు. ఏమి ఆటలు చూపిస్తున్నారో తెలుసా? అనుసరించటంలేదు కానీ ఏమంటున్నారు? అనుకోవటంలేదు కానీ అయిపోయింది అని. మొదట ఆలోచించండి, కేవలం ఆలోచించడమే కాదు స్వరూపంగా అవ్వండి. స్వరూపంగా అయిపోతే ఆలోచించలేదు కానీ అయిపోయింది అని అనరు. చేసేటువంటి, ఆలోచించేటువంటి శ్రేష్ఠాత్మలు మీరు, యజమానులు. అలా అయిపోయింది అని అంటున్నారంటే కర్మేంద్రియాలపై అదుపు లేదు అని అర్థం.

ఈ సంవత్సరంలో ఇదే సూక్తి జ్ఞాపకం ఉంచుకోవాలి, బాబా సమానంగా చేయాల్సిందే, అవ్వాల్సిందే అని. కష్టమేమీ లేదు కదా? బాబా ఎలా చేసారో అలా చేయాలి. కాపీ చేయటం అయితే సహజమే కదా, ఆలోచించే అవసరమే లేదు. బ్రహ్మాబాబా ఎలా అయితే ఫరిస్తాగా అయ్యారో,ఫరిస్తా నుండి దేవతగా అవ్వటం అనేది నిశ్చితం అయిపోయిందో అలాగే మీరు కూడా ఫరిస్తా నుండి దేవతగా అవ్వాలి అనేది కూడా నిశ్చితమై ఉంది. కొంతమంది పిల్లలు నడుస్తూ, నడుస్తూ అపోజిషన్ (వ్యతిరేకత) చాలా వస్తుంది అందువలన పొజిషన్ (స్వ స్థితి) నుండి క్రిందికి వచ్చేస్తున్నాము అంటున్నారు కానీ బాబా సమానంగా అవ్వాలంటే స్థాపనా ఆదిలో బ్రహ్మాబాబా వ్యతిరేకతను స్వస్థితి ద్వారా ఎలా పరివర్తన చేసుకున్నారు అనేది స్మృతి తెచ్చుకోండి. ప్రతి విషయం క్రొత్తదే, ఛాలెంజ్ (ప్రతిజ్ఞ) చేసేదిగా ఉండేది. ఇప్పుడు ప్రపంచం అయితే చాలా మారిపోయింది కానీ ఆదిలో బ్రహ్మాబాబా ఒక్కరు స్వమానమనే సీట్‌పై ఉండి తన స్వస్థితి ద్వారా వ్యతిరేకతను ఎలా ఎదుర్కున్నారు! ఎక్కడ స్వస్థితి ఉంటుందో అక్కడ వ్యతిరేకత ఏమీ చేయలేదు. మొదట్లో ఏమనేవారు? గొడవ చేస్తున్నారు అనేవారు మరియు ఇప్పుడేమి అంటున్నారు? అద్భుతం చేస్తున్నారు అంటున్నారు. ఇంత తేడా వచ్చింది. కారణం ఏమిటి? బ్రహ్మాబాబా స్వయం స్వమానమనే సీట్ మరియు ధృడనిశ్చయం అనే శస్త్రాల ద్వారా వ్యతిరేకతను సమాప్తి చేసుకున్నారు. మరి మీరు ఈ సంవత్సరంలో ఏమి చేస్తారు? సమానంగా అవ్వాలి కదా, వ్యతిరేకత వచ్చినా కూడా స్వమానమనే సీట్‌పై కూర్చుంటే వ్యతిరేకత స్వస్థితిలోకి మారిపోతుంది. ధైర్యం ఉందా? బ్రహ్మాబాబా సమానంగా అవ్వాల్సిందే, దీనిలో అయితే చేతులు ఎత్తారు కానీ అంత ధైర్యం ఉందా? మొదట స్వయం పరివర్తన, తర్వాత సంబంధ, సంపర్కంలో ఆత్మల పరివర్తన మరియు తర్వాత విశ్వాత్మల పరివర్తన. వీటన్నింటినీ మీ మనసా శుభభావన, శుభకామన ద్వారా, ధృడసంకల్పం ద్వారా పరివర్తన చేసుకోవాలి. ఈ సంవత్సరంలో బాప్‌దాదా విశేషంగా ఒక శక్తిని వరదానంగా ఇస్తున్నారు. నా బాబా అని మనస్సుతో అంటే శక్తి హాజరైపోతుంది, కేవలం నోటితో నా బాబా అనటం కాదు, మనస్సుతో, అధికారంతో నా బాబా అని అంటే శక్తి మీ ముందు హాజరైపోతుంది. ఆ శక్తి ఏమిటి? పరివర్తనాశక్తి. పరివర్తనాశక్తిలో విశేషంగా వ్యతిరేకతను మంచిలోకి పరివర్తన చేసుకోండి. వ్యతిరేక సంకల్పం, వ్యతిరేక నడవడికను చూస్తూ మంచిలోకి పరివర్తన చేసుకోండి. మంచిని చూడటం, మాట్లాడటం, చేయటం అనేది కేవలం శుభభావన, శుభకామన ద్వారా సహజం అయిపోతుంది ఎందుకంటే వ్యతిరేకత అనేది వస్తుంది కానీ మీ పరివర్తనాశక్తి మీకు సహజ సఫలతను ఇప్పిస్తుంది కనుక ఈ సంవత్సరం యొక్క విశేష వరదానమైన పరివర్తనాశక్తిని

Created by Universal Document Converter

ధృడసంకల్పంతో కార్యంలో ఉపయోగించాలి. పరివర్తన చేసుకోగలరు కదా? మీ ప్రతిజ్ఞ జ్ఞాపకం ఉంది కదా! విశ్వపరివర్తకులు కదా! మీ బిరుదే విశ్వపరివర్తకులు మరి స్వయాన్ని పరివర్తన చేసుకోవటం కష్టమా ఏమిటి! మనస్సులో ఏదైనా కష్టమైన విషయం వచ్చినా, అది నిజంగా కష్టమైన విషయం కాదు కానీ మీరు కష్టంగా చేసుకుంటున్నారు. మాస్టర్ సర్వశక్తివంతుల ముందు కష్టమైనది ఏమి ఉంటుంది? కానీ మీరు ఒక పొరపాటు చేస్తున్న కారణంగా కష్టంగా చేసేసుకుంటున్నారు. ఎలా అయితే ఇక్కడ ఏదైనా అంధకారం అలుముకుందనుకోండి మీరు అంధకారాన్ని తొలగించాలని చూస్తే అది తొలగుతుందా? దానికి సరైన విధి ఏమిటంటే, వెలుగు యొక్క స్విచ్ ఆన్ చేస్తే ఆ అంధకారమనేది సెకనులో తొలగిపోతుంది. మీరు కూడా ఇదే పొరపాటు చేస్తున్నారు. ఏదైనా విషయం జరిగితే దాని గురించి ఎందుకు, ఏమిటి, ఎప్పుడు, ఎలా...ఇలా ఎందుకు అనే దానిలోకి వెళ్ళిపోతున్నారు అందువలనే చిన్న విషయాన్ని పెద్దదిగా చేసేసుకుంటున్నారు మరియు పెద్ద విషయం కారణంగా కష్టమనిపిస్తుంది. చిన్న విషయంగా చేసుకుంటే సహజం అయిపోతుంది.బాబా ఏదైనా శక్తిని కార్యంలోకి తీసుకువచ్చే విధిని చాలా సహజంగా చెప్పారు అదేమిటంటే – నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని అనే ఈ స్మృతి యొక్క సీట్‌పై కూర్చోండి, ఈ సీట్‌పై కనుక కూర్చుంటే అప్‌సెట్ (అలజడి) అవ్వరు. సీట్‌పై కూర్చోవటం లేని కారణంగా అప్‌సెట్ అవుతున్నారు. సీట్‌పై ఉంటే అప్‌సెట్ అవ్వరు. 63 జన్మల సంస్కారం ప్రత్యక్షం అయిపోతుంది. 63 జన్మల నుండి ఎలా ఉన్నారు? అప్పుడప్పుడు సీట్‌పై కూర్చునేవారు, అప్పుడప్పుడు అప్‌సెట్ అయిపోయేవారు. సదా స్వమానమనే సీట్‌పై సెట్ అయ్యి ఉండండి. మరియు ఈ సంవత్సరం ఏమి చేస్తారు? క్రొత్త సంవత్సరంలో అందరికీ బహుమతి ఇస్తారు కదా! ఏమి బహుమతి ఇస్తారు? శుభాకాంక్షలు కూడా చెప్తారు మరియు బహుమతి కూడా ఇస్తారు. మీ దగ్గర బహుమతులైతే చాలా ఉన్నాయి కదా! ఎన్ని కావాలంటే అన్ని ఇవ్వగలరు. స్థూలమైన బహుమతి అయితే అల్పకాలికంగా ఉంటుంది కానీ మీరు అవినాశి బాబా సమానంగా తయారుచేసే అవినాశి బహుమతి ఇవ్వండి. మనస్సు ద్వారా శక్తుల బహుమతి ఇవ్వండి, వాచా ద్వారా జ్ఞానం యొక్క బహుమతి ఇవ్వండి మరియు కర్మ ద్వారా గుణాల బహుమతి ఇవ్వండి. ఇవి అందరి దగ్గర ఉన్నాయి కదా? ఉంటే కనుక చేతులూపండి. ఖజానాలు చాలా ఉన్నాయి కదా, తక్కువేమీ కాదు. ఎవరితో కలిసి కార్యం చేస్తున్నా వారికి ఈ సంవత్సరంలో ఈ బహుమతులు ఇవ్వండి. కార్యంలోకి అయితే రావాల్సి ఉంటుంది కదా! కనుక వారికి అవినాశి బహుమతిని ఇవ్వండి. చెప్పాను కదా, ఎవరిని ఖాళీగా వెళ్ళనివ్వకండి. మనస్సు యొక్క బహుమతి ఇవ్వండి, వాణీ ద్వారా బహుమతి ఇవ్వండి లేదా కర్మ ద్వారా అయినా బహుమతి ఇవ్వండి. దీని కొరకు మీరు ఒక ధ్యాస పెట్టుకోవాల్సి ఉంటుంది. ప్రతి సమయం మనస్సులో శక్తుల స్టాక్‌ను ప్రత్యక్షంగా ఉంచుకోవాల్సి ఉంటుంది. ఎన్ని శక్తులు ఉన్నాయి? జాబితా అయితే ఉంది కదా! వాచా కారణంగా సదా మనస్సులో మననశక్తిని, జ్ఞాన మననశక్తిని స్మృతిలో ఉంచుకోవాలి. నడవడికలో, ముఖంలో, కర్మలో గుణాల స్వరూపంగా అవ్వాలి. సదా స్వయాన్ని గుణమూర్తిగా, జ్ఞానమూర్తిగా, శక్తిస్వరూపంగా ప్రత్యక్షం చేసుకోండి. శక్తులు ఉన్నాయి మరియు జ్ఞానమైతే ఉంది.... కానీ స్వరూపంగా అవ్వాల్సి ఉంటుంది అని ఇలా అనకండి. ప్రతి ఒక్కరిని ఈశ్వరీయ పరివారం అనే దృష్టి, వృత్తితో చూడాల్సి ఉంటుంది. ఈ సంవత్సరం బాబా సమానంగా అవ్వాల్సిందే, టీచర్లు అయితే చేతులు ఎత్తారు,

Created by Universal Document Converter

బాప్‌దాదాకి వతనంలో అందరి చేతులు కనిపిస్తున్నాయి. వతనంలో ఈ చిన్న టి.వి కాదు, చాలా పెద్ద టి.వి ఉంటుంది. ఒక సెకనులో సేవాకేంద్రాలన్నింటి ఫలితాన్ని చూస్తారు. బాబా సమానంగా అవ్వాలనే ఉత్సాహం చూసి బాప్‌దాదాకి చాలా సంతోషంగా ఉంది. అదృష్టవంతులు, సంతోషమైన ముఖం కలిగినవారు. ఎప్పుడూ ఆవేశపూరిత మైన ముఖం కలిగిన వారిగా అవ్వకూడదు. సదా సంతోషంగా ఉండాలి, మీరు ఎంత పనిలో బిజీగా ఉన్నా, పొరపాటుని సరి చేస్తున్నా, వారికి అర్థం చేయించే సమయంలో కూడా మీ ముఖం ఆవేశపూరితంగా, మీ మాట ఆవేశపూరితంగా ఉండకూడదు. ఈ సంవత్సరంలో ఇది పరివర్తన చేసి చూపించండి. దీనికి బహుమతి ఇస్తాను. మొత్తం సంవత్సరం అంతా ఎవరైతే సదా నవ్వుతూ ఉంటారో, ఏ విషయం వచ్చినా ఎందుకంటే కొంతమంది అక్కయ్యలు, అన్నయ్యలు, ఆత్మికసంభాషణ చేసేటప్పుడు ఒకవేళ అక్కడ ఆవేశపూరితంగా మాట్లాడకపోతే వారు అర్థం చేసుకోవటంలేదు అంటున్నారు, మారరు అంటున్నారు. మొదటే మీరిలా వారు మారరు అనే భావన పెట్టుకుంటే వారికి మొదటే మీ యొక్క ఆ తరంగాలు చేరిపోతాయి అందువలనే ఈ సంవత్సరంలో క్రోధం మరియు క్రోధం యొక్క పిల్లలకు వీడ్కోలు ఇవ్వండి. ఇస్తారా? ఆవేశం కూడా ఉండకూడదు. బాబా అడుగుతున్నారు – సమయానుసారం కోపంలోకి వస్తున్నారు, పని చేయించడానికి లేదా వారిని సరిచేయడానికి కానీ వారు సరి అవుతున్నారా? కోప్పడటం ద్వారా ఎవరైనా సరి అయ్యారా? ఆ జాబితా చెప్పండి. ఇంకా కోపంలోకి వస్తున్నారు కానీ సరి అవ్వటంలేదు. మనస్సులో వ్యతిరేకత వచ్చేస్తుంది. పెద్దవారైతే మాట్లాడలేరు కనుక మనస్సులో వ్యతిరేకతలోకి వస్తున్నారు అదే చిన్నవారైతే ఏడ్చేస్తున్నారు. కనుక ఈ సంవత్సరం ఏమేమి చేయాలి అనే సారం చెప్తున్నాను. ఇష్టమేనా? చేస్తారు కదా? ఇప్పుడు చేతులు ఎత్తండి! చేస్తారు కదా? టి.వి వారు వీరికి ఫోటో తీయండి. చేతులు ఎత్తండి, కొద్దిగా పైకి ఎత్తి ఉంచండి. టి.వి వారు తీస్తున్నారు.

బాప్‌దాదా ప్రతి ఒక్కరికి ఏవైతే విషయాలు చెప్పారో అవి ఈ సంవత్సరం చేయాలి. ప్రతి నెల చివరి తేదిలో ప్రతి ఒక్కరు మీ లెక్కాచారమును అంటే ఏదైతే చిన్న వరదానం లభించిందో దాని దగ్గర ఓ.కె అని వ్రాయండి. ఏవైతే విషయాలు చెప్పానో ఆ అన్ని విషయాలలో రెండు విషయాలు చేసారు, రెండు విషయాలు చేయలేదనుకోండి, ఒకవేళ చేయకపోతే కనుక ఓ.కె అని వ్రాయడానికి బదులు మధ్యలో ఒక గీత పెట్టండి. ఈ ఫలితం వ్రాయండి చాలు. ఒకవేళ పెద్ద,పెద్ద కాగితాలలో వ్రాస్తే చదివేవారికి సగం సమయం అందులోనే గడిచిపోతుంది. ఓ.కె అని వ్రాయటం అయితే చిన్న చీటీ కనుక సహజంగా చదవగలరు. ఇలా ఓ.కె అని వ్రాయటం, గీత పెట్టడం సహజమే కదా! విశేషంగా ఈ సంవత్సరం ఈ క్రోధం యొక్క భూతాన్ని తరిమేయాలి. ఆవేశం కూడా ఉండకూడదు, కొంతమంది కళ్ళల్లో కూడా క్రోధాన్ని చూపిస్తారు. చూసారా? ముఖంతో కూడా కోపంగా ఉంటారు. ఇప్పుడు ఏమి చేస్తారు? దీనికి విడాకులు ఇచ్చేస్తారు కదా! ఇచ్చేస్తారా? మధువనం వారు ఇచ్చేస్తారా? మధువనం వారు చేతులు ఎత్తండి! మంచిది, ఇంతమందే కూర్చున్నారు. మొదట మధువనం వారికి బాప్‌దాదా చెప్తున్నారు దీనిలో మొదట నేను అనుకోండి, మొదట మధువనం వారు వీడ్కోలు ఇచ్చేస్తే మధువనం యొక్క ప్రభావం స్వతహాగానే సేవాకేంద్రాలపై పడుతుంది. మధువనం బీజం మరియు కాండం. మీ అందరి శాశ్వతమైన చిరునామా ఏమిటి? మధువనం కదా! మీరు కేవలం మధువనం నివాసీలే చేస్తారు అనుకుంటున్నారు కానీ మీరందరు

Created by Universal Document Converter

మధువనం నివాసీలు ఎందుకంటే మీ శాశ్వతమైన చిరునామా మధువనమే కదా, సేవ కొరకు రకరకాల స్థానాలకు వెళ్ళారు అంతే. విదేశం వెళ్ళిన వారు తమ జన్మస్థలాన్ని మర్చిపోతారా? బాప్‌దాదా చూసారు, విదేశంలో ఉన్నవారికి కూడా భారతదేశంలో స్వ గ్రామాలు, స్వ స్థానాలు ఉన్నాయి కనుక వారు విదేశంలో ఉన్నప్పటికీ తమ జన్మభూమిలో ఉన్న తమ గ్రామంలో లేదా పట్టణంలో సేవాకేంద్రాన్ని స్థాపన చేస్తున్నారు వారికి బాప్‌దాదా చాలా పుణ్యాత్మ అనే బిరుదుని ఇస్తున్నారు. అద్భుతం చేసారు మరియు ఏ కష్టం లేదు కదా అంతా బావుందా అని అడుగుతూ ఉంటారు, ఇదే పుణ్యాత్మల కర్తవ్యం.మనమందరం ఒకే పరివారం కదా! రెండు పరివారాలు కాదు, ఒకే పరివారం. మీరు ఇప్పుడు ఏదోక కారణంగా లండన్ సేవాకేంద్రానికి వెళ్ళారనుకోండి మీరు ఏమంటారు? మా సేవాకేంద్రం అంటారా లేదా లండన్ వారిది అంటారా? మనదే కదా! అలా అంటే అక్కడ ఉండిపోవాలని మన భావం కాదు. ప్రతి ఒక్కరికి బాబా తమ, తమ సేవాస్థానాలను ఇచ్చారు కనుక ఏమి చేయాలో విన్నారా? మధువనం వారు మరియు అందరు తమ సర్టిఫికెట్ తీసుకోవాలి. మంచిది. చాలా పని ఇచ్చాను కదా కానీ బాప్‌దాదా మీ తోడు ఉన్నారు, ఎప్పుడైనా కష్టం వస్తే హృదయపుర్వకంగా బాబా, నా బాబా, నా సహయోగి బాబా రండి, సహయోగం చేయండి అనండి అంతే. బాబా కూడా బంధీ అయిపోతారు. హృదయ పూర్వకంగా అనాలి ఎందుకంటే సమయం మరియు స్వరూపం రెండింటిని చూసుకోవాలి. సమయానికి ప్రతిజ్ఞ చేస్తున్నారు మరియు అలాగే మాయకి కూడా ప్రతిజ్ఞ చేయండి అది ఏమి చేస్తుంది! బాప్‌దాదా చూస్తున్నారు, ఇప్పుడు సమయానుసారంగా సమయం యొక్క వేగం చాలా తీవ్రంగా ఉంది. సమయాన్ని ఎదుర్కొనే వారు ఎవరు? మీరే ఎదుర్కొంటారు కదా! బాప్‌దాదా చూసారు, భక్తుల పిలుపు, దు:ఖీ ఆత్మల పిలుపు, సమయం యొక్క పిలుపు తక్కువగా వింటున్నారు. వారు ధైర్యహీనులుగా ఉన్నారు, వారికి రెక్కలు ఇస్తే ఎగరగలరు. ధైర్యమనే రెక్కలు, ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలు ఇవ్వండి. మంచిది.

బాప్‌దాదా అన్ని వైపుల నుండి వచ్చిన కార్డులు, ఈ - మెయిల్స్, శుభాకాంక్షలు స్వీకరించారు మరియు ఇక్కడ కూడా చూసారు. బాప్‌దాదా మీ హృదయపూర్వకమైన శుభాకాంక్షలను ప్రజాల కంటే కూడా కోటానుకోట్ల రెట్లు ఎక్కువగా స్వీకరించారు. దూరంగా కూర్చున్న పిల్లలైన బాబా హృదయానికి అయితే సమీపంగా ఉన్నారు. బాప్‌దాదా దృష్టి ఇచ్చేటప్పుడు కూడా కేవలం ఈ హాల్‌లో ఉన్నవారికే ఇవ్వరు, బాప్‌దాదా ఎదురుగా అన్ని స్థానాలలో పిల్లలు ఉంటారు. బాబా హృదయం ఎదురుగా హాజరై ఉంటారు కనుక బాబా కోటానుకోట్లు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు మరియు బాప్‌దాదా ఇచ్చే స్వర్ణిమ బహుమతికి ప్రతి బిడ్డను అధికారిగా అయితే చేసేసారు. ఈ స్వర్ణిమ బహుమతిలో అన్ని బహుమతులు నిండి ఉన్నాయి. ఏది ఆలోచిస్తే అది హాజరైపోతుంది. ఇక్కడి లెక్కతో అయితే 12 గంటల తర్వాత క్రొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది కానీ మనకి అయితే సదా నయనాలలో, హృదయంలో ఏమి స్మృతి ఉంటుంది? స్వర్ణిమ ప్రపంచం ఇప్పుడు వచ్చేస్తుంది అని. ఇలా అనిపిస్తుంది కదా! ఈరోజు ఇక్కడ ఉన్నారు మరియు కొద్ది సమయంలో మీ ప్రపంచంలోకి వెళ్ళిపోతారు. మంచిది, ఇప్పుడు చెప్పండి.

ఈరోజు 12 గంటలు అవ్వాలి కదా! మీరందరు 12 గంటలు కోసం ఎదురుచూస్తున్నారు కదా! మంచిది. బాబా యొక్క కలయిక మరియు బాబాతో జరుపుకోవటం ఎంత బాగుంది!

Created by Universal Document Converter

మంచిది.ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు నిల్చోండి! మొదటిసారి వచ్చిన వారికి తమ జన్మదినోత్సవం జరుపుకునే శుభాకాంక్షలు. ఇప్పుడు ఎలా అయితే మొదటిసారి వచ్చారో అలాగే మొదటి నెంబర్ కూడా తీసుకోవాలి. బాప్‌దాదా యొక్క ప్రతిజ్ఞ ఏమిటంటే, భలే చివరిలో వచ్చినా కానీ ఇప్పుడు ఆలశ్యం అనే బోర్డ్ పెట్టారు, బాగా ఆలశ్యం అనే బోర్డ్ పెట్టలేదు.ఎవరైనా కానీ చివర వచ్చినా తీవ్రంగా వెళ్ళచ్చు మరియు తీవ్రంగా వెళ్ళి మొదటి నెంబర్ తీసుకోవచ్చు. మేము ఆలశ్యంగా వచ్చాము అని అనుకోకండి కానీ ఒకవేళ ఇప్పుడైనా కానీ డబల్ తీవ్రపురుషార్థం చేసి లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకుంటే ముందుకి వెళ్ళగలరు, లక్ష్యం ఉన్నతంగా లక్షణాలు తక్కువగా ఉంటే మొదటిలోకి రాలేరు. లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకుంటే చివర వచ్చినా మొదట వెళ్ళటంలో మీరు ఉదాహరణగా అవుతారు. అందువలన పురుషార్థం యొక్క లక్ష్యం పెట్టుకోండి మరలా బాగా ఆలశ్యం అనే బోర్డ్ కనుక పెడితే మొదటి నెంబర్‌లోకి రాలేరు. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, ధైర్యం పెట్టుకుని ఉత్సాహ, ఉల్లాసాలతో సన్ముఖంగా వచ్చారు మరియు ఇప్పుడు కూడా ఎక్కడ ఉంటున్నా కానీ మర్యాదాపూర్వకంగా నడుచుకోండి మరియు బాబా హృదయానికి కనుక సమీపంగా ఉంటే చాలా కొద్ది సమయంలో అనుభవం చేసుకోగలరు. ఇప్పుడు ఎవరైనా చేసుకునే స్వర్ణిమ అవకాశం ఉంది. భారతదేశంలో ఉన్నా, విదేశంలో ఉన్నా ఎవరైనా చేసుకోవచ్చు కనుక అర్థమైందా! డబుల్, త్రిబుల్ పురుషార్థం (రెండు రెట్లు, మూడు రెట్లు పురుషార్థం) చేయాల్సి ఉంటుంది. సదా బాబాతో కంబైండ్‌గా ఉండాల్సి ఉంటుంది.ఏదైనా కష్టం వచ్చినా, బరువుగా అనిపించినా బాబాకి ఇవ్వటం కనుక వస్తే నిశ్చింతా చక్రవర్తి అయ్యి ఎగురుతూ ఉండగలుగు తారు. మనస్సులో బరువుని పెట్టుకోకండి. కొంతమంది పిల్లలు ఒక నెల అయిపోయింది, 15 రోజులు అయిపోయింది ఇలా నడుస్తూనే ఉంది అంటున్నారు ఒకవేళ మీకు ఆ 15 రోజులలోనే మృత్యువు వస్తే ఏమౌతుంది? ఆ సమయంలో బరువు బాబాకి ఇవ్వగలరా, ఇవ్వటం వస్తుందా? కనుక బరువు బాబాకి ఇచ్చేయటం తప్పకుండా నేర్చుకోండి. ఏమి చేస్తారు? ఇవ్వటం నేర్చుకున్నారా? బాప్‌దాదా వచ్చిందే ఎందుకు? పిల్లల బరువు తీసుకునే టందుకు. ఎవరైతే ఇంత ధైర్యం పెట్టుకుంటారో వారు చేతులు ఎత్తండి! శరీరం యొక్క చేతులు ఎత్తుతున్నారా లేదా మనస్సుతో ఎత్తుతున్నారా? మనస్సుతో చేతులు ఎత్తాలి. మంచిది. బాప్‌దాదా అటువంటి పిల్లలకు కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది.

బాప్‌దాదా ఈ సంవత్సరం ఏదైతే హోమ్‌వర్క్ ఇచ్చారో ఆ విధితో ఈ సంవత్సరం జరుపుకోవాలి మరియు బాప్‌దాదా ఈ తారీఖు వరకు ఏదైతే హోమ్‌వర్క్ ఇచ్చారో దానిని కూడా చూసారు మరియు విన్నారు. ఏదైతే సంకల్పం చేసారో దానిలో ధృడంగా ఉండండి చాలు. సోమరితనంలోకి రాకూడదు. బాప్‌దాదా చెప్పారు కదా, సోమరితనం యొక్క మాటలు ఏమిటి? ఒకటి – చేస్తాము, చూస్తాము.....రెండు – చేయాలి కానీ....ఇలా ఈ రెండు సోమరితనం యొక్క మాటలు. ఏ సంకల్పం చేసినా దానిలో ఇప్పుడు మీ సంతకం అయితే చేసారు కానీ దానిలో ధృడసంకల్పం అనే గవర్నమెంట్ స్టాంప్ కనుక వేస్తే దానిని ఎవరు తొలగించలేరు. ధృడత అనేది మీ జన్మకి గొప్ప బహుమతిగా భావించాలి. మంచిది.

సదా ధృడత, సఫలతా తాళంచెవిని జాగ్రత్తగా ఉంచుకోవాలి ఎందుకంటే ఈ తాళంచెవి మాయకు కూడా చాలా ఇష్టం అందువలన హృదయమనే పెట్టెలో ఈ తాళంచెవిని జాగ్రత్తగా

Created by Universal Document Converter

ఉంచాలి. ధృడతయే సఫలతకు తాళంచెవి మరియు సఫలత అనేది బాబా సమానంగా అయ్యేటందుకు సహజసాధనం. సదా నిశ్చయము మరియు నిశ్చితమైన డ్రామా. స్వరాజ్యాధికారం మరియు విశ్వరాజ్యాధికారం ఈ రెండు నిశ్చితమై ఉన్నాయి. ఈ నషాలో మరియు నిశ్చయంలో సదా ఎగురుతూ ఉండండి. ఈ సంవత్సరంలో ఎలా అయితే ఈరోజు వీడ్కోలు మరియు శుభాకాంక్షల రోజుగా జరుపుకుంటున్నారో అలాగే ప్రతి రోజు మీలో ఉన్న బలహీనతలకు వీడ్కోలు ఇవ్వండి మరియు బాప్‌దాదా నుండి విశేషమైన శుభాకాంక్షలు తీసుకోండి.ఈ సంగమయుగం వీడ్కోలు మరియు శుభాకాంక్షలు తీసుకునే సమయం. సంగమయుగం యొక్క ప్రతి రోజు శుభాకాంక్షలకు పాత్రులుగా అవ్వండి. బాప్‌దాదాకి ప్రతి బిడ్డ హృదయంలో ఉండేవారే. వారు నెంబర్‌వారీగా ఉండచ్చు, నెంబర్‌వన్ కాకపోవచ్చు అయినా కానీ బాప్‌దాదాకి ప్రతి కల్పం ఆ పిల్లవాడు ప్రియమైన వాడే అందువలనే బాబాకి ప్రియంగా అయిన భాగ్యం సదా స్మృతి ఉంచు కోండి. చిన్న విషయం, ఏదైనా కష్టం వస్తే నా బాబా అని అధికారంతో అనండి అంటే బాబా తప్పకుండా బంధీ అయిపోతారు కానీ మనస్సులో ఇతర విషయాలు పెట్టుకోకూడదు నా బాబా అని మరలా మనస్సులో బలహీనతను కూడా ఉంచుకుంటే బాబా సహయోగం ఇవ్వరు. స్వచ్ఛంగా ఉన్న హృదయమే బాబాకి ఇష్టం. మురికి ఉన్నవారి హృదయంలోకి బాబా రారు మరియు స్నేహంతో స్మృతి చేయండి. కేవలం జ్ఞానం ఆధారంగా కాదు, చెప్పాను కదా, జ్ఞానమనేది బీజం కానీ స్నేహమనేది నీరు. కేవలం జ్ఞానం ఆధారంగా తెలుసుకున్నారు కానీ మనస్ఫూర్వకమైన ప్రేమను అనుభవం చేసుకోకుండా, ప్రేమతో బాబాని స్మృతి చేయకపోతే ప్రత్యక్షఫలం రాదు అంటే అనుభవం అవ్వదు. అనుభవీ స్వరూపమనేది ఫలం కానీ నీరు లేకపోతే కనుక అది ఎండిపోయిన చెరుకు అయిపోతుంది. భలే కోర్సు చెప్పండి, ఉపన్యాసం చెప్పి రండి మరియు బహుమతులు తీసుకుని రండి, రోజంతటిలో మూడు, నాలుగు ఉపన్యాసాలు చెప్పండి కానీ బాబాపై మనస్ఫూర్వకమైన స్నేహం కనుక లేకపోతే ఫలం రాదు ఎందుకంటే బాబాపై మనస్ఫూర్వకమైన స్నేహం ఉన్న దానికి గుర్తు ప్రతి బ్రాహ్మణ పరివారంపై కూడా స్నేహం ఉంటుంది. స్నేహం లేకపోతే కనుక విఘ్నాలు ఎక్కువగా వస్తాయి ఎందుకంటే నీరు వేయకపోతే కనుక ఫలం ఎలా వస్తుంది! కొంతమంది పిల్లలు జ్ఞానమైతే అర్ధం చేసుకున్నాము, బాబాతో సర్వ సంబంధాలు కూడా పెట్టుకుంటున్నాము కానీ అనుభవం అవ్వటంలేదు అని అంటున్నారు.అనుభవం అనేది ఫలం, ఎండిపోయిన జ్ఞానీలుగా అవ్వద్దు. స్నేహిగా అంటే బాబాకి స్నేహిగా అయితే పరివారానికి స్వతహాగానే స్నేహిగా అవుతారు ఎందుకంటే బాబా సమానమైనవారు కదా! బాబాకి అయితే చివరి బిడ్డపై కూడా మనస్ఫూర్వకమైన ప్రేమ ఉంటుంది. ప్రతి ఒక్కరిని స్నేహ వృత్తితో చూస్తారు. కనుక కేవలం జ్ఞానిగా అవ్వటం కాదు, ఉపన్యాసం చెప్పేవారిగా కాదు, అనుభవీ స్వరూపంగా అవ్వండి. మిమ్మల్ని మీరు అడగండి, బాబాతో మనస్ఫూర్వకమైన స్నేహం ఉందా? అని లేదా ఏ సమయంలో అవసరమో ఆ సమయంలోనే స్నేహం ఉంటుందా! అలా ఉంటే కనుక వారు జ్ఞానీ భక్తులు అయిపోతారు కనుక ఈ సంవత్సరం ఏమి చేస్తారు? స్నేహం యొక్క వాయుమండలం తయారుచేయండి. ఒక్కొక్కరిని చూస్తున్నప్పుడు వారు బలహీనులు అయినా కానీ అందరు పురుషార్ధులు కదా! మన పరివారమే కదా! కనుక పడిపోయిన వారిని మరింత పడేయకండి వారిలో ఉత్సాహ, ఉల్లాసాలను పెంచండి. స్నేహం యొక్క వాయుమండలాన్ని తయారుచేయండి.

Created by Universal Document Converter

ప్రియస్మృతులైతే బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరికీ ఇచ్చేసారు. నలువైపుల ఉన్న పిల్లలు ఇప్పుడు బాప్‌దాదా ఇచ్చిన హోమ్‌వర్క్‌ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చి ప్రత్యక్షత చూపించే సుపుత్రులు తమ ప్రభావాన్ని చూపిస్తారు. ఇలా నలువైపుల ఉన్న పిల్లలందరు చాలా చాలా హృదయపూర్వకమైన కోటానుకోట్ల ప్రియస్మృతులు స్వీకరించండి మరియు ఇలా యోగ్యమైన శ్రేష్ఠపిల్లలకు బాప్‌దాదా యొక్క నమస్తే.

2008 సంవత్సరం యొక్క వీడ్కోలు, 2009 యొక్క శుభాకాంక్షలు. రాత్రి 12 గంటల తర్వాత బాప్‌దాదా పిల్లలందరికీ క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇచ్చారు. అందరు క్రొత్త సంవత్సరం జరుపుకున్నారు మరియు ఈ సంవత్సరం ప్రతి రోజు స్వ పరివర్తన మరియు విశ్వపరివర్తన రూపంలో జరుపుకోండి. ప్రతి రోజు క్రొత్త పరివర్తన ఉండాలి.

ప్రతి రోజు క్రొత్త సేవ, ప్రతిరోజు సదా ఉత్సాహ, ఉల్లాసాలు, ఒక రోజు కూడా చింత యొక్క చింతన ఉండకూడదు, సదా రాత్రి, పగలు ఉత్సాహ, ఉల్లాసాలతో గడపాలి, ఈ క్రొత్త సంవత్సరంలో ఏదోకటి క్రొత్తది అంటే స్వయం పట్ల మరియు విశ్వం పట్ల, సేవ పట్ల ఉండాలి. ఇలా ధృడసంకల్పం చేసి సమయాన్ని సమీపంగా తీసుకువస్తూ సంపూర్ణ బాబా సమానంగా అయ్యి ఎగరాలి మరియు ఎగిరింపచేయాలి. అందరికీ శుభరాత్రి. మంచిది.

Created by Universal Document Converter